అమృతాంజనము
నొప్పి - వాపులకు
దివ్యౌషధము

ఆంధ్రపత్రిక

1895 నుంచి
నిర్దుష్టమైన వజ్రముల కొరకు
సురాజ్‌మల్స్
313, ESPLANADE, MADRAS-1

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 291 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO శనివారం 24-1-1959 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

రాష్ట్రమంతటా మూడేళ్లలో సహకార సేద్యపు విధానం అమలు

ప్రభుత్వ సంకల్పం: అధికోత్పత్తికి ఇదేమార్గమని వెంకటరావు ప్రకటన

ఈ డిసెంబర్‌లోగా భూసంస్కరణల చట్టం: మిగులు భూమి సహకార సంఘాల ఆధీనం

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, జనవరి 22: రాష్ట్రంలో ఇక మూడు సంవత్సరాలలోగా సహకార వ్యవసాయ విధానాన్ని ప్రభుత్వం అమలు జరపదలచినట్లు రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు వెల్లడించారు.

ఈ సంవత్సరాంతానికి భూసంస్కరణల చట్టం చేస్తామని, ప్రభుత్వ బంజర్లను, గరిష్ట కమతాలు నిర్ణయించగా మిగిలే భూములను సహకార వ్యవసాయ సంఘాల పరం చేయడ మవుతుందనికూడా ఆయన చెప్పారు.

తూర్పు గోదావరి సహకార మార్కెటింగ్ సొసైటీ ప్రథమ వార్షికోత్సవంలో మాట్లాడుతూ సహకార వ్యవసాయం ద్వారానే అధికోత్పత్తి సాధించడానికి ప్రభుత్వం నిశ్చయించుకొన్నదని స్పష్టం చేశారు.

జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ప్రథమ వార్షికోత్సవము ఈ నెల 18-వ తేదీన జరిగింది. ఎలమంచిలి పభ్యుడు శ్రీ బిక్కిన వెంకటరత్నం అధ్యక్షతవహించారు. సిటీ అధ్యక్షుడు కేసుల్లి తిరుపతిరావు (కాపు పభ్యుడు) మంత్రులు శ్రీ వెంకటరావు, శ్రీ పట్టాభిరామారావులకు స్వాగతము చెప్పి, మంత్రులూ, శ్రీ వెంకటరత్నానికి వేరువేరుగా సన్మానపత్రాలు సమర్పించారు. ఆ సొసైటీ వార్షిక నివేదికను సభకు నివేదించారు.

శ్రీ వెంకటరావు ఇట్లా ప్రసంగించారు: నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టిఅంతా సహకార ఉద్యమంపై కేంద్రీకృతమై వుంది. ఆహార ధాన్యాల అధికోత్పత్తిని సహకార వ్యవసాయం ద్వారా సాధించాలని ప్రభుత్వము తీర్మానించుకొన్నది. మన రాష్ట్రములో ఉభయ గోదావరీ జిల్లాలోనే పరిపంట హెచ్చుగా వున్నది. నీటి వసతి, చిన్న తరహా ప్రాజక్టుల పంచాయితీల ద్వారా నిర్వహించుకొని పంటను రెట్టింపు చెయ్యాలి. మేలురకపు విత్తనాల వాడటమేకాక భూమిని సారవంతము చేయటానికి ఎక్కువగా కృషి చేయాలి. రసాయనిక ఎరువుల కన్న పచ్చిఎరువులు శ్రేష్ఠమైనవి. ఎరువులు పంపకములో బ్లాకుమార్కెటు వ్యాపారము లేకుండా, రైతులకు నిరాటంకముగా సరఫరా అయ్యేటట్లు చూడటం సర్వముకోపరేటివుల ద్వారానే సాధ్యము అవుతుంది. ఈ జిల్లాలో కొన్ని కొన్ని ఫిర్కాలలో కొందరు గ్రామోద్యోగులు ఎరువుల పంపకములో వక్రమార్గములు అవలంబించారు. వారిని తగువిధముగా శిక్షించటమైంది. పరిపాలనలో మోసము, దగా పనికిరాదు. ప్రజాశ్రేయస్సే లక్ష్యముగా వుండాలి. ఉద్యోగులు ఇది గ్రహించాలి. రైతు శ్రేయస్సునకోరి ప్రభుత్వమే ధాన్యము వ్యాపారాన్ని చేపట్ట దలచుకొన్నది. దీనివల్ల మధ్యదళారులు తొలిగిపోవటమే కాకుండా అటు రైతులకు యిటు ప్రజలకు క్షేమము కలుగుతుంది. రైతుకు గిట్టుబాటుఅయిన ధర లభిస్తుంది. ఈ వ్యాపారము సహకార సంఘములు ద్వారా సాగించటము ప్రభుత్వ ఆశయం.

ఎరువుల ఫ్యాక్టరీ అగత్యం

ఆంధ్రప్రదేశ్‌లో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపించటం ఎంతైన అవసరం. గవర్నమెంటు భూములను, సీలింగుకు పైన వున్న భూములను ప్రభుత్వము సహకార వ్యవసాయ సంఘములకు అప్పజెప్పనున్నది. అప్పుడు ఎరువుల లోటు మనకు కనిపిస్తుంది. అందుకొరకై మనకు ఎరువులు ఫ్యాక్టరీ తప్పనిసరి. దీనికు ప్రయత్నములు జరుగుతున్నవి. ఈ ఫ్యాక్టరీ స్థాపనకు 21 కోట్ల రూపాయలు కావాలి.

సహకార సంఘాలద్వారా పాఠ్యగ్రంథాల అమ్మకం

పిమ్మట విద్యాశాఖ మంత్రి శ్రీ పట్టాభిరామారావు ఆంధ్రరాష్ట్రము సహకార ఉద్యమమును నిర్వహించటములోనూ, సహకార బ్యాంకులను సంపాదించుటలోను ఉన్నతస్థాయి సంగుకొన్నదన్నారు. ఈ జిల్లాలోని బాల్లు బ్యాంకులు పటిష్టముగా ఉన్నందుకు దానికి కారము నిరుపమైన నిర్వహణనీ, ఈ జిల్లాను అభివృద్ధి పొందాలంటే యిటువంటి సహకార సంఘాలలో ప్రజా బాహుళ్యము విరివిగా పాలుపొందాలనీ పాఠ్యగ్రంథములను జాతీయం చేయటంగురించి ప్రస్తావించారు ఆయన ఇలా అన్నారు: "ఆంధ్ర ప్రభుత్వము గత పంచవర్షరము ఐదవ తరగతి పాఠ్యగ్రంథాల ప్రచురణను జాతీయము చేసింది. ఈ సంవ

(4 వ పేజీ చూడుడు)

సింహాచలంమీదికి రస్తా

నాలుగు లక్షల ఖర్చు అంచనా

హైదరాబాదు, జనవరి 22: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సింహాచలములో కొండక్రిందినుంచి కొండ మీదికి నాలుగు లక్షల రూ. లు ఖర్చుపెట్టి రస్తావేస్తారని ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి తెలియజేశారు.

మద్యానికి పెట్టేడబ్బు శరణాలయానికి దానం

కాకి. జనవరి 22: వాటికన్ ప్రధాని కార్డినల్ డొమినికోటాట్టీకి నికోలస్ పత్రికా ప్రతినిధులు కొన్ని డబ్బు కట్టలు నిన్న సత్కారం చేశారు. ఈ సత్కారంలో మద్యాన్ని వాడలేదు. మామూలుగా మద్యానికి పెట్టేడబ్బును ఒక అనాథశరణాలయానికి విరాళంగా సంపించారు.

రాజకుమార్ ఫిలిప్‌కు డాక్టర్ ఆఫ్ సైన్స్ పట్టం

ఢిల్లీ విశ్వవిద్యాలయం బహూకృతి

శాస్త్రవిజ్ఞానాన్ని ప్రజలకు సుబోధకం చేయాలని ఎడింబరో ప్రభువు సూచన

న్యూఢిల్లీ, జనవరి 22: ఢిల్లీ విశ్వవిద్యాలయం "డాక్టర్ ఆఫ్ సైన్సు" పట్టాన్ని ఫిలిప్ రాజకుమారుడి (ఎడింబరో ప్రభువు)కి ప్రసాదించింది.

ఈ విశ్వవిద్యాలయం ఈ పట్టాన్ని తనకు ఇవ్వడం "మహాప్రసాదంగా భావిస్తున్నా"నని ఎడింబరో ప్రభువు అన్నారు.

ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఎడింబరో ప్రభువుకు స్వాగతం ఇచ్చారు. "బ్రిటిష్ రాజవంశంలో మహామతి మంతుడు" అని ఆయన్ను డా॥ రాధాకృష్ణన్ వర్ణించారు.

ఫిలిప్ రాజకుమారునికి గౌరవపట్టం ఇవ్వడం కోసం ప్రత్యేకంగా స్నాతకోత్సవం ఏర్పాటైంది. ప్రధాన మంత్రి ప్రభృతి పలువురు పెద్దలు ఈ ఉత్సవానికి వచ్చారు.

ఎడింబరో ప్రభువు తన ప్రసంగంలో అధికభాగం బ్రిటన్‌లో జరుగు విజ్ఞానశాస్త్రకృషిని గూర్చి చెప్పడానికి వినియోగించారు.

శాస్త్రవిజ్ఞానాన్ని మదికట్టించి అట్టే పెడితే లాభం లేదని, జనసామాన్యం అంతకు దాన్ని అందించాలని ఆయన అన్నారు అప్పుడు జనం సరిగ్గా తయారవుతారన్నారు.

శాస్త్రవిజ్ఞానం ఇప్పుడు ప్రభుత్వాల అండ లేకుండా పెరగడం కష్టం అవుతోందని, అంగుబల్ల శాస్త్రజ్ఞులు, మామూలు జనమూగూడా, ఇటువంటి విషయాలలో ప్రభుత్వం విధానం ఎట్లా వుండాలో తెల్పి చెబుతూ వుండవలసిన అవసరం కలుగుతున్నదని, బ్రిటన్‌లో ఇప్పుడు తాము అట్లా చేస్తున్నామని గూడా ఎడింబరో ప్రభువు తెలియజేశారు.

కామన్వెల్తు

డా॥ రాధాకృష్ణన్ తమ ప్రసంగంలో కామన్‌వెల్తును గురించి, దాని యొక్క గొప్పతనాన్ని గురించి మాట్లాడారు. క్రమంగా కామన్వెల్తు భావం ఏకప్రపంచ భావనంగా రూపొందగలదని తాము ఆశిస్తున్నట్లు గూడా డా॥ రాధాకృష్ణన్ తెలియజేశారు.

మానవుని ఆత్మ చెడిపోయిందని అంటుకి ఇప్పుడు ప్రపంచంలో యుద్ధసన్నాహాలు, ఆవీ, సాగుతున్నాయనీ, ఆ చెడిపోయిన మానవాత్మే ఈ విధముగా ప్రపంచంలో వికారం పొంది యుద్ధ ప్రయత్నాదిక మైన రూపంలో ప్రతిఫలిస్తోందని డా॥ రాధాకృష్ణన్ మాట్లాడారు.

"మంచి ఏమిటో, చెడు ఏమిటో ప్రజలకు తెలుసు. అయినా వారు మంచిని అవలంబించలేక పోతున్నారు. ఇదే పెద్ద సంకటంగా తయారైంది. దీన్ని సంబాళించుకోలేక, శాస్త్రవిజ్ఞానాన్ని, సాంకేతిక విజ్ఞానాన్ని తిట్టిపోస్తున్నారు. అది మంచిపని కాదు. ఈ శాస్త్రవిజ్ఞానాన్ని మనుష్యుణ్ణి ఉత్తమునిగా చెయ్యడానికి ఉపయోగించవచ్చు" అని ఉప రాష్ట్రపతి తెలియజేశారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయానికి మనం దారిలో ఎడింబరో ప్రభువు గాంధీ సమాధి దగ్గరకు వెళి, అక్కడ పూలమాలలు సమర్పించి వచ్చారు.

శాంతి కృషికోసం నిర్యుద్ధ ఒడంబడిక

పాశ్చాత్యులకు మికొయాన్ విజ్ఞాపన

కోపెన్‌హాగన్, జనవరి 22: ప్రపంచ శాంతి కృషిని సాగించడానికి వీలుగా ప్రాక్పశ్చిమ రాజ్యాలు ఒక నిర్యుద్ధ ఒడంబడికను చేసుకొనడం మంచిదని సోవియట్ ఉపప్రధాని శ్రీ అనస్తాస్ మికొయాన్ విజ్ఞప్తి చేశారు.

శ్రీ మికొయాన్ ఇలా అన్నారు: నూ అభివృద్ధియం ప్రకారం ఉత్తర అట్లాంటిక్ రక్షణ సంధినీ, వార్సా ఒడంబడికనూ రద్దుచేయడం ఉచితం. కానీ అది ఇప్పుడు సాధ్యంకాని విషయం. అందువలన నిర్యుద్ధ ఒడంబడికను చేసుకోవచ్చు. ఇలా అనడం మూలాన మాకు ఏదో బలహీనత బయ్యాయనుకోవద్దు మాకు యుద్ధం చేయడంచేతకాదు పని ఋజువుచేశాము. కానీ యుద్ధం చాలా ఘోరమైనది."

"పశ్చిమ జర్మనీ బలపడినకొద్దీ ప్రమాదం పెరుగుతుంది. పశ్చిమ జర్మనీకి తూర్పుజర్మనీని కబళించాలనే వాంఛ తప్ప, ఏకీకరణ దృష్టి లేదు. కబళించడానికి తగినబలం దానికి ఇప్పుడు లేదు. అందువలన శాంతి ఒడంబడికే జరగకుండా జాగ్రత్తపడ్తున్నది."

"అమెరికావారు ఉద్దేశాలు తెలియనీ, వివిధ దేశాలమధ్య సత్సంబంధాలు నెలకొనాలనీ బాంధిస్తున్నమాటనిజమే. శాంతి సాధనకు అవాతావరణం అనుకూలమే ఉన్నది. కానీ దానికి అనుకూలమయిన ప్రతిపాదనలు రావడానికి, కొన్నికొన్ని మరతులకు లోబడి వ్యవహరించే రాజకీయవాదులే అడ్డంకు. మాకు మాత్రం ఏ పాయిలో పైవారి సంప్రదింపులు సహకారాలు జరపడానికి అభ్యంతరం లేదు. పాంస్కృతిక రంగంలో శాంతి సర్కృషి జరిగింది—సంబంధాలు పెరుగుతున్నాయి. వ్యాపారం విషయం కూడా మాటాడాము కానీ కొన్ని మరతులు అమాదిలేదడం అపాధ్యంగా ఉంది. కానీ కాలంగడిచినకొద్దీ అడంకులు పెట్టేవారికి శక్తి ఉడుగుతుంది. పైగా వ్యాపారంలోకి రాదగు వస్తువులకేం జాబితాలోలేక అమెరికా రష్యాల మధ్య వ్యాపార సామరస్య పాధనకు భంగం కలిగిస్తున్నాయి. ఏమయినా శాంతిస్థాపనకోసం పోరాడవలసినదే"

యాదగిరి గుట్ట మీదికి రస్తా

లక్షరూపాయలుపెట్టి పునర్నిర్మించే యోచన

హైదరాబాద్, జనవరి 23: క్రిందినుంచి యాదగిరి గుట్టమీదికి రస్తాను లక్ష రూపాయలు పెట్టి పునర్నిర్మించడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నారని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి చెప్పారు.

ఈ లక్షలో 50 వేలు భరించడానికి దేవస్థానం పంపిదగతి తెలిపిందట. ఈరస్తా కొన్నిచోట్ల గాలి ప్రమాదకరంగా వున్నదనీ, ఆ చోట్లలో రస్తాను మార్చవలసి వున్నదనీ మంత్రి చెప్పారు. యాదగిరిలో నుంచినీటి వసతికూడా త్వరలో కాసుచేయ బడుతుందట.

సికింద్రాబాదు పాలకసంఘం

ఉపఎన్నికలో కాంగ్రెసు ఓటమి

హైదరాబాదు, జనవరి 23: సికింద్రాబాదునగర పాలక సంఘానికి బన్సీలాల్ పేట నియోజకవర్గం నుంచి నిన్న జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి ఓడిపోయారు.

గెలుపొందిన ప్రజాసోషలిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ జె. వెంకటేశంకు 1604 ఓట్లు, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మదురీ నరసింహారావుకు 1228 ఓట్లు వచ్చాయి.

అపనమ్మకాలు అంతరించేదాకా రక్షణ కృషి సడలించేదిలేదు

బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ స్పష్టీకరణ

లండన్, జనవరి 21: ప్రాక్ పశ్చిమాలమధ్య ఇప్పుడు కనిపిస్తున్న ద్వేష భావాలూ, అపనమ్మకమూ, ఉన్నంతకాలమూ, స్వేచ్ఛా ప్రపంచంలో, "మనం అజాగ్రతగా ఉండడానికి వీలు లేదు" అని బ్రిటిష్ పత్రికల ప్రతినిధుల విందులో ప్రధానమంత్రి శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ చెప్పారు.

ఉభయపక్షాలూ గల సందేహాలను నివారించంలోనే అపరిమిత కృషి జరుగుతోంది. ఇంకా ఇట్లా చెప్పారు

"ప్రస్తుత పరిస్థితులలో ఒకవైపు శౌర్యతేజ కార్యకలాపాలనూ పటిష్ఠం చేసుకొంటూ, భవిష్యత్తులో విశేష ఫలితాలను ఇవ్వడానికి వీలుగా ప్రాక్ పశ్చిమాలమధ్య ఇతోధిక సమ్మిళితం పెంపొందించి, చివరికి ఈ రెండు విధానాలూకూడా ఒకదాని పొరుగున మరొకటి స్థిరపడేట్టు కృషి చేయడమే మన కర్తవ్యం."

జీవన విధానాలనూ, అభివృద్ధి రెండు వలనికి దేశాలకు సహాయం విషయంలోనూ రష్యాతో పోట్లుకొని పాశ్చాత్యదేశాలు భయపడ వలసిన పరిస్థితి లేదన్నారు. పాశ్చాత్య రాజ్యాలకు

(4 వ పేజీ చూడుడు)

అరుగంటల్లో ప్రపంచాన్ని హతమార్చే ప్రళయక్రిముల సృష్టి

బ్రిటిష్ శాస్త్రజ్ఞుల పరిశోధన: అణ్వస్త్రాలకు మించిన ఘోరం

లండన్, జనవరి 22: బ్రిటిష్ శాస్త్రవేత్తలు ఘోరమైన విషక్రిములను సృష్టించినట్లు న్యూస్ క్రానికల్ పత్రిక ఒక వార్తను ప్రకటించింది.

ఈ క్రిములు ఎంత ఘోరమైనవంటే, ఒక్కసారి వదిలి పెడితే ప్రపంచాన్నంతా నామరూపాలు లేకుండా నాశనం చెయ్యడానికి సమర్థమైనటువంటివనిగూడా ఈ పత్రిక వ్రాసింది.

"ఒక చిటికెడు పురుగులనుతీసి ప్రయోగిస్తే, 10 లక్షల జనాభా నష్టమై పోతుంది ఒకపౌను బరువుగల పురుగులను వదిలితే, ప్రపంచమే హతమారిపోతుంది" అని గూడా ఈ పత్రిక తెలియజేస్తోంది.

ఈ పత్రికలో పడిన ఈ వార్తలను సూర్చి ప్రశ్నించగా బ్రిటిష్ ప్రభుత్వం అధికారులు మౌనంగా వూరుకున్నారు. కాని బ్రిటిషు మెడికల్ అసోసియేషన్ అధికారులు మాత్రం ఈ క్రిమిని గురించి కొత్తది ఏమీ లేదనీ, ప్రపంచంలో అన్ని దేశాల శాస్త్రజ్ఞులకు దీని సంగతి తెలుసనీ, అయితే ఇది ప్రపంచంలో జీవరాశినంతా హతమార్చగలిగిన సమర్థత కల్గినటువంటిదా అంటే కొంత అనుమానించవలసి వస్తున్నదని అంటున్నారు.

న్యూస్ క్రానికల్ పత్రిక ఈ క్రిమిని గురించి వ్రాసిన వృత్తాంతం ఇట్లావుంది: కాలిఫోర్నియా మైదానంలో వున్న రక్షణశాఖ పరిశోధనాగారాలలో ఈ క్రిమిని తయారుచేశారు. ఇది మానవులకే కాకుండా జంతువులకు కూడా ప్రాణహానికరమైనదిగా వుంటుంది. దీన్ని ఆహారంలో గాని, నీళ్ళలో కలిపివేస్తే, ఎంత ఘోర మరణాన్ని తెచ్చిపెడుతుంది. విష్వల్లగాని, మంచుపల్లగాని దీనికి మరణం అంటూ లేదు. మూసాన్ని, మూరలసరిగా ఆటిపెట్టకపోతే, అవి కుళ్ళిపోయిన పరిస్థితులలో బాటిల్లోంచి ఇది జన్మిస్తుంది.

బోట్యూలినస్ అనేమాటను బోట్యులస్ అనే లాటిన్‌మాటలోంచి సాధించారు. లాటిన్‌లో బోట్యూలస్ అనగా బజిలాంటి పదార్థం. ఈ శబ్దంలోంచి బోట్యూలిన్, బోట్యులిజమ్, బోట్యులిజమ్ మొదలైన మాటలు పుట్టాయి. బ్యూటాలిన్ అంటే ఒక వస్తువు కుళ్ళిపోతున్నప్పుడే విషపుబూజులని అర్థం చేసుకోవాలి. ఈ విషపు బూజుల

బూట్యులిజం అనే జబ్బు వ్యాపారంలోకి వచ్చింది. ఇది సరాలను పూర్తిగా బలహీనంచేసి వేస్తుంది. కుళ్ళిపోయిన, పాడైపోయిన అన్న భాగాలుల్లోపుట్టే బోట్యులిజం బోటులిజం అనే పేరుగల ఈ విషపుబూజు తయారు అవుతుంది. బ్లాస్ట్రిడియంఅంటే అనే రోగిక క్రిమి కలిలం. దీనిలోంచి క్రిములు తయారవుతాయి. ఇంకోవి చిత్రం ఏమిటంటే ఈ అనారోగ్యాలకి క్రిములకు బ్రతకడానికి ప్రాణవాయువు కావాలనిలేదు. ఆ ప్రాణవాయువులేని స్థితులలో గూడా అవి పుడుతూవుంటాయి. వృద్ధి అవుతూవుంటాయి. ప్రాణవాయువు వుంటేకేగాని బ్రతకజాలని క్రిములు గూడా వున్నాయి. వాటిని ఏరాబ్" క్రిములు అంటారు. ఇప్పుడు బ్రిటిష్‌శాస్త్రజ్ఞులు కనిపెట్టిన విషక్రిమికీ,-దీనివి మనం ప్రళయక్రిమి సంతానం అనవచ్చు - ప్రాణవాయువులో నిమిత్తంలేదు. అది నిప్పులో చావదు. మంచుగడ్డలో పడినా ఏమీకాదు.

అణ్వస్త్రంకన్నా ఘోరం

"ఈమధ్య కేంబ్రిడ్జ్ శాస్త్రవేత్త పర్ రాబర్ట్ బాట్సన్-బాట్ అనే ఆయన ఈక్రిమి గురించి మాట్లాడుతూ సూచ్యార్థ సూచకంగా మాట్లాడారు. ఈ ప్రళయక్రిమి పరమఘోరమైన అణ్వస్త్రం కన్నాగూడా భయంకరమైనదని పర్ రాబర్ట్ అన్నారు. ఈ క్రిమిని పుట్టించడానికి పెద్దగా డబ్బు ఖర్చుకాదు. అందుచేత చిన్న దేశాలుసూడా ఇందుకు దిగే అవకాశం వుంది.

"ఇంతవరకు మనం మహాకార దేశాల అణ్వస్త్రాలలోనే పోటీలేకుండా వున్నాము. ఇప్పుడు ప్రతి చిన్న దేశము తయారుచెయ్యగల ఈ ప్రళయక్రిమి ఒకటి తయారైంది.

"ఈ ప్రళయక్రిమి జలంలో, ఇతర ఆహారద్రవ్యాలలో తేలికగా ఎక్కుతుంది. దీన్ని ఏ దేశం మీదనన్నా ప్రయోగిస్తే, 6 గంటలలో మరణాలను, దేశాలను గూడా నామరూపాలు లేకుండా నాశనంచేసి వేస్తుంది. దీన్ని ఎవరు ప్రయోగిస్తారో, వారికి దీనివల్ల అంత చెడుపు జరగదు. ఎందుచేతనంటే, ఒక్కసారి ప్రయోగించిన తర్వాత 12 గంటలలో దీనిలో వున్న మారకశక్తి నశించిపోతుంది. తత్ఫలితంగా 12 గంటలలోగా, దీన్ని ఏ దేశంమీద ప్రయోగించారో, ఆ దేశంలో ఒక్కపురుగు మిగలదు."

సర్వనాశనానికి చౌక ఆయుధం

న్యూస్ క్రానికల్ పత్రిక ఈ వార్తను ప్రకటించి, దీన్ని గూర్చి ఒక సంపాదకీయం గూడా వ్రాసింది: ప్రపంచాన్ని పూర్తిపేరు లేకుండా నాశనం చెయ్యగ

(4 వ పేజీ చూడుడు)

కేశవర్ధిని

అందమైన వెంట్రుకల పెంచును

అంతేకాక!

* వెంట్రుకలను రాలనీయదు
* పిన్న వయసులో నెరియనీయదు
* బట్టతల రానీయదు
* కాన్సు లేదా సుస్తీ తరువాత రాలిపోవు వెంట్రుకలను వెంటనే తిరుగా పెంచును
* చుండు, పేనులాంటి వెంట్రుకలకు అలిగే జబ్బుల రానీయదు

అందమైన నల్లని నిగనిగలాడు ఒత్తైన వెంట్రుకలను ఆకర్షణీయంగా పొందుటకు నేడే కేశవర్ధిని వాడండి.

కేశవర్ధిని షాంపూ
మీ వెంట్రుకలను పరిశుభ్రంగా, పరిమళవంతంగా, ఆరోగ్యంగా ఉంచును.

అంజన (కాటుక)
మీ నేత్రములను ఆకర్షణీయంగా కంటిజబ్బులు లేకుండా, సజీవములో నుంచును.

అంధ్రప్రదేశ్ ఏజెంట్లు:
వెస్సర్సు సూర్యకాంత్ & కంపెనీ
1141, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

కోస్తా ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్లు:
శ్రీ దుర్గా డ్రగ్ స్టోర్స్
గాంధీనగర్, విజయవాడ.

తయారుచేయువారు:
కేశవర్ధిని ప్రొడక్ట్స్
క్రాస్‌రోడ్ :: కోయంబతూరు-1.

టెండరు నోటీసు

గుంటూరు జిల్లా, నర్సరావుపేట తాలూకా, రొంపిచెర్ల గ్రామ పంచాయితీ వారీయీ క్రింది రోడ్డు పనిచేయుటకు 4-2-59 తేదీ సా॥ 4 గంటలవరకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. పనిదు టెండరు కవరు ఆదివారం సా॥ 4-30 గంటలకు తెరువబడును డిపాజిట్ మందుగా చెలించని టెండరుగాని, షరతులలో కాని టెండరుగాని నిరాకరించబడును. మిగతా వివరములు రొంపిచెర్ల గ్రామపంచాయితీ ఆఫీసు పని చేయు వేళలలో తెలుసుకోవచ్చును.

పనివివరము పట్టణాడి వారిపాలెం నుండి విప్పర పల్లి పాలిమేరవరకు డొంక గ్రావెలు రోడ్డు నిర్మాణము.

ఎస్టిమేటు మొత్తం. ... రు 8800
చెలించదలచినధరావాత్తు. ...రు. 165
పుపారపువెంకటసుబ్బారెడ్డి. ప్రసిడెంట్.
గ్రామపంచాయితీ కార్యాలయం,
రొంపిచెర్ల. 19-1-59

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రకటన - తేదీలో మార్పు

హైద్రాబాదుజిల్లా, తాండూరు తాలూకాలోని జాటుపల్లి ప్రాజెక్టు నిర్మాణం కొరకు 10-12-58 తారీకు చిట్ టెండరు నోటీసులో టెండర్లు 16-1-59 వరకు స్వీకరించుటకు ప్రకటింపబడియుండెను. అట్టి తేదీ యిప్పుడు 10-2-59 సా॥ 8 గంటల వరకు పొడిగింపబడినది.

టెండరు పత్రములు 27-1-59 నుండి ఆఫీసు పని చేయు కాలములో గవర్నమెంటు సెలవులు తప్ప ఏరోజైనను పొందవచ్చును.

(సం.) బి. యస్. రెడ్డి.
మూసరం టెండింగు యింజనీరు,
కె. డబ్ల్యూ. డి. యం. బి. పి.
(టి) సర్కిల్, హైద్రాబాద్-4

కావలెను

మహారాజా అలక్ నారాయణ అర్బన్ అండ్ సైన్సు సొసైటీ, భోర్డు, విజయనగరమువారికి డిసెంబరునలో, ఎసిమేట్సు తయారుచేయుటలోను, మరియు ప్రత్యేకంగా భవననిర్మాణపు పనులు చేయుటలోను అనుభవమున్న లోగడ అప్పర్ సబార్డినేట్ గాని, లేక ఒక బి.ఇ. గాని, ఫీల్డర్ గా పనిచేయుటకు కావలెను. ఉద్యోగము చాలా కాలము వుండగలదు. వయస్సు 30 యేండ్లకు మించి యుండరాదు. కాని ప్రత్యేక మెప్పు అర్హతలుగల దరఖాస్తుదార్లు విషయములో కొంత సడలింపబడును. ఉద్యోగమునుండి విరమించినవారు దరఖాస్తు చేయవలసరం లేదు. జీతము. 150-10-ప్రతియేటా-200. దరఖాస్తులను, ట్రస్టీస్, మహారాజా అలక్ నారాయణ సొసైటీ అర్బన్ అండ్ సైన్సు, భోర్డు, విజయనగరంవారికి 15-2-59 తేదీ వరగా వి అంతకు ముందుగానైని చేరునట్లు పంపవలెను.

ట్రస్టీ.

వేలం ప్రకటన

కృష్ణాజిల్లా బోర్డు ఆధీనములో నున్న లోకలు ఫండు రేవులద్వారా 1959-60 సం॥ రములో సుంకములు వసూలు చేసుకునే హక్కుకు కృష్ణాజిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరుగారి వద్ద గాని వారి అనుమతిని పొందిన వారివద్ద గాని 1959 సం॥రం ఫిబ్రవరి 16, 17, 18, 19 వ తేదీలలో వేలం వేయబడును. పాటలో పాల్గొనదలచినవారు తాలూకా తహశీల్దారుగారివద్ద నుండి పాల్వెన్సీ సర్టిఫికెటును పొంది వేలము కాలమందు వేలము వేయు ఆఫీసరువద్ద జాబితా చేసుకొనవలెను. అట్లు జాబితా చేయనివారు పాటపాడుటకు అర్హులుకారు. పాటదారులముందుగా రూ॥ రి నివదములు కోరువారు కృష్ణాజిల్లా బోర్డు ఆఫీసులో గాని కృష్ణాజిల్లా హైవేసు అసిస్టెంటు యింజనీయర్లు ఆఫీసులలోగాని లేదా హైవేసు సూపరింటెండెంటు ఆఫీసులలో గాని తెలుసుకొనవచ్చును. (సం.) కె. వి. రామయ్య,
స్పెషల్ ఆఫీసర్.
కృష్ణాజిల్లాబోర్డు ఆఫీసు, చిలకలపూడి.
తేదీ 19-1-59.

నుడిపాడ డిప్యూటీ కలెక్టరుగారు
S. S. 806/89 E P. 2/58
పిటిషనర్లు, & డి. హెచ్ ఆర్స్:
1. పెండ్యాల వెంకట్రాయుడు, 2 పెండ్యాల వరేంద్రబాబ్ చౌదరి, 3. పెండ్యాల వెంకటకృష్ణారావు, 4. పెండ్యాల అమృతరామన్న.
రెస్పాండెంట్లు & కె. డి. ఆర్స్: చామంటి కోటేశ్వరరావు వగైరా.

ఈ నెంబరులో రెస్పాండెంటు అయిన జమ్ముల వెంకటేశ్వరరావు సా॥ తుళ్ళూరు, తిరుమల ఎలిశెంబ సా॥ చిరిపాడు, వీరమాదవేని సోమయ్య సా॥ జానపాడుల తుమ్మల వీరయ్య- సా॥ పెదలింగాల, అనుమాలు లక్ష్మీ భాయమ్మ సా॥ కుదరాను, ఏలూరి తుళ్ళూరెడ్డి యీ పి రా రెడ్డి సా॥ గొల్లారం, చాపలి వెంకటేశ్వరరావు సా॥ పెదలింగాల, ఎక్కంటి కొండారెడ్డి యీ. నారాయణరెడ్డి సా॥ పెదముద్రి, పలేపల్లి తాలూకా, గారకు - అపలు డిక్రీ హోల్డరయిన పెండ్యాల శ్రీరామచంద్ర వెంకటకృష్ణరంగారావు గారు సా॥ దొమ్మేరు. తనిపోయి పంచుడు పదిగు పిటిషనర్లను వారసులుగా చేర్చుటకు పిటిషను దాఖలు చేసినందున పదిగుపిటిషను పై, పైరెస్పాండెంటుకు నోటీసులు నిమిత్తము 26-1-1959 తేదీకి వాయిదా వేసినారు. గాన పదగు పీలకు ఏమైన అక్షేపణలు వుంటే తెలుపుకోవలెను.

(సం.) జి వి అప్పారావు,
పిటిషనర్లు & D.H.R.s' తరపున అడ్వకేటు.

క్రీడారంగం

బేసిల్ బుచర్ 142

వెస్టిండీస్ 500 పరుగులకు అవుటు:

భారత జట్టు 27 పరుగులకు 1

మద్రాసు, జనవరి-23: భారతదేశంలో ఇక్కడి కార్పొరేషన్ స్టేడియమ్‌లో జరుగుతున్న నాలుగవ క్రికెట్ టెస్టులో రెండవరోజు నిన్న టీ విరామ సమయానంతరం వెస్ట్‌ఇండీస్ జట్టు మొదటి ఇన్నింగ్సులో 500 పరుగులకు అవుటు అయ్యారు. ఆట ముగిసేసరికి భారత జట్టు ఒక వికెట్‌కు 27 పరుగులు చేశారు.

వెస్ట్ ఇండీస్ జట్టులో బేసిల్ బుచర్ చాలా సమర్థంగా బాట్ చేసి 142 పరుగులు చేశారు. బుచర్, హాలమన్ కలిసి ఆరవ వికెట్‌కు 101 పరుగులు చేశారు. ఎనిమిదవ వికెట్‌కు బుచర్, అట్కిన్సన్ కలిసి 68 పరుగులు చేశారు. బుచర్ మొత్తం 885 నిమిషాలపాటు బాట్ చేశారు. వది బౌండరీలు కొట్టారు.

నిన్నటి ఆటలో హాలమన్, అట్కిన్సన్, హాల్ కూడా చక్కగా బాట్ చేశారు.

భారతఆటగాళ్లు రోజు అంతా పటుదలతో సమర్థంగా బాల్ చేశారు. కాని 'పిచ్' బాట్స్‌మన్‌కి అనుకూలముగా వున్నది. అందరిలో సేన్‌గుప్తా బాగా పీలు చేశారు.

భారతజట్టు బాటింగు ప్రారంభించిన కొలది సేపటికే ఒక వికెట్ కోల్పోయారు. కాయ్‌తో కలిసి ఇన్నింగ్సు ప్రారంభించిన సేన్‌గుప్తా అవుటు అయారు. హోల్ బాల్ చేసిన బంతి పైకి లేచినది. సేన్‌గుప్తా షరతులలో బాట్ తప్పించలేక పోయారు. ఆయనకు తగిలినంతని పూబర్ పట్టుకున్నారు.

ఈ వేళ ఆట లేదు. తిరిగి శనివారము ప్రారంభం అవుతుంది.

స్కోరు వివరాలు:

వెస్ట్ ఇండీస్ మొదటి ఇన్నింగ్సు—

హాల్ (గుప్తే)	68
హంట్ (మన్కడ్)	82
కన్హాయ్ (రన్ అవుటు)	99
పూబర్న్ (మన్కడ్)	29
స్మిత్ (మన్కడ్)	0
బుచర్ (రామచంద్)	142
హాలమన్ (బోర్డే)	43
అలెగాండర్ (రన్ అవుటు)	11
అట్కిన్సన్ (బాట్ అవుటు)	29
హాల్ (మన్కడ్)	25
గిల్ క్రిస్ (బోర్డే)	7
ఎఫ్ స్టాల్	20
మొత్తం	500

బౌలింగ్ వివరాలు:

రామచంద్	22-5-45-1
సురేంద్రబాబ్	26-5-77-0
ఉమ్రిగర్	8-2-16-0
గుప్తే	58-15-166-1
మన్కడ్	88-6-95-4
బోర్డే	27-2-80-2
కృపాల్ సింగ్	2-1-1-0

భారతజట్టు మొదటి ఇన్నింగ్సు—

పి. రాయ్ (బాట్ అవుటు)	16
సేన్‌గుప్తా (హాల్)	1
పి. జి. జోషీ (బాట్ అవుటు)	2
ఎఫ్ స్టాల్	6
మొత్తం ఆటముగిసేసరికి ఒక వికెట్‌కు	27

జాతీయ ఫుట్‌బాల్:

ఆంధ్ర జట్టు ఓటమి

తిరువేంద్రం, జనవరి 22: జంతో 5 ట్రోఫీ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ దక్షిణమండలం లీగ్ పోటీలలో నేడు (గోవర్ మహారాష్ట్ర) జట్టు 7-0 గోల్సుతో ఆంధ్ర జట్టును అవలీలగా ఓడించారు.

ఇంతవరకు జరిగిన పోటీలలో ఏజట్టు ఇన్ని పరుగులు చేయలేదు. (గోవర్ మహారాష్ట్ర) తరపున అబీద్ మూడు గోల్సు, దర్శ, గోపాల్, పాంజే, రాయుడు తలో ఒకగోలు చేశారు.

అ. భా. హార్డ్‌కోర్ట్ టెన్నిస్ పోటీలు

బొంబాయి, జనవరి 22: అఖిల భారత హార్డ్‌కోర్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్సులో నేడు జరిగిన పోటీల ఫలితాలు ఇలా ఉన్నవి:

పురుషుల సింగిల్స్

క్వార్టర్ ఫైనల్స్—పరజాత్ (యుగోస్లావియా) 7-9, 7-5, 6-1 స్కోరుతో జె. ముఖర్జీ (కలకత్తా) ని; ఆర్. కృష్ణన్ (మద్రాసు) 6-1, 6-1 స్కోరుతో ఇ. ఆగ్నోర్ (చిలీ) ను; జి. మెరో (ఇటలీ) 6-1, 6-8 స్కోరుతో ఆర్తార్ ఆలీ (కలకత్తా)ను ఓడించారు.

స్త్రీలు సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్—కుమారి కె. రా ఉడ్ (బిడి (బెంగుళూరు) 8 6, 6-4 స్కోరుతో శ్రీమతి లెట్టీ స్టూవర్ట్ ను; కుమారి డి. అప్పయ్య (బెంగుళూరు) 6-2, 4-6 6-4 స్కోరుతో కుమారి కె. రామ్మోహన్ మిల్లన్ ను; కుమారి లీలా పంజాబీ 6-1, 6-1 స్కోరుతో కుమారి ఇ. ఎమ్. నూబర్ ను; శ్రీమతి పి. రా ఆర్. మోడీ (కలకత్తా) 8-6, 4-6, 7-5 స్కోరుతో శ్రీమతి బి. జెట్ ఖజంచన్‌ను ఓడించారు.

పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్స్—ఇ. ఆర్. ఇ. ఆగ్నోర్ 6-7, 6-3, 6-4 స్కోరుతో ఆర్. కృష్ణన్, ఆర్తార్ ఆలీలను; ప్రేమజిత్ లాల్, జె. ముఖర్జీ 6-2, 7-5 స్కోరుతో మహేంద్రసింగ్, తోవన్ లను; టి. ఆల్రిక్, ఎల్. రెగన్ పై 6-1, 6-1 స్కోరుతో పి. ఎస్. శేషాద్రి, ఎస్. వి. జి. అప్పారావులను; జి. మెరో, జపజాత్ పై 4-6, 8-6 6-1 స్కోరుతో ఆర్. కె. బిలిమోరియా, కె. ఎస్. పంతూలను ఓడించారు.

ఆగాఖాన్ హాకీ

బొంబాయి, జనవరి 22: ఆగాఖాన్ కప్ హాకీ టూర్నమెంటు మూడవ రౌండులో నేడు ఉత్తర రైల్వేజట్టు 8-1 గోల్సుతో బొంబాయి రాష్ట్ర పోలీసుజట్టును ఓడించాడు.

ఫుట్‌బాల్ ఆట

అభివృద్ధికి తోడ్పాటు

బీమవరంలో ఎగ్జిబిషన్ ఆటల నిర్వహణ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

భీమవరం, జనవరి 20: ఫుట్ బాల్ ఆటగాళ్ళకు ప్రాత్సాహమిచ్చి తద్వారా ఫుట్‌బాల్ ఆట అభివృద్ధికి తోడ్పడే నిమిత్తం శ్రీ జూపూడి శేషరావు అధ్యక్షతన ఏర్పడిన సంఘం ఇక్కడ జనవరి 18 నుంచి 17 తేదీవరకు ఎగ్జిబిషన్ పోటీలు నిర్వహించినది. ఆంధ్రలోని వివిధ ప్రాంతాలనుంచి ఆటగాళ్ళను ఆహ్వానించారు.

జనవరి 18వ తేదీ శ్రీ జూపూడి శేషరావు ఈ ఎగ్జిబిషన్ పోటీలకు ప్రారంభోత్సవం చేస్తూ పాటిలో పాల్గొనడానికి వచ్చిన ఆటగాళ్ళకు కృతజ్ఞత తెలియపరిచారు. శ్రీ తిటవర్తి విశ్వేశ్వరరావు ఆటగాళ్ళకు స్వాగతమిచ్చారు. మొదటి రోజున యు. యల్. సి. ఎస్ హైస్కూలు మైదానంలో ఏలూరు ఎథ్లెటిక్ సంఘం జట్టుకు (జి. సత్యనారాయణ-కాప్టన్), జూపూడి కనకయ్య మెమోరియల్ జట్టుకు (ఆంధ్రూ కోచ్—కాప్టన్) పోటీ జరిగినది. ప్రథమార్థంలో ఉభయపక్షాల వారు చెరొక గోలుచేశారు.

తతిమ్మా రోజులలో జరిగిన పోటీల ఫలితాలు ఇలా ఉన్నవి: జనవరి 14—ఏలూరు జట్టు 8-0 గోల్సుతో కాకినాడ జట్టును ఓడించారు. 15—భీమవరం జట్టు 8-0 గోల్సుతో రాజమండ్రి జట్టును; కాకినాడజట్టు ఒక్కగోలుతో భీమవరం వెటరన్స్‌ను ఓడించారు. 16-విశాఖపట్టణం స్పోర్ట్సుమన్ క్లబ్ జట్టు 2-1 గోల్సుతో భీమవరం జట్టును ఓడించారు. 17—భీమవరం జట్టు ఒక్క గోలుతో విశాఖపట్టణం స్పోర్ట్సుమన్ క్లబ్‌ను ఓడించారు. 16 వ తేదీని జరిగిన పోటీలో శ్రీ వి. ఎస్. నారాయణ (విశాఖపట్టణం), తతిమ్మా అన్ని పోటీలలో శ్రీ జె. నారాయణమూర్తి రిఫరీగా వ్యవహరించారు.

విశాఖపట్టణం; భీమవరంజట్ల పోటీ 16 వ తేదినిచాలా ఉన్నతమైన స్థాయిలో నడిచినది. ఆ జట్లపు తిరిగి పోటీ ఏర్పాటుచేయమని పౌరుల కోరగా ఆ మరుసటాడు ఏర్పాటు చేయడమైనది. విశాఖతిరపున రామ్మా ఆటగాళ్ళు శామ్యూల్ కాటన్, శంకరన్, అప్పారావు, శేషగిరరావు, సీతారామన్, భీమవరంజట్టులో బాపిరాజు, ఎన్. శేషగిరిరావు విశేషమైన ప్రతిభచూపి ప్రేక్షకుల ఆదరాభిమానాలను ప్రశంసలు అందుకొన్నారు.

ఆఖరిరోజు సాయంకాలం జరిగిన సభకు స్థానిక న్యాయవాది శ్రీ జె. అచ్యుతరామయ్య అధ్యక్షత వహించారు. విశాఖపట్టణం స్పోర్ట్సుమన్ క్లబ్ ఆటగాళ్ళు అందరికి ఏలూరు ఆటగాడు జి. సత్యనారాయణకు, కాకినాడ ఆటగాళ్ళు బదర్స్, రామారావులకు శ్రీ జూపూడి శేషరావు పతకాలు బహూకరించారు. ఈ పతకాలను కాపవభ్యుడు శ్రీ కాదు వెంకటరామయ్య విరాళంగా ఇచ్చారు. శ్రీ కొటికలపూడి గోవిందరావు, విరాళంగా ఇచ్చిన స్పెషల్ కప్పులను బి. శేషగిరిరావు (భీమవరం), బదర్ (కాకినాడ) లకు బహూకరించారు. నిర్వహణ సంఘ కార్యదర్శి శ్రీ జె. నారాయణమూర్తి నివేదిక సమర్పించారు.

విశాఖపట్టణంజట్టుగెలుపు

రాజమండ్రి, జనవరి 21: ఇక్కడి మునిసిపల్ స్టేడియంలో జరుగుచున్న డాక్టర్ సుంకరప్పయ్య మెమోరియల్ కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో గత సాయంకాలం విశాఖపట్టణం స్పోర్ట్సుమన్ కప్ జట్టు 7-0 గోల్సుతో ఏలూరు ఎథెటిక్ సంఘం జట్టును అవలీలగా ఓడించారు.

విశాఖపట్టణం జట్టు ప్రథమార్థంలోనే అయిదు గోల్సు చేశారు. ఆట నిరుత్సాహజనకంగా ఉన్నది. స్వ. వి.

క్రీడల పరిశీలక సంఘం నివేదిక

న్యూఢిల్లీ, జనవరి 20:—భారత ప్రభుత్వ విద్యాశాఖ నియమించిన క్రీడల పరిశీలక సంఘం నేడు ఇక్కడ సమావేశమై తన నివేదికను ఆమోదించినది. ఈ నివేదికను కొలది రోజులలో ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని పరిశీలక సంఘం అధ్యక్షుడు పాటియాలా మహారాజా చెప్పారు.

దేశంలో క్రీడల ప్రస్తుత పరిస్థితి పరిశీలించి, క్రీడల ప్రమాణాలు పెంపొందించడానికి తగు సూచనలు చేసే నిమిత్తము భారత ప్రభుత్వ విద్యాశాఖ ఈ సంఘాన్ని నియమించినది.

దేశంలోని క్రీడా సంస్థలకు, క్రీడలకు ఉన్న సౌకర్యాలను మూలంకమంగా పరిశీలించినట్లు, క్రమ పద్ధతిని క్రీడల అభివృద్ధి పరచడానికి సంఘం నివేదిక తోడ్పడుతుందని ఆశిస్తున్నట్లు పాటియాలా మహారాజా చెప్పారు.

బ్యూనస్ ఎయిరిస్‌లో సంఘర్షణ

బ్యూనస్ ఎయిర్స్, జనవరి 21: బ్యూనస్ ఎయిర్స్‌లోని ప్రాంతులపాంతంలో సమ్మెచేస్తున్న వారికి పోలీసులకూ నిన్నరాత్రి సంఘర్షణ జరిగింది. అయినా సమ్మెపట్ల కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు సమాచారం. సమ్మె చేస్తున్న వారిలో పౌరశాఖలు ఏర్పడినవని వార్తలు వస్తున్నవి. సమ్మెను విరమింపచేయడానికి తమ సంఘాలలో సభ్యులైన కార్మికులను కొందరు పారిశ్రామిక సంస్థలలో చాలావాటికి సంబంధించిన కార్మికసంఘాలు ఉమ్మడిగా ఒకప్రకటన చేసినవి. అయితే ఆ రకం చేసిన కార్మికుల బందరికీ వదలిపెట్టే జాతా సమ్మె జరుగుతుందంటూ పారిశ్రామిక కార్మికుల జాయకులమని చెప్పుకొనే కొందరు వారా సంస్థలకు టెలిఫోన్ సందేశాలు పంపిస్తున్నారు. ఈ విధంగా దేశంలో అశాంతిని రెచ్చగొట్టే యత్నాలను ప్రభుత్వం జాయకులు అణచివేస్తుందని నిన్న రాత్రి రేడియో సందేశంలో కార్మికశాఖ అధ్యక్షుడు జోస్ మరియానిజో చెప్పారు. దేశంలో నియంతృత్వాన్ని తిరిగి నెలకొల్పే యత్నం తప్పమ్మె అన్నారు. దీనికంతటికీ కమ్యూనిస్టులకే బాధ్యత అని కూడా ఆయన అన్నారు.

పెకింగ్‌లో తూర్పుజర్మనీ ప్రధానమంత్రి

పెకింగ్, జనవరి 22: తూర్పు జర్మనీ ప్రధానమంత్రి హెర్ ఓటో గ్రోట్‌వాల్ ఉత్తర వియత్నాంనుంచి ఇచ్చాలి విమానంలో ఇక్కడికి వచ్చారు. తమను కాయకర్తవ్య వచ్చిన తూర్పు జర్మనీ ప్రభుత్వ ప్రతినిధివర్గం చైనాలో ఒకవారం ఉంటుంది.

హెర్ గ్రోట్‌వాల్, రష్యన్ విమానం "ఇల్యూషిన్" నుంచి దిగుతుండగా చైనా ప్రధానమంత్రి చౌఎన్‌లై, విదేశాంగమంత్రి చెన్‌యి, రక్షణమంత్రి పెంగ్ టెహుయి తదితర చైనా అధికులు ఎదురేగి స్వాగతమిచ్చారు.

నీటిఅడుగున చరించే శాస్త్రపరిశోధనాలయం

మాస్కో, జనవరి 22: రష్యన్ జలాంతరామి 'కెవరియాంకా' నీటి అడుగున విజ్ఞాన శాస్త్ర పరిశోధనలో ఒక రోజల్లా గడిపినది. ఇట్లా నీటి అడుగున పరిశోధనాలయంలో ఉండగలిగిన మొట్టమొదటి నౌక అని, ఆ జలాంతరాని అధిపతి ఇవాళ్ చెప్పారు.

కాకినాడ

ఈ పూరి రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడుగా శ్రీ భీమిడిపాటి సత్యన్నారాయణమూర్తి, ఉపాధ్యక్షుడుగా డి. వీరభద్రయ్య, కార్యదర్శిగా శ్రీ ఆర్. ఎస్. నారాయణరావు ఎన్నికైనారు.

వాయిల్ పాడు

స్థానిక బోరు ఉన్నతపాఠశాలకు ప్రధానోపాధ్యాయుడుగా వుండి గతి మాసము పదవివిరమణ చేసిన శ్రీ టి. ఆర్. సుందరేశన్ ఈ నెల 12-వ వర్ధంతి సభ జరిగింది. 1956 ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి ఆత్మశాంతికై ప్రార్థనలు జరిపారు. పాఠశాల మూసివేశారు. సాయంత్రము ఉపాధ్యాయ సంఘ సమావేశము ప్రధానోపాధ్యాయుడు శ్రీ యస్. ఎ. భాషా అధ్యక్షతన జరిగింది. శ్రీ సుందరేశన్ గురించి శ్రీ యుతులు భాషా, కె. రామానుజాచారి, కె. లక్ష్మీనారాయణ ఉపన్యసించారు. కె. శ్రీ బాలభట సభుమవారు శ్రీ శ్రీ సుందరేశన్ ఆత్మశాంతికై సంతాపసభ జరిపారు.

కొటిపల్లి

ఇక్కడి బి ఎల్. టి. డి. కంపెనీ సిబ్బంది సంఘపు 12-వ వార్షికోత్సవం ఈ నెల 16 వ శ్రీ అప్పారావు అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి శ్రీ కె. శ్రీరామరాజు నివేదిక సమర్పించారు. కొత్తసంవత్సరానికి వీరిని అధ్యక్షుడు కార్యదర్శులుగా ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షుడుగా శ్రీ కె. వి. ఎల్. నరసింహమూర్తిని, కేంద్ర సంఘం సభ్యుడుగా శ్రీ సి. హెచ్. అన్నపూర్ణయ్యను ఎన్నుకొన్నారు.

మార్కెట్ ధరలు

మార్కెట్ల అభివృద్ధికి అఖిలభారత సమాఖ్య

మైసూరు మంత్రి సూచన

మైసూరు, జనవరి 22: దేశంలోని 'రెగ్యులేటెడ్ మార్కెట్ల' అభివృద్ధి సమన్వయపరచే నిమిత్తం అఖిలభారత రెగ్యులేటెడ్ మార్కెట్ల సమాఖ్య, రాష్ట్రాల స్థాయిలో అనుబంధ సంఘాలు ఏర్పడడం అవసరమని మైసూరు ప్రభుత్వ సహకారశాఖమంత్రి శ్రీ మాలీ మరియప్ప నేడు ఇక్కడ చెప్పారు.

మూడు రోజులపాటు జరుగనున్న రెగ్యులేటెడ్ మార్కెట్లగోష్ఠికి అధ్యక్షత వహిస్తూ శ్రీ మరియప్ప పై విధంగా చెప్పారు. మైసూరు గవర్నరు శ్రీ జయచామరాజ వడియార్ ఈ గోష్ఠికి ప్రారంభోత్సవం చేశారు.

జాతీయ ఆర్థికవ్యవస్థ వ్యవసాయంపై ఆధారపడినదికాబట్టి మార్కెటింగ్ ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉండేటట్లు చూడడం అత్యంత ప్రధానమని మైసూరు గవర్నరు చెప్పారు. వ్యవసాయోత్పత్తి విక్రయించడానికి సంబంధించిన సమస్యలు ఉత్పత్తి సమస్యలకు మించినవున్నవి. మన దేశంలో వ్యవసాయం జీవనిర్వహణానికి తోడ్పడేదిగామాత్రమే ఉండడం దానికి కారణమని ఆయన అన్నారు.

శ్రీ జయచామరాజవడియార్ ఇంకా ఇలా చెప్పారు: "చిన్న భూస్వాములు తాము ఉత్పత్తిచేసేదానిని విక్రయిందడంలో చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. మార్కెటింగ్ చాలా దశలలో జాగుతున్నది. ఇంతేకాక వ్యాపారస్తుల చేతులలో చరకు తిరుగుతుంది. గనుక ఉత్పత్తిదారులకు సరకుకైన ధరకిట్టు బాటు కావడం చరకుగా ఉన్నది."

మార్కెట్ సంఘాలలో ఉత్పత్తిదారుల అధికసంఖ్యాకులుగా ఉన్న సంఘాలలోనూ వ్యాపారస్తుల ప్రాబల్యం అధికంగా ఉండడం గుర్తించదగినదని శ్రీ మరియప్ప చెప్పారు.

దేశంలో 550 రెగ్యులేటెడ్ మార్కెట్లు ఏర్పాటు చేయాలని జాతీయ ప్రణాళికా సంఘం సంకల్పించినది. అయితే ఇప్పుడు దేశంలో ఉన్న రెగ్యులేటెడ్ మార్కెట్ల సంఖ్య 100 మాత్రమే. కొన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు ఇందుకు ఇంకా చట్టాలు చేయవలసి ఉన్నదని భారత ప్రభుత్వ ఆహార వ్యవసాయ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. మలిక్ చెప్పారు.

బొంబాయి మార్కెటు

బొంబాయి, జనవరి 22. ఈ వేళ బొంబాయి మార్కెట్లలో ముఖ్య పు ధరలు ఇలా ఉన్నవి:

బండి బంగారాలు:

బంగారం రెడీ	115-4-0
ఫార్వర్డ్	118-0-6
హైలాస్	118-10-6, 118
మైసూరు బంగారం	115-8-0
కండి రెడీ	195-7-0
ఫార్వర్డ్	196-1-0
హైలాస్	196-12-0, 196
సూరిస్	78-12-0

ప్రతి ఫ్యూచర్స్:

ఐ. సి. సి. మెంగలాయీ

జరిలా మార్చి	662-25
హైలాస్	667-25, 661-50

వ్యూట్ ప్రతి:

బెంగాల్ జరి	610-700
ఢోరా	580-595
ధోలేరా	635-640
జరిల్లా	700-735
విజయధరోచ్	895-905

విదేశాలు:

కార్నర్	1500-1600
సూడాన్ ఏవరేజ్	1800-1500
అమెరికన్ 1-1/8 అంగుళాలు	1800-1825
అమెరికన్ 1-5/32 అంగుళాలు	1830-1840

సూరినిత్తులు ఫ్యూచర్స్:

ఆముదాలు మే	150.12
హైలాస్	151.12, 149
పేరుసెనగ ఫిబ్రవరి	174.75
హైలాస్	175, 178
మే	179.25
హైలాస్	179 25, 177.62
అవిశెనిత్తులు మే	82.81
హైలాస్	82.87, 82.12
ప్రతిత్తులు ఫిబ్రవరి	126.50
హైలాస్	126.50, 125
మే	122-75
హైలాస్	123, 122

సూరినిత్తులు రెడీస్:

పేరుసెనగపోల్ రెడీ	84 14-0
డిసెంబరు-జనవరి	85-2-0
ఫిబ్రవరి-మార్చి	85-8-0
ఏప్రిల్-మే	86-1-0
సైజామ్ రెడీ	85-2-0
కోరమండల్ రెడీ	85-10-0
క్వాలిటీ రెడీ	85-10-0
అవిశెనిత్తులు పోల్ రెడీ	85-12-0
ఫిబ్రవరి మార్చి	82-9-0
హాల్ రెడీ	84-8-0
ఆముదాలు మద్రాసు రెడీ	29-8-0
పోల్ రెడీ	28-4-0
కరిత్తులు రెడీ	21-8-0
కైర్ నిత్తులు రెడీ	28-12-0
పేరుసెనగమాడ రెడీ	18 6-0
జనవరి	18-7-0
ఫిబ్రవరి	18 9-0
మార్చి	18-12-0
ఆవిశెనూనె రెడీ	19-2-0
ఆముదం ఫస్ట్ పెసర్ రెడీ	16-12-0
కమర్షియల్ రెడీ	16-4-0

పరకలు:

పందడార రెడీ	108-118
పద్మకర్పూరం రెడీ	56.50
పాదరసం రెడీ	2725
కర్పూరం రెడ	10.25
లవంగాలు రెడీ	840
కనిందు రెడీ	418

లోహాలు:

సీసం రెడీ	87
తుత్తునాగం రెడీ	95
పత్తు రెడీ	152
వల్లమిరియాలు రెడీ	85
ఫిబ్రవరి	595
ఏప్రిల్	617
కొబ్బరినూనె రెడీ	81-0-0
జనవరి	80-14-0
ఫిబ్రవరి	80-8-0

నూనెలు:

ఆర్ సీల్డ్ నూనెలు రెడీస్:	
150 డి ఇటలీ	5-6-0
120 డి ఇటలీ	5-6-0
150 డి జపాన్	5-1-0
120 డి జపాన్	4-14-0
సింథటిక్ నూనెలు ఫార్వర్డ్	
40/2 ఫిబ్రవరి	610
ఏప్రిల్	618

కెర్బరేట్లు

ఈ రాత్రి 9-45 గంటలకు ఉన్న ధరలు ఇవి:

కాకా ఆర్డినరీ	175.50
ఇండియన్ బరక్	26.25
బొంబాయి తెలుంగ్	56.10
బొంబాయి బెరార్	468.00
సింధియా	21.52
ప్రతి బి. పి. సి. మెంగలాయీ	
జరిలా మార్చి	661
ఆముదాలు మే	149
పేరుసెనగ ఫిబ్రవరి	178.25
మే	177.75
కండి ఫార్వర్డ్	196
బంగారం ఫార్వర్డ్	117.87

మిరియాల ధరలు

కొచిన్, జనవరి 22: కొనుగోలు దారులు ముందుకురావడంచేతను, సరకు చాలా తక్కువగా రావడం మూలంగాను ఈ వేళ మిరియాలు ఫ్యూచర్స్ ధరలు అధికంగా పెరిగినవి. చాలా సరకు చేతులు మారినది. ఫార్వర్డ్ వ్యాపారంలో 800 టన్నుల విక్రయమైనది. మార్కెటుకు 50 టన్నులు వచ్చినది. 25 టన్నులు విడుదల అయినవి.

ఈ వేళ మంగళూరు ధరలు ఇలా ఉన్నవి:

హండ్రెడ్ వెయిట్‌కు—

రెడీ	104
ఫిబ్రవరి	106 50
మార్చి	107.50
ఏరవి మిరియాలు (టెల్లిచెరీ)	625.

హైదరాబాదు

హైదరాబాదు, జనవరి 23:

(శ్రీ కొత్తూరు నీలయ్యగుప్త, ఉస్మాన్ గంజ్, హైదరాబాదు.)

1 సన్నబియ్యాలు	66.75 పా 78.50
2 దొడ్డుబియ్యాలు:	52.50/58 00
3 అక్కులుబియ్యాలు:	54.00/55.00
11 తెల్లజొన్నలు	40.00/42.00
12 దపతిజొన్నలు	85.50
13 పచ్చజొన్నలు	83.00/84.00
14 పసుపు:	48/59
15 కందులు:	70.00/72.50
16 ఎర్రకందులుచిన్నవి	63.00/70.00
17 పెసలు:	58/58
18 మినుములు:	61.00/63.00
20 శెనగలు:	69.00/70.81
21 తులలు:	85.50/86 00
22 తెలుగు:	40.00/42.87
23 మిర్చి:	140

'రైతులు పొలాలకు చేరువలో నివసించాలి'

ఎరువుల అభివృద్ధి గోష్ఠిలో శ్రీ కృష్ణప్ప విజ్ఞప్తి

మద్రాసు, జనవరి 21: రైతులు తమ పొలాలకు వీలైనంత దగ్గరలో నివసించాలనీ అప్పుడే తమ పశువుల పెంటను జాగ్రత్తచేసి వంటచేలకు పూర్తిగా వినియోగించడానికి అవకాశం వుంటుందనీ కేంద్ర వ్యవసాయ ఉపమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప నేడిక్కడ రాజాజీలో హాలులో జరిగిన స్థానిక ఎరువుల అభివృద్ధి అఖిలభారతగోష్ఠిలో ప్రసంగిస్తూ రైతులకు విజ్ఞప్తి చేశారు.

ఈ వాడు దేశంలో జనాభా పెరుగుతున్నందువల్ల, భూపతి పరిమితంగా వున్నందువల్ల ఎకరా పంటను ఎక్కువచేయడానికి రైతులందరూ కృషిచేయాలనీ అన్నారు.

ఎరువులంటే అతి విలువైన ఎరువుల విషయంలో దుర్వినియోగ, అసమర్థకరమైన లక్షణాల దృష్ట్యా పశువులు దానిని ఏరగించుకుపోవ్వారనీ, జపానువంటి దేశాలలో యీమధ్య చీకుడులో విసమెత్తు కూడ వృథా కానివ్వరనీ, సేవాభావాన్ని పెంపొందించుకుంటే ఈ ఏరగింపుకు అవకాశముండదనీ వ్యవసాయ ఉపమంత్రి ఉద్ఘాటించారు.

ఈ సమావేశానికి వచ్చిన ప్రతినిధులందరూ ఈ సందేశాన్ని తమరాష్ట్రాలలోని రైతులకు తెలియజేసి, వీలైనంతమేర రైతులు తమ పంటల చేలలోగాని, వాటికి సమీపంలోగాని నివసించేందుకు వాటిని ప్రోత్సహించాలనీ, ఇతర దేశాలవారు అన్ని రకాల శక్తులను ఎరువులక్రింద వుపయోగించి అహారాన్ని అధికంగా పండిస్తున్న సంగతి రైతులకు చెప్పవలసిందనీ శ్రీ కృష్ణప్ప కోరారు.

పరిశీలక బృందాల శిఫార్సులు

వివిధ పరిశీలక బృందాలుచేసిన ముఖ్యమైన సిఫార్సులను నేడు ఈగోష్ఠి ప్రతినిధులు ఆమోదించారు.

మొదటి పరిశీలక బృందానికి మద్రాసు రెడ్డి గోష్ఠి కార్యదర్శి శ్రీ ఆర్. శ్రీనివాసన్ అధ్యక్షులు. స్థానిక ఎరువుల అభివృద్ధి పథకాన్ని ఈబృందం చర్చించి ఈ పథకం క్రింద కార్యక్రమాల నిర్వహణలో కంపోస్టు ఇన్స్పెక్టర్ల ముఖ్యపాత్రను గుర్తించాలని సిఫార్సు చేసింది.

గ్రామాలలో చెత్తకుప్పలు పెటడం, పేడపోగులు చేయడం ముఖ్యంగా స్త్రీలే నిర్వహిస్తారు గనుక శిక్షణ పొందిన గ్రామసేవికలు, పాంథిక విద్యా కార్యకర్తల ద్వారా గ్రామస్త్రీలకు పూర్తిశిక్షణ యివ్వాలనికూడ పేర్కొన్నారు.

కంపోస్టు ఎరువుల తయారీకి భూపతి కొరతగావున్న సందర్భాలలో సమూహ కంపోసు దొడ్లకు భూమిని సేకరించే అధికారం పంచాయతీలకు వుండాలని కూడ ఈబృందం సిఫార్సు చేసింది.

పశువుల కొట్టాలలో తగినఏర్పాట్లు చేసి పశువుల పెంటను భద్రపరచాలనీ కూడ ఈ బృందం సూచించింది. కాస్త్రాలలో పచ్చిఎరువులను పెంపొందించడానికి ఈ బృందం అనేక చర్యలను సూచించింది.

రెండవ పరిశీలక బృందానికి భారత ప్రభుత్వ విస్తరణశాఖ కమిషనరు శ్రీ జె. వి. ఏ. సైహేమియా అధ్యక్షులు. ఈ బృందం పెద్దపంచాయతీలలోనూ, చిన్న పంచాయితీలలోనూ, కంపోస్టు ఎరువులను గురించి, దీనికి సంబంధించిన సమూహ పథకాన్ని పరిశీలనలు జరిపింది. పెద్ద పంచాయితీలలోని కంపోస్టు ఎరువుల పద్ధతినిబట్టి వివిధరకాల గ్రామాలు, కమతాలు, వ్యవసాయ విధానాలుగల భారతదేశాని కంతకూ ఒకే సమూహ కంపోస్టు ఎరువుల పథకాన్ని అమలుజరపడం సాధ్యం కాదనీ, స్థానిక అవసరాల దృష్ట్యా కమూహ పథకంలో మార్పులూ చేర్పులకు లోబడి తగుమార్పులు చేయాలని ఈ బృందం సిఫార్సు చేసింది. చిన్న పంచాయితీల విషయంలో ఉమ్మడి మరుగుదొడ్లను సమకూర్చవలసి వున్నందున వాటిరకాలు, సమూహాలను ప్రారంభదశలో రాష్ట్ర వ్యవసాయ, ఆర్థికశాఖలవారి రూపొందించాలని కూడా సిఫార్సుచేశారు.

పాంథిక విద్యా కార్యకర్తలను, గ్రామ కార్యకర్తలను, గ్రామసేవికలను, సమకూర్చడం, రైతు శిబిరాల ఏర్పాటు, ప్రాంతీయ భాషలలో సమాచార సాహిత్యం రైతులకు అందచేయడం జరగాలనీ, అప్పుడే యీ పద్ధతులు గ్రామాలలో ముందుకు సాగగలవని ఈ బృందం సూచించింది.

నగరప్రాంతాలలో సంయోక్త పథకాలు

మూడవ పరిశీలక బృందానికి కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ యం. లాల్ అధ్యక్షులు.

నగర ప్రాంతాలలో కంపోస్టు ఎరువులపథకం నిర్వహణను ఈ బృందం పరిశీలించింది. ద్వితీయ ప్రణాళికాలం ఆఖరులోగా నిర్వహణ కేంద్రాలలో నగర ప్రాంత కంపోస్టు ఎరువుల తయారీని తీవ్రతరం చేయాలనీ, యితర కేంద్రాలకు కూడా దానిని విస్తరింపచేయాలనీ ఈ బృందం సూచించింది.

నగరాలలోని కంపోస్టు ఎరువుల నాణ్యం సరిగా లేదనీ, జడపదార్థాలను వేరుచేసి, తయారీ ఎరువును జల్లించి దాని నాణ్యాన్ని పెంపొందించాలనీ, ఆ ఎరువు అమ్మకానికి బస్తాకు ఒక రూపాయి చొప్పున సబ్సిడీ యివ్వాలనీ ఈ బృందం సిఫార్సు చేసింది. నగర కంపోస్టు ఎరువును తయారుచేసే మునిసిపల్ సంస్థలను ప్రోత్సహించడానికి అని తయారుచేసిన కంపోస్టు ఎరువుల ప్రమాణం, నాణ్యాలనుబట్టి కొలింగుసబ్సిడీలు జమాకరణ పథకాన్ని ప్రవేశపెట్టాలనీ కూడ చించారు.

నగర ప్రాంతాలలో లభ్యమయ్యే పెంటనంతనూ కంపోస్టు ఎరువుల తయారీకి వినియోగించేటట్లు చూడాలనీ, దీనిని నగర కేంద్రాలకు తప్పనిసరి చేయాలనీ, ఆ విధమైన శాసనంలేని రాష్ట్రాలలో చట్టాలు చేయాలనీ, పున్నతోట్ల వాటిని కచ్చితంగా అమలు జరిగేటట్లు చూడాలనీ ఈ బృందం సిఫార్సు చేసింది.

మురుగు వినియోగం

మురుగు వినియోగ పథకాన్ని పరిశీలించిన పరిశీలక బృందానికి పబ్లిక్ హెల్తు ఇంజనీరింగు శాఖ అసిస్టెంటు డైరెక్టరు జనరలు శ్రీ యస్. రాజగోపాలన్ అధ్యక్షులు. జాతీయ నుంచినీటి సరఫరా, పారిశుద్ధ్య పథకం నిర్వహణలో నగర ప్రాంతాలలో మురుగు వినియోగ పథకాలను అమలు జరిపేటప్పుడు మురుగు ఊరు బయటకు చేరినది చేరినట్లుగా ప్రయోజనకరంగా వినియోగించుకోవాలని కేంద్ర ఆరోగ్య శాఖ రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని ఈ బృందం సిఫార్సు చేసింది.

ప్రతి రాష్ట్రం యొక్క వ్యవసాయ శాఖ శాస్త్రీయ పద్ధతులలో మురుగు వినియోగించడంలో శిక్షణ పొందిన సిబ్బందిలో ఒక శాఖను ఏర్పర్చాలనీ, మురుగు వినియోగ పథకాలను రూపొందించడంలో వారు పబ్లిక్ హెల్తు ఇంజనీర్లకు తోడ్పడగలరనీ, రాష్ట్రీకంపోస్టు ఎరువుల అభివృద్ధి శాఖ ఉద్యోగులకు, లేక జీవ రసాయన శాస్త్రజ్ఞులకూ అటి శిక్షణ ఇవ్వాలని ఈ బృందం సూచించింది.

మురుగు వినియోగ పథకాన్ని రూపొందించేటప్పుడూ, దానికి అంచనాలు తయారు చేసేటప్పుడూ, పబ్లిక్ హెల్తు ఇంజనీరింగు, వ్యవసాయ శాఖలను సంప్రతించాలనీ, ఋణ సహాయం కొరత కారణంగా ఈపథకాలకు అంతరాయం కలుగరాదనీ, మునిసిపాలిటీలకు ఇందుకుగాను దీర్ఘకాలిక ఋణాల మంజూరుకు రాష్ట్రప్రభుత్వాలు తగిన ఇరవులను కల్పించాలని సూచించారు.

కసాయిశాలలు

కసాయి శాలలలోని పనికిరాని ఎముకలను, వినియోగించి ఎముకల పొడిని తయారు చేయాలనీ, పనికిరాని యీ ఎముకలు పాలిపా 2½ లక్షలటన్నుల వరకూ వుంటున్నాయనీ, వీటిలో ఎముకల పొడిని తయారుచేస్తే దేశంలోని భాస్వరపు ఎరువుల కొరత తీరగలదనీ వివిధ పరిశీలక బృందం సిఫార్సుచేసింది. దీనికి భారత ప్రభుత్వ విస్తరణశాఖ సంయుక్త డైరెక్టర్ బి. యస్. లాల్ అధ్యక్షులు. పచ్చి ఎముకల పొడికంటె ఆవిరిలో తయారుచేసిన ఎముకల పొడి శ్రేష్ఠమని ఈ బృందం పేర్కొన్నది.

ఎముకల పొడి తయారీకి అఖిలభారత ఖద్దరు గ్రామ పరిశ్రమల సంస్థ స్వల్ప, దీర్ఘకాలిక ఋణాలను మంజూరు చేసి ధనసహాయం చేయాలని, ఎముకల పొడి తయారీ యంత్రాల కవసరమైన విడిభాగాలను కూడ సమకూర్చి బాగుసేతి సౌకర్యాలను కూడ కల్పించాలని సిఫారసు చేసింది.

కసాయిశాలలను ఆధునిక పద్ధతులతో నిర్మించాలనీ, అప్పుడే అక్కడ వధించిన జంతువుల రక్తాన్ని పూర్తిగా సేకరించవచ్చనీ, కూడ ఈబృందం సూచించింది జంతువుల కొమ్ములను కూడ పొడిచేసి దానిని పంటచేలకు వినియోగించాలని సూచించారు. వివిధ వృత్తులలోని వారికి పనికిరాని చెత్త పశువులను వినియోగించుకోడంలో రెండు లేక మూడు వారాలపాటు శిక్షణ యివ్వాలనీ సిఫార్సు చేసింది. ఎముకల ఉత్పత్తులను ఎగుమతిని పరిమితం చేయాలన్న సూచనను ఈగోష్ఠి ప్రతినిధులు ఆమోదించారు.

వివిధ రాష్ట్రాల అధికార అనధికార ప్రతినిధులూ, కేంద్ర ఆహారవ్యవసాయ మంత్రిత్వ శాఖ, ప్రణాళికా రచనా సంఘం, సమాజసేవా సంస్థ, ఆరోగ్యశాఖల అఖిల భారత ఖద్దరు గ్రామ పరిశ్రమల సంఘాల ప్రతినిధులూ, అనేక మంది గ్రామస్థాయపశుఖుటగోష్ఠికి హాజరైనారు

పొన్నూరు పంచాయతీ బడ్జెట్

రు 13 వేలు మిగులు

పొన్నూరు, జనవరి 20: ఈ పంచాయతీ సంఘానికి 1959-60 సంవత్సరంలో రు 2,85,764 (ప్రారంభ నిల్వలతో కలిసి) ఆదాయం రాగలదనీ, వివిధ కార్యక్రమాలకు - రు 2,72,300 ఖర్చు కాగా, రు 13,464 మిగులు ఉత్పన్నమవుతుందనీ అంచనాలు వేశారు.

పంచాయతీ సంఘం గత శనివారం నాడు సమావేశమై, నూతన సంవత్సరం బడ్జెట్ అంచనాలను, 1958-59 సంవత్సరం సవరణ అంచనాలను ఆమోదించింది.

58-59 సంవత్సరంలో పంచాయతీ సంఘానికి రు 2,41,614 ఆదాయం రాగా, రు 1,64,900 ఖర్చులు అయ్యాయి. నూతన బడ్జెట్‌లో పటుంబ నియంత్రణ కేంద్రం ఏర్పాటుకు రు 5 వేలు కేటాయించారు. ఈ కేంద్రాన్ని వెంటనే అద్దె భవనంలో నెలకొల్పుతారు. గ్రామంలో సిమెంటు రోడ్లు వేయడానికి, మార్కెట్ భవనాలు నిర్మించడానికి పాత తుంగభద్ర మురుగు కాలువను ప్రధాన కాలువలోకి మళ్లించడానికి నూతన బడ్జెట్‌లో రు 1,81,000 కేటాయించారు. రోడ్లపై దుమ్ము లేవకుండా చేసేందుకు, ఎండా కాలంలో అగ్ని ప్రమాదాలు నివారించేందుకు రు 8000 పెట్టి ట్యాంకుతో సహా స్పెషలర్ కొనాలనిర్ణయించడమైనది. బస్సుల నిలయంలో సిమెంటు కంకర పనిచేయించడానికి రు 10000 కేటాయించారు. (స్వ. వి.)

ఖమ్మంలో కలరా

24 గురి మృతి

హెరాటిల్లు, విద్యాలయాలు మూసివేత

ఖమ్మం మెట్టు, జనవరి 22: పట్టణంలో అకస్మాత్తుగా కలరా వ్యాధి విజృంభించింది. దాదాపు 24 మంది చనిపోయినట్లు అనధికార వార్తల ద్వారా తెలిసింది. అంతర్-జిల్లా టూర్నమెంటు నిన్నటినుంచీ ఆపేశారు. కళాశాల, పాఠశాలలు నేటి నుంచి ఐదు రోజులు మూసేశారు. హోటళ్లు కూడా బంద్ చేశారు.

ఆరోగ్యశాఖ, వైద్యులు, సంయుక్తంగా యథాశక్తి ఈ వ్యాధిని అదుపులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. వైరాలో కూడా కలరా ప్రబలిందని ఐదుగురు చనిపోయారనీ వార్త వచ్చింది. (స్వ. వి.)

బెస్తపల్లి హత్యానేరం: ముద్దాయి విడుదల

మరణశిక్ష రద్దుచేస్తూ హైకోర్టు తీర్పు

హైదరాబాదు, జనవరి 22: బెస్తపల్లి హత్యానేరంలో ముద్దాయి రేపన నాగన్నకు కడప అడిషనల్ సెషన్సు జడ్జి విధించిన మరణశిక్షను హైకోర్టు న్యాయమూర్తులు కృష్ణారావు, సంజీవరావుగారుయిడు గారలు రద్దుచేసి విడుదల చేయవలసిందిగా ఆదేశించారు.

పోలా వెంకటసుబ్బమ్మ అనే ఒక వితంతువు హత్యసందర్భంలో నాగన్నను విచారించడం జరిగింది.

హత్యకు కొన్నాళ్ళ క్రితం నాగన్నకు సుబ్బమ్మకు అక్రమ సంబంధముండేది. కుల పెద్దల జోక్యంవలంగా ఇరువురు విడిపోవలసివచ్చింది. తరువాత సుబ్బమ్మ మరొకరితో సంబంధం పెటుకుందిట. ఇది నాగన్నకు నచ్చలేదు. గత ఏప్రిల్ 26 తేల్లవారుఝామున సుబ్బమ్మ తన ఇంటిముందు పండిట్లో నిద్రపోతుండగా, నాగన్న ఆమె పాత్రికడుపులో బలంగా పొడిచి చంపాడని నేరారోపకులవాడవ.

హత్యం సమ్మతినదిగా లేదని న్యాయమూర్తులు అభిప్రాయం వెలిబుచ్చారు.

ఐదు ఇండ్లలో చోరి

ఎనిమిదేసి నెలల చొప్పున కఠిన శిక్ష

బందరు, జనవరి 22: గత ఆగస్టులో ఐదు ఇండ్లలో దూరి దొంగతనాలు చేసిన నేరానికి గంజల జాగేశ్వరంకు ఒక్కొక్క దొంగతనానికి ఎనిమిదేసి నెలల చొప్పున కఠినశిక్ష విధిస్తూ జ్యుడిషియల్ మున్సిఫ్ ఫస్ట్ కోర్టు మేజస్ట్రేటు తీర్పు చెప్పారు.

భూగర్భ శాస్త్రంలో ఎం. ఎస్‌సి. డిగ్రీ

వాల్తేరు, జనవరి 20: భూగర్భ శాస్త్రంలో శ్రీ పి. వి. ఎల్. ప్రభాకరబాబుకు ఎం. ఎస్‌సి. డిగ్రీ ఇవ్వాలని సిండికేట్ నిర్ణయించినట్లు ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రకటించారు.

శ్రీ ప్రభాకరబాబుకు ప్రథమశ్రేణి లభించింది.

ఎకరానికి రూపాయి ఇస్తే మురుగు పారుదల సాధ్యం

తూర్పుగోదావరి నీటివనర్ల మహాసభలో మంత్రి సూచన

పి. డబ్ల్యు. డి. అధికారులు విమర్శలకు తావులేకుండా వ్యవహరించాలని హెచ్చరిక

[స్వకీయ విలేఖరి]

కాకినాడ, జనవరి 20: "ఎకరానికి ఒక్కరూపాయి చొప్పున రైతులు చేసుకుంటే ప్రభుత్వప్రమేయమనేది లేకుండానే, జిల్లాప్రాంతంలో మురుగు కాల్వలను ఏర్పాటు చేసుకోవచ్చు. జిల్లాలో మురుగు పారుదల పెద్దసమస్య. ఈ సమస్యను పరిష్కారంచేసే విషయంలో కృష్ణా గుంటూరు జిల్లాలలోని మిత్రులతో చర్చించాను" అని నీటివనర్ల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, తూర్పుగోదావరిజిల్లా నీటిపారుదల మహాసభలో సూచించారు.

పి. డబ్ల్యు. డి. శాఖ ఉద్యోగులు ప్రజల విమర్శకు ఆస్కారం లేకుండా ప్రవర్తించాలనీ, ప్రజలు ప్రభుత్వోద్యోగులూ పరస్పర సహకారంతో మెలగాలనీ నరసింగరావు అన్నారు

తూర్పు గోదావరిజిల్లా నీటిపారుదల మహాసభ మొన్న నిక్కడ జరిగింది. మంత్రి నరసింగరావు అధ్యక్షత వహించారు. శాసనసభ సభ్యులు, రైతులు విరివిగా హాజరైనారు. చీఫ్ ఇంజనీరు శ్రీ ఎల్. వి. కృష్ణయ్యగారి కూడా పాల్గొన్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ వి. ప్రకాశరెడ్డి ఈ జిల్లాలలో నీటి పారుదల సందర్భములో ఇంతవరకూ జరిగిన పనులను నివరించి, ఇకపై జరగవలసిన పనులను పేర్కొన్నారు.

సమ్మట మంత్రి శ్రీ నరసింగరావు ఇట్లా ప్రసంగించారు: నీటి పారుదల సందర్భంలో ప్రజలూ ప్రభుత్వోద్యోగులూ పరస్పర సహకారంతో మెలగాలి. పి. డబ్ల్యు. డి. శాఖ ఉద్యోగులు ప్రజల విమర్శకు ఆస్కారం లేకుండా ప్రవర్తించాలి. ప్రజల స్థానిక అవసరాలు అధికారుల దృష్టికి వచ్చేందుకు గాను కలెక్టరు అధ్యక్షతన ఒక సలహా సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నాము. అందులో 6 గురు అధికారులూ, 6 గురు అనధికారులూ సభ్యులుగా వుంటారు. రైతులు అందరూ తమ కష్టనిష్ఠురాలను ఈ సంఘానికి తెలుపుకోవచ్చు. ప్రతి జిల్లాలోనూ ఇటువంటి ఏర్పాటు చేస్తున్నాము.

పూర్వము నీటిపారుదలను గ్రామ పంచాయతీలు నిర్వహించేవి. ఇప్పుడు మళ్ళీ పంచాయతీలపరం చేయాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నది. సహకార వ్యవసాయముకూడా బ్యాంకుతో నిర్వహించేందుకు పంచాయతీలపరం చేయబోతున్నారు.

డెల్టాప్రాంతాలలో మురుగుపారుదల ముఖ్యసమస్య. ఈ సందర్భంగా క్రిష్ణా, గుంటూరు మిత్రులతో చర్చించాను. ఎకరానికి ఒకరూపాయి చొప్పున వేసుకుంటే ప్రభుత్వ ప్రమేయము లేకుండానే డెల్టాప్రాంతములవారు మురుగు కాలవలను ఏర్పాటు చేసుకోవచ్చును.

వరదలవల్ల సమయము లేకుండా చేయడానికి ప్రభుత్వము 175 లక్షలను ఇప్పటికే ఖర్చుపెట్టింది. అది ఏమూలకుచాలదన్నది నిజమే కేంద్రప్రభుత్వము వరద నిరోధ పథకాలకు 3½ కోట్లు మంజూరు చేసి, దానిని 1 కోటి 25 లక్షలకు తగించివేసింది. ఈ విధముగా తగించడము దురదృష్టము. వరదల నిరోధానికి రిజర్వాయరు నిర్మాణము జరగాలి. అప్పుడే పంటలకు సమయముండదు.

రెండవపంటకు నీటిని సప్లయిచేయటానికి గోదావరితీలుపులఎత్తు పెంచవలసి వుంది. యిందుకు 2 కోట్లకుపైగా డబ్బు కావాలి. కొట్టిగడ్డ పంపింగు స్కీము నిర్మిస్తామని హామీయిచ్చాము. ఆ విషయం మీరు జ్ఞాపకము చేయ్యవచ్చు. కాని వెనుకబడిన ప్రాంతాలనుకూడా మనము చూడవలసివుంది. మొత్తంమీద మీ జిల్లా చాలా అభివృద్ధిచెందినట్టిది. వెనుకబడిన జిల్లాల ప్రయోజనార్థం వాగాధునసాగర్ పొచంపాడు ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వము పూనుకొని, కృషిచేస్తున్నది. క్రమేణా అన్ని ప్రాంతాలలో అవసరమైన పనులన్నీ జరుగుతాయి. ప్రజలు కొంచెం ఓపిక పట్టాలి.

తరువాత శ్రీ పెంపలికంటి తిరుమలరావు ఈ జిల్లా వరదలవల్ల జనవనరులు, ధనవనరులు ఎంతగా కొట్టుకుపోతున్నదో కేంద్రప్రభుత్వము గుర్తించలేదన్నారు. ఆహారధాన్యములు దిగుమతికి 25 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న ప్రభుత్వము అందులో కొంతభాగము అయినా నీటివనరులకు ఖర్చుపెట్టి నట్లయితే ఆహార ధాన్యములను దిగుమతి చేసుకోవడం తప్పుతుంది తప్పియుండెడిదన్నారు. వీలేరు పంపానది తాండవనది మొదలైన ప్రాజెక్టుల నిర్మాణమువల్ల కలిగేలాభములను తెలియజేస్తు, జిల్లాలోని పెద్ద రైతులు శాసనసభ్యులు, ఆంధ్ర ప్రభుత్వము కేంద్రానికి ఈ విషయం తెలియజేయాలని అన్నారు.

డాక్టరు లక్ష్మణరాజు మరియు రావు వరద నిరోధక పథకాలు, నీటిపారుదల నిర్మాణాలు యివి అన్నీ 'పుట్ బాల్' వలె ఆటు యిటు తిరుగుతున్నవేగాని పనిమాత్రము జరగటము లేదన్నారు. చిరకాలమునుంచీ దర్శించుతున్న యాచనము లాకును ఇకనైనా నిర్మించాలన్నారు.

శ్రీ పల్లంరాజు ఈ జిల్లాలో అధిక భాగము మెటప్రాంతముగా వుండిపోయినదనీ, చిన్నతరహా ప్రాజక్టుల ద్వారా ఈ మెటప్రాంతాలకుకూడా నీటివనర్లు కలుగచేయాలనీ అన్నారు.

శ్రీయుతులు బిక్కిన వెంకటరత్నం, అల్లూరిపేద సూర్యనారాయణరాజు, గొల్లకోటి వరసింహమూర్తి, గంజి నాగేశ్వరరావు, పైడా వెంకటనారాయణ, రావు అప్పయ్యరావు, అవసరాల రామారావు, డి. గోపాలరావు, వాడ్రేవుల గోపాలకృష్ణ, వల్లభనారాయణమూర్తి, వెంకటరత్నం ప్రభృతి, ప్రముఖులు ప్రసంగించారు. వీరంతా రెండవ పైరుకు నీటిని సకాలములో యివ్వకుండా శ్రీఖరీ సెలాఖరుకు యివ్వటమువలన ప్రయోజనము లేకపోవటమేకాక, పనిముకూడా నష్టపరిస్తున్నదన్నారు. మంత్రి ఇకనైనా రైతులకు సకాలములో నీరు అందేటట్లుగా చూస్తామని అన్నారు.

శ్రీ తిరుమలరావు వందనాలతో సభ ముగిసింది.

సంగీత విద్యాంసులకు ఆరోగ్య బీమాపథకం

భారత సంగీతసభ కృషి

బొంబాయి, జనవరి 20: భారత సంగీత్ సభ ఆధ్వర్యాన ఏర్పాటయ్యే పాటక చేరీలలో పాల్గొనే సంగీత విద్వాంసులకు వినియోగపడే ఆరోగ్య, ప్రమాదాల భీమాపథకం ఒక దానిని ఆ సభ అధికారులు తయారు చేశారు.

ఈ పథకం ప్రకారం ఒక్కొక్క పాటక కచేరీలో పాల్గొనే ప్రధాన సంగీత విద్వాంసుని జీవితాన్ని రు 10 వేలకు ఒక యేడాదికి భారత్ సంగీత్ సభ భీమాచేసి, ప్రీమియం డబ్బును సభ చెల్లిస్తుందని ఆ సభ అధ్యక్షుడూ, బొంబాయి ప్రాంతీయ కాంగ్రెసు అధ్యక్షుడూఅయిన కె. కె. షా చెప్పారు ఈ పథకం ప్రకారం మొత్తంమీద యేడాదికి 25 మంది సంగీత విద్వాంసులకు ప్రయోజనం జరుగుతుందన్నారు. కిందటి సంవత్సరం మాదిరిగా ఒకే ఒక సారి పదిరోజులపాటు సంగీత ఉత్సవాలను సభ ఈయేడు యేర్పాటు చేయదనీ, మొత్తం 12 నెలల్లోనూ ఈ ఉత్సవాలు జరుగుతవనీ, మొదటి పాటక చేరి ఈనెల 24 న జరుగుతుందనీ ఆయన చెప్పారు. తన కార్యకలాపాల నిర్వహణకు బొంబాయిలో సొంతి మందిరాన్ని నిర్మించే సంగతిని భారత్ సంగీత్ సభ ఆలోచిస్తున్నదనికూడా చెప్పారు.

శ్రీమతి కమలా లక్ష్మణ్ భరతనాట్య ప్రదర్శనం

హైదరాబాదు, జనవరి 20. ప్రముఖ నర్తకి శ్రీమతి కమలా లక్ష్మణ్ గత ఆదివారంనాడు పారితోషికాలు ప్రదర్శన కళా మందిరంలో భరత నాట్యం ప్రదర్శించారు.

ఈ ప్రదర్శనను ఆంధ్ర సాంస్కృతిక ఉత్సవ నిర్వహణ సంఘం, అఖిల భారత పారితోషిక ప్రదర్శన సంఘం సహకారంతో ఏర్పాటు చేసింది. శ్రీమతి కమల, తమ పోదరికుమారి రాధతో కలిసి 19 వ తేదీనకూడా భరత నాట్యం ప్రదర్శించారు.

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షుడు శ్రీ ఆర్. బి. రాధాకృష్ణరాజు, శ్రీమతి కమలా లక్ష్మణ్ ప్రతిభా, సామర్థ్యాలను ప్రశంసించారు. ఈ సందర్భంలో ఆమె గురువు శ్రీ రామయ్య పిళ్లేకూడా అయిన కొనియాడారు.

ఈ నాట్య ప్రదర్శనకు ప్రముఖ చలనచిత్ర నటుడు శ్రీ పృథ్వీ రాజ కపూర్ కూడా హాజరయ్యారు. ఆంధ్ర సంగీత కళా మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి, పారితోషిక ప్రదర్శన సంఘం అధ్యక్షుడు, శ్రీమతి కమల, పమరికారాధ ప్రభృతులు ఆయనకు పూల హారాలు వేసి, స్వాగతం చెప్పారు, ఆంధ్ర సాంస్కృతి కోత్సవాల సందర్భంలో శ్రీ పృథ్వీరాజ్ తమ బృందంతో కలిసి వరుసగా కొన్ని నాటకాలు ప్రదర్శించేందుకు వచ్చారు.

రాజధానికి కరాచీ తగి ఉన్నదా?

విచారణకు సంఘం ఏర్పాటు

కరాచీ, జనవరి 21: శీఘ్రగతిన గానూ, రవాణా సౌకర్యాలదృష్ట్యానూ రక్షణ దృష్ట్యానూ, ఇతర విధాలా పాకిస్తానుకు రాజధానిగా కరాచీని అటిపెట్టుకోడం వీలుగా ఉన్నదో లేదో పరిశీలించేందుకు ఒక సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఈ విచారణ సంఘానికి పాకిస్తాన్ సైన్యాధ్యక్షుడు మేజర్ జనరల్ ఎ. ఎమ్. అయూబ్ ఖాన్ అధ్యక్షుడు. ఉన్నత న్యాయస్థానాలు, ఇదివరకు ఉన్నత ఉద్యోగాలలో పనిచేసినవారూ ఈ విచారణ సంఘంలో సభ్యులు. రాజధానిగా కరాచీ వీలుగాలేదని ఈ విచారణ సంఘం అభిప్రాయపడితే అందుకు తగిన మరొక పట్టణాన్ని సూచించవలసి ఉంటుంది.

పాకిస్తాన్‌లో ఆర్థిక సంవత్సరం మార్పు

కరాచీ, జనవరి 21: పాకిస్తాన్‌లో ఇప్పటి ఆర్థిక సంవత్సరం మార్చి నుంచి ఏప్రిల్ పద్ధతి కి జూలైనుంచి జూన్ దాకా సంవత్సరం అనే పద్ధతి అమలులోకి వస్తుంది. ఈ పద్ధతి ఈ యేడు జూన్ మొదటి తేదీనుంచీ అమలులోకి వస్తుందని నేడు వెలువడిన అధికార ప్రకటనలో ఉన్నది. ఏప్రిల్ నుంచి జూన్ 30 దాకా అవసరమయ్యే తాత్కాలిక యేర్పాట్లు బడ్జెట్ లో చేస్తారు.

ఆర్థిక సంవత్సరం అంటే జనవరి నుంచి డిసెంబరు దాకా అనే పద్ధతిని 1960 జనవరినుంచీ అమలులోకి తీసుకురావాలని ఇదివరకటి ప్రభుత్వం నిర్ణయించింది. అమాంతం మార్చేదనే విచారం చాలా విజ్ఞప్తులు వచ్చినందున పైన వివరించిన ఆర్థిక సంవత్సరం పద్ధతి పాకిస్తాన్‌కు చాలా వీలుగాఉంటుందని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించిందని ప్రకటనలో ఉన్నది.

అడిటర్లపట్ల శ్రీ దాల్మియా వర్తన

నేరారోపకుల న్యాయవాది ఆరోపణలు

న్యూఢిల్లీ, జనవరి 21: 1955 సెప్టెంబరులో భారతి ఇన్సూరెన్సు కంపెనీ సెక్యూరిటీలను ఆడిటర్లు తనిఖీ చెయ్యడానికి వీలులేకుండా, తన లోపాలను కప్పి పుచ్చుకోడానికి వీలుగా న్యాయవాదుల సలహా తెప్పించడానికి శ్రీరామకృష్ణ దాల్మియాచేసిన యత్నాలను బట్టి ఆయన నేరం కర్లకు కట్టేటట్టు విదితమవుతున్నదని నేరారోపకుల తరపు న్యాయవాది శ్రీ జె. సి. భట్ తన వాదనలో అన్నారు. ప్రత్యేక న్యాయమూర్తి శ్రీ హెచ్. ఆర్ ఖాన్ ఎదుట నేరారోపకుల తరపు న్యాయవాది శ్రీ జె. సి. భట్ నేడు కూడా తన వాదనను కొనసాగించారు.

1955 సెప్టెంబరు 9వ తేదీన భారతి ఇన్సూరెన్సు కంపెనీని ఆడిటరు ఆకస్మాత్తుగా తనిఖీ చేసిన సంగతిని ప్రస్తావించి, అట్లా ఆకస్మాత్తుగా తనిఖీ చేసే అధికారం వారికి లేదని శ్రీ దాల్మియా మొదట అన్నారనీ, ఆడిటర్లు భయపడకపోయేటప్పటికీ న్యాయవాదుల అభిప్రాయం తెప్పిస్తానన్నారనీ శ్రీ భట్ చెప్పారు. న్యాయవాదుల అభిప్రాయం తెప్పించుకోవచ్చు. కానీ, కంపెనీ సెక్యూరిటీల విషయంలో తమకు సంతృప్తి కలగడం మాత్రం ప్రధానమని ఆడిటరు చెప్పారు. న్యాయవాదుల అభిప్రాయం తెలుసుకోవడానికి వెళ్ళి ఆడిటర్లు ఆకస్మాత్తుగా తనిఖీకి వచ్చిన సంగతి న్యాయవాదులకు శ్రీ దాల్మియా చెప్పలేదు. సెక్యూరిటీలను తనిఖీ చేస్తామని ఆడిటర్లు అన్న సంగతి కూడా శ్రీ దాల్మియా చెప్పలేదు. 1954 డిసెంబరు 31తరువాతి వ్యవహారాలకు సంబంధించిన ఖాతా పుస్తకాలనూ, రసీదులనూ వారు అడిగారనీ, అట్లా ఇవ్వచ్చాఅనీ శ్రీ దాల్మియా అడిగారని శ్రీ భట్ వివరించారు. అసలు సంగతి చెపితే తన లోపాలు బయటబడుతాయని శ్రీ దాల్మియా ఇట్లా చేశారనీ, పరిస్థితులను పూనుభూతితో పరిశీలించడం అవసరమనీ శ్రీ భట్ అన్నారు.

దక్షిణ రైల్వే

మద్రాసు సెంట్రల్ స్టేషన్‌వద్ద కొత్తగా పాయింట్లుచేయు సందర్భమున, యీ క్రింది లోకల్ పాసింజరు రైళ్ళు 25-1-59 ఆదివారమువాడు రద్దు చేయబడును.

ట్రెయిన్ నెం		గంటలు : నిమిషములు		
MR 1	మద్రాసు సెంట్రల్ - రాయపురం లోకల్ పాసింజరు	సెంట్రల్ మద్రాస్	పోక	08.52
MR 8	మద్రాసు సెంట్రల్ - రాయపురం లోకల్ పాసింజరు	,,	పోక	17.08
MB 1	మద్రాసు సెంట్రల్-మద్రాసు బీచ్ లోకల్ పాసింజరు	,,	పోక	16.20
VM 4	విల్లివాకం - మద్రాసు సెంట్రల్ లోకల్ పాసింజరు	విల్లివాకం	పోక	07 47

2. నెం. AM-2 అరక్కోణం-మద్రాసు లోకల్ పాసింజరు మద్రాసుకు 15.48 గంటలకు రావలసినది, 25

గంటల పంచాంగం

విలంబనామ సం॥ పుష్య శు॥ పూర్ణిమ
1959 సం॥ జనవరి 24 శనివారం
సి॥ పూర్ణిమ రా 1-9 పూర్వము 11-55
కర్త్యం 19-34 ల 21-10 కు.
ఇం॥ ప్రథమ జనవరి 25 ఆదివారం
ఇం॥ ప్రథమ 24-0 పుష్యమి 11-30
కర్త్యం 24-1 ల రా 1-55 కు.

ఆంధ్రపత్రిక
ఒకరోజుకుని యొకరించిక
సకలసరి యుత్రియము తన మనంబున కగు రా
జొరుటకు నవి నీయుటనిని
నరాయణము నరసురదరు నపకములు కెల్లన్
(మహాభారతము)
విలంబనామ సం॥ పుష్య శు॥ పూర్ణిమ
శనివారం

వంశధార ప్రాజెక్టు

నిర్మాణస్థలంపై పిరిస్సా ప్రభుత్వంతో అంగీకారము కుదరకపోయినా వంశధారా ప్రాజెక్టు నిర్మాణాన్ని కొనసాగించడానికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించినట్లు నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావు

శ్రీకాకుళంజిల్లా నీటివనరుల మహాసభలో ప్రకటించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమం ఇంతవరకు ప్రారంభం కాకపోవడానికి నిర్మాణస్థలంపై ఆంధ్ర - పిరిస్సా ప్రభుత్వాలకు ఒప్పందం కుదరకపోవడమే కారణం. ఒకప్పుడు శ్రీకాకుళంజిల్లా ప్రజలలోనే ప్రాజెక్టుస్థలంపై తీవ్రమైన అభిప్రాయభేదాలు ఏర్పడినవి. ఈ అభిప్రాయభేదాలు తొలగి జిల్లాప్రజలమధ్య అంగీకారం కుదిరేసరికి పిరిస్సా ప్రభుత్వ వైఖరివల్ల కొన్ని కొత్త ప్రతిబంధకాలు ఏర్పడినవి. ఆంధ్ర, పిరిస్సా ప్రభుత్వాల ప్రతినిధుల మధ్య ఈ విషయమై సంప్రతింపులు జరిగినవి. గుడారివద్ద ప్రాజెక్టును నిర్మించడానికి పిరిస్సా ప్రభుత్వం కొన్ని షరతులపై అంగీకరించినట్లే కన్పించినది. కాని మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు వెల్లడించిన విషరాలను బట్టి గుడారివద్ద ప్రాజెక్టును నిర్మించడానికి పిరిస్సా ప్రభుత్వం ఇంకా అంగీకరించలేదని స్పష్టమౌతున్నది.

రాయలసీమ ప్రాంతానికి తుంగభద్ర ప్రాజెక్టు ఎంత అవసరమైనదో, ఎంత ముఖ్యమైనదో. శ్రీకాకుళం జిల్లాకు వంశధారా ప్రాజెక్టు అంత అవసరమైనది; అంత ముఖ్యమైనది. ఈ ప్రాజెక్టుకుగాను జిల్లాప్రజలు దాదాపు రెండు దశాబ్దాలుగా ఆందోళన చేస్తూనే వున్నారు. పిరిస్సాప్రభుత్వ సమ్మతికూడా అవసరమైనందున రాష్ట్రప్రభుత్వం, ప్రాజెక్టు నిర్మాణానికి నిశ్చయించి నప్పటికిని, ప్రాజెక్టుకు సంబంధించిన విచారణలన్నీ పూర్తి అయినప్పటికిని పని ప్రారంభించడానికి వీలుగాకుండా వున్నది. గుడారివద్ద ప్రాజెక్టు నిర్మాణానికి పిరిస్సా ప్రభుత్వంఅంగీకరింపకపోయినా, గొట్టివద్దనే డాము నిర్మాణాన్ని ప్రారంభించడానికిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించినదని శ్రీ నరసింగరావుగారు స్పష్టం చేశారు.

ప్రాజెక్టు నిర్మాణస్థలాన్ని మార్చడంవల్ల ప్రయోజనాలు కొంతవరకు పరిమితం అయినప్పటికీ, పిరిస్సా ప్రభుత్వం ఆమోదం లభించే వరకూ ప్రాజెక్టు నిర్మాణాన్ని వాయిదా వేయడం అంత వాంఛనీయం గాదు. కేంద్రప్రభుత్వం ఈ ప్రాజెక్టు విషయంలో కొంత ప్రత్యేకశ్రద్ధ తీసుకుని నిర్మాణస్థలం విషయంలో పిరిస్సాను ఒప్పించడానికి ప్రయత్నించవలసి యున్నది. నీటివనరుల నిర్మాణం విషయమై రెండు రాష్ట్రాల మధ్య అంగీకారం కుదరనప్పుడు కేంద్రప్రభుత్వం జోక్యం కలిగించుకొనక తప్పదు. గొట్టివద్ద డాము నిర్మాణానికి పూనుకొనే పూర్వం ఆంధ్రప్రభుత్వం పిరిస్సా ఆమోదాన్ని పొందడానికి కేంద్రప్రభుత్వం ద్వారా మరొక ప్రయత్నం చేయవచ్చును.

అన్వాస్త్రాలకంటే పెద్దసమస్య

జనాభా సమస్యపై హక్స్‌లీ అభిప్రాయం

కలకత్తా, జనవరి 22: ప్రపంచం ఈనాడు ఎదుర్కొంటున్న సమస్యలలోకల్లా మితిమీరిన జనాభా సమస్యయే చాలాక్లిష్టమైనదని ప్రఖ్యాత బ్రిటిష్ శాస్త్రవేత్త సర్ జూలియన్ హక్స్‌లీ డమ్ డమ్‌లో నేటిరాత్రి అన్నారు. జూలియన్ దంపతులు లండన్‌నుంచి నేటిరాత్రి ఇక్కడికి వచ్చారు. అణ్వస్త్రాల సమస్యకంటే కూడా మితిమీరిన జనాభా సమస్య పెద్దదనీ ఆయన పేర్కొన్నారు. ఇంకా ఇట్లా చెప్పారు. "జనాభాను అదుపులో పెట్టే పద్ధతికి భారతప్రభుత్వం అధికారికంగా సుముఖంగా ఉన్నందుకు సంతోషం. వాస్తవానికి భారతదేశమూ, జపానూ మాత్రమే జనాభా సమస్యను అధికారికంగా పరిశీలకు తీసుకున్న దేశాలు. ఈ సమస్యను పరిష్కరించడానికి భారతప్రభుత్వం చేసిన యేర్పాటు సంతృప్తికరంగా ఉన్నవి. 1958 లో ప్రపంచ జనాభా 4 కోట్ల 70 లక్షలు పెరిగింది. అంటే పాశ్చాత్యదేశాలలో చాలా దేశాలలో జనాభా అంత జనాభా ఎక్కువ అయిందన్నమాట. ఈ యేడు అయిదుకోట్ల దాకా ప్రపంచ జనాభా పెరిగి ఉండవచ్చు.

మూడంటల ఒక వంతుకు ఆహారంలేదు

"ఈనాడు ప్రపంచ జనాభాలో మూడింట రెండువంతులకు మాత్రమే పూర్తిగా ఆహారం దొరుకుతోంది. మొత్తం జనాభా అంతటికీ పరిపాయే ఆహారం సమకూర్చడం కష్టం. పాలకు 470 లక్షల టన్నుల ప్రపంచ జనాభా పెరిగిపోతూంటే అందరికీ పరిపాయే ఆహారం సమకూర్చడం ఇంకా కష్టం అవుతుంది."

"అణ్వస్త్రాల ప్రయోగాలను వెంటనే నిలిపివెయ్యాలి."

బ్రిటన్ ఒక్కటే అణ్వస్త్రాల ప్రయోగాలను నిలిపివేసే పద్ధతి మీకు ఇష్టమా అని అడుగగా "సాధ్యమైతే తన నిజాయితీని నిరూపించడానికి బ్రిటన్ అలా చేస్తే బాగుంటుందని" సర్ జూలియన్ చెప్పారు.

అణ్వస్త్రాల ప్రయోగాల పందర్భంలో భారతప్రభుత్వ వైఖరిని సర్ జూలియన్ ప్రశంసించి "కొన్ని దేశాలు తమ చేతులలో అణ్వస్త్రాలను పెటుకుని ఇతర దేశాలలో వేటికో అదికేవుండా ఉంటే బాగుంటుందని అనుకోడం చాలా అసహ్యంగా ఉన్నది" అని అన్నారు.

అమెరికాతో రష్యా వాణిజ్యం

వికోయాన్ వైఖరిపై డిల్లాన్ వ్యాఖ్య

వాషింగ్టన్, జనవరి 22: సోవియెట్ ఉపప్రధాని శ్రీ మికోయాన్ "తన పరతులపై తప్ప" ఇకపిదంగానూ అమెరికాతో వాణిజ్యం పెంపొందించుకొనగోరలేదని అమెరికా విదేశాంగ శాఖలో ఆర్థిక వ్యవహారాల విభాగం ఉపకార్యదర్శి శ్రీ సి. డగ్లస్ డిలాన్ నేడు చెప్పారు.

సోవియెట్ యూనియన్‌కు వాణిజ్యం విషయంలో ఇతర దేశాలతో సమానమైన హక్కులను కల్పించడానికి అమెరికా సంకల్పించినదని ఇటీవల శ్రీ మికోయాన్ విలేకరులతో అన్నారు. ఇందుకు పోస్టులను ఆమోదించవలసి ఉన్నదని ఆయన అన్నారు. ఈ విషయమై తన వైఖరిని వివరించడానికి ఆయన ఇచ్చిన విందులో ఆయన ఇట్లా అన్నారు. "వాణిజ్యం పెంపొందించడానికి రష్యా చేయగలిగిన కొన్ని పనులు సూచించాను. కాని శ్రీ మికోయాన్ ఏలాంటి ఆసక్తి చూపలేదు. ఇది కాస్త ఆశాభంగం కలిగించినది.

"రష్యా పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన అన్నిరకాల పరికరాలను స్వయంగా తయారు చేయడానికి కృషి చేస్తున్నది" అని శ్రీ డిల్లాన్ అన్నారు.

మూడేళ్లల్లో సహకార సేద్యం

(1 వ పేజీ తరువాయి)

త్వరగా ఆరవ తరగతి పాఠ్యగ్రంథాల ప్రచురణను జాతీయము చేయదలచుకొన్నది. క్రమక్రమముగా సెకండరీ పాఠశాలల పాఠ్యగ్రంథాల ప్రచురణను జాతీయము చేయబోతున్నది. జాతీయము చేసిన ఈ పాఠ్యగ్రంథాల అమ్మకమును వ్యక్తిగత ఏజన్సీలకు యివ్వటము వలన చీటీ బజారు వ్యాపారం జరిగే ప్రమాదంవుంది. అందువలన వీటి విక్రయాన్ని సహకార సంఘములకే దానివలన సహకారసంఘములు లాభము పొందటమే కాకుండా ప్రభుత్వానికి ఒక కోటి రూపాయలు ఆదాయముకూడా లభిస్తుంది. పశాలములో పరసమైన ధరలకు విద్యార్థులందరకు పాఠ్యగ్రంథములు అందుతాయి.

సహకార, సమష్టి వ్యవసాయాల తీడా

తరువాతి పారిమెంటు సభ్యుడు శ్రీ మొపలికంటి తిరుమలరావు సహకార సంఘములు బాధ్యతతోను, తెలివితేటలతోను నిర్వహించబడాలని అన్నారు. భువనేశ్వరానికు కోపరేటివు కామన్‌వెల్తు లక్ష్యము. భూమి గరిష్ఠ పరిమితి సందర్భంలో వివాదములు వున్నప్పటికీ భూస్వామ్య సంస్కరణాలు జరిగాలనే విషయంలో ఏకాభిప్రాయమేవున్నదనీ, దేశాభ్యుదయానికి సహకార పరపతిసంఘాలు, సహకార సర్వీసు సంఘములు, సహకార వ్యవసాయ సంఘములు తోడ్పడుతాయనీ, సహకార వ్యవసాయ విధానమునకూ తేడాలున్నాయనీ అన్నారు. రైతులకు భూమిపై కొంత హెచ్చు. దానిని పదలాలంటే కష్టసాధ్యమైన విషయము. రహ్యాలంటే దేశాలలో హింసా, రక్తపాతములద్వారా సమష్టి వ్యవసాయ క్షేత్రములు వచ్చినాయి. కాని అవి విజయవంతము కాలేకపోయాయి. సహకార వ్యవసాయ విధానము వేరు. యిందులో రైతులు తమ హక్కులు పోగొట్టుకోకుండా బిచ్చికముగా పాలాంటారు. యిది మన దేశానికి ఎంతైనా తగివున్నది. అని శ్రీ తిరుమలరావు అన్నారు.

అధ్యక్షుడు ఈ సొసైటీ పాగించిన కృషిని మెచ్చుకొన్నారు. మన రాష్ట్రములోద్వారలో సేసాపింపబడేసహకార ఎరువుల ఫ్యాక్టరీని నిర్మాణము నకు రైతులు తోడ్పడాలని కోరారు.

సొసైటీ అధ్యక్షుడు శ్రీ తిరుపతిరావు వందనసమర్పణతో సభ ముగిసింది.

వైద్య కళాశాల విద్యార్థులకు హితోపదేశం

మంత్రి తిరువూరు నిన్న శ్రీ రంగరాయ స్మారక వైద్య కళాశాలను సందర్శించారు. కళాశాల డైరెక్టరు డాక్టరు యం. వి. కృష్ణారావు మంత్రులకు స్వాగతము చెప్పి, కళాశాలలోని వివిధ శాఖలను చూపెట్టారు. పిమ్మట సభ జరిగింది. డాక్టరు కృష్ణారావు ఈ కళాశాలకు కేంద్రప్రభుత్వము గానీ రాష్ట్ర ప్రభుత్వము గానీ, యూనివర్సిటీ గ్రాంటు కమిటీగాని గ్రాంటులేమీ ఇవ్వలేదనీ విశ్వవిద్యాలయపు ప్రోత్సాహములుకూడా అయిన మంత్రి పట్టాభి రామారావు యోచించి గ్రాంటులు వచ్చేటట్లు చూడాలని కోరారు.

విద్యామంత్రి ఈ కళాశాలలో విద్యార్థులు దీనికి ఒక ప్రత్యేక విశిష్టతను తీసుకు రావాలన్నారు. మార్కులు సంపాదించడమే ప్రధాన యోగ్యతగా పరిగణించడమే అంతే మంచిది కాదేమోననీ, తిక్కన మార్కులు వచ్చినవారు కూడా ఎక్కువ పౌర్ణమితో వైద్యవృత్తిని కొనసాగించిన పందర్భాలున్నవనీ, వీటి ఏకైకమైనప్పటికీ వైద్యవృత్తిని కొనసాగించేటప్పుడు ధర్మార్థనపే ప్రధానతత్త్వముగా పెట్టుకోక, కొంగుణ్యము, మానవత్వము చూపాలనీ, పేదలు వైద్యసదుపాయాలు పొందుగా లేకుండావున్న గ్రామీణులకు సేవచేయుటము ఒక లక్ష్యముగా పెట్టుకోవాలని ఆయన అన్నారు.

పరిశోధన ముఖ్యం

శ్రీ వెంకటరావు విద్యార్థులు తమ కాలాన్ని ఎక్కువగా పరిశోధనకే వినియోగించి ఈ కళాశాలకు కీర్తి తీసుకు రావాలన్నారు. అల్లోపతి వైద్యము చాలా ఖర్చు వచ్చు పనులలో కూడుకున్నది. సామాన్యజనము, పేదలు ఈ చికిత్సను పొందలేక రోగముతో సమిలిపోవుచున్నారు. ప్రభుత్వము కూడా అలోపతివైద్యమునకయ్యే వివరీతమైన వ్యయాన్ని భరించదలేదిస్థితిలో వుంది. దేశము ఈ పాటికి మూడా ఆయుర్వేద వైద్యాన్ని అభివృద్ధిపరించటానికి కారణము అల్లోపతివైద్యము అందుబాటులో వుండకపోవటమే. మీరు పరిశోధనచేసి, మూలికా వ్యవసాయానికి సహితము కాలాభివృద్ధి కొన్నిమార్గములను కనుగొనాలి. మీ కళాశాలను ఉపయోగించేందుకు హెడ్ క్వార్టర్స్ హాస్పిటలును విస్తరించేసున్నాము. ఇందుకు హాస్పిటలును ఆనుకొనియున్న 8½ ఎకరములు భూమిని ప్రభుత్వము స్వాధీనము చేసుకొంటున్నది" అని శ్రీ వెంకటరావు అన్నారు.

ప్రధానాధ్యాపకుడు డాక్టర్ బి. నారాయణ ధన్యవాదాలర్పించారు.

చీరాల నూలు మిల్లు

మదరాసు, జనవరి 23: చీరాల సహకార నూలుమిల్లులో పెన్సు ఇవ్వాలని భారతప్రభుత్వం నిర్ణయించింది. అందువల మిల్లు పూర్వపరి అవసరమైన యేర్పాటులు జరుగుతున్నాయి.

ఆరుగంటల్లో ప్రపంచనాశనం

(1 వ పేజీ తరువాయి)

లంటే, ఈ ప్రళయ క్రిములను ఒక్కసారుతూచి ప్రయోగిస్తే సరిపోతుందిట; ఇక్కడ దీనికి ఉదాహరణ అప్పానికి పోలికవుంది. అయితే ఈ రెండింటి మధ్య ఈ పోలిక ఇక్కడితోనే ఆగుతుంది; ఆ తర్వాత దీని తీరే వేరు. ఈ క్రిములను సృష్టించడానికి ఆఆప్పాలకైనా నిధి ఖర్చు కాలేదు. డబ్బులేదని ఏదేశము.జంక్ నక్కరలేనిస్థితి దీనితో ఏర్పడుతోంది. పరమ చౌకైన ఆయుధం ఇది. దీన్ని తయారుచేసి, ఇతర దేశాలను, ప్రతి చిన్న దేశము రుడిపించడానికి వీలు వుంది.

"అయితే ఈ వార్తలో కొత్తి ఏమీ లేదు. ప్రపంచంలో రష్యా,అమెరికా, ఫ్రాన్సు మొదలైన దేశాలన్నీ, ఇటువంటి క్రిమిసృష్టికి ప్రయత్నాలు చేస్తూ నేవున్నాయి దాన్ని ఒకరి లాభింకోపం మేము ఇప్పుడు బయట పెట్టడంలేదు. అందరశ్రేయస్సున్ని, బ్రతుకును ఆపించి బయట పడుతున్నాము. విజ్ఞాన శాస్త్రం మానవ ఎరుగింది జ్ఞానాన్ని మించి పోతోంది. ప్రపంచంలో ఆసద్వినియోగాన్ని, అవసరప్రవృత్తిని అదుపులో పెడుతున్న శాస్త్రాన్ని, ఇప్పుడు అదుపులో పెట్టవలసిన పరిస్థితి ఏర్పడిపోయింది.

"ఈ ప్రళయ క్రిమినిగూర్చిన వార్త నిజంగా ఘోరమైంది. భయంకరమైంది వరకు సంక్షోభ వారణంగా వుంది."

అమెరికా రష్యాలలోకూడా పరిశోధన

ఈ సందర్భంలో ఈ పత్రిక మరికొన్ని విషయాలను గూడా బయట పెట్టింది. బ్రిటిష్ శాస్త్రజ్ఞులు ఈ ప్రళయ క్రిమిని సృష్టించడమే గాక, 40 రకాల ఇతరరకాల మృత్యు క్రిములను తయారు చెయ్యడంలో నిమగ్నులై వున్నారని, ప్లేగుక్రిములను, పక్షవాతం క్రిములనుకూడా తయారు చేస్తున్నారని, ఇవిగాక వాడి సంభ్రాంతి వాయువులను, కలరా, టైఫాయిడ్ పుట్టుకలను కూడా పెద్ద ఎత్తున సృష్టిస్తున్నారని ఈ పత్రిక వ్రాస్తోంది. ఈరకమైన పరిశోధనలే అమెరికా, రష్యా, కెనడా మొదలైన దేశాలలోను, ఇంకా బిరాబిలాని బహుదేశాలల్లోను పొరుగున్నట్టుగూడా వెల్లడిచేసాంది.

బ్రిటిష్ వైద్య సంఘం ప్రకటన

ఇప్పుడుతయారైన ఈ ప్రళయక్రిమిని గురించి బ్రిటిషు మెడికల్ అసోసియేషన్ అధికారులు ఇలా అంటున్నారు: ఈ క్రిమి ఒక పటున సాధ్యం కాదు భూమినుంచి దీన్నిరకయారుచేయవచ్చు. అయితే దీన్ని ప్రయోగించాలంటే నీళ్ళలో కృత్రిమ పద్ధతిని అనుసరించి ప్రయోగించాలి. (అంటే పెద ఎత్తు యుద్ధాలలో ప్రయోగించాలంటేనన్న మాట) అందుకు పెద ఎత్తున ఈ ప్రళయ క్రిములను ఉత్పత్తి చెయ్యవలసి వుంటుంది. అప్పుడు గాని, ఒక దేశంలో అన్ని జలాశయాలను, దీనిచేత దూషితం చెయ్యడం అంటూ సాగిరారు.

"అదిగాక ఇప్పుడు ఈ క్రిమివున్న స్వరూప స్థితినిబట్టి, ఇది 100 కి 16 మందిలు 80 మంది దాకొనే జాతాన్ని దంపగలతుంది. ఇంతకంటే తీవ్రకారి అయిన క్రిమిని సృష్టించే తప్ప, దీని ఉపయోగం అంతిగా వుండదు. ఈలోపలే దీన్ని మాతిమార్చే టీకాలు తయారు కావచ్చు."

ఒక బ్రిటిష్ శాస్త్రవేత్త దీన్ని గూర్చి ఇట్లా అన్నారు: పత్తిగుణాన్ని బాగా పెంచి, జీవజాతాన్ని నాశనం చేసే విషాలలోకల్లా ఇది మేటిగా కన్పిస్తోంది. ఇందులో ఇంకో విశేషం వుంది. ఈ ప్రళయ క్రిమిగాలిలేని, నివాత దేశాలలో పుట్టి పెరుగుతుంది. అందువల్ల పరిగ్రహ తయారుగాని డబ్బా ఆహారాలలో ఇది పుట్టవచ్చు. పెరగవచ్చు. ఈ క్రిమిజాతిని సృష్టించడం చాలా తేలిక; అయితే, అదనులో తెలుసుకుంటే, దినిపల వచ్చే జాడ్యాలను అరికట్టడం గూడా పెద్దకష్టం ఏమీకాదు.

మాక్మిలన్ స్పష్టీకరణ

(1 వ పేజీ తరువాయి

సులభంగా అర్థమయ్యే ఇంకా స్వేచ్ఛా సమాజవ్యవస్థలు కమ్యూనిస్టుదేశాలతో పూర్తిపోటీపడ్డువనీ, యుద్ధంలో మాదిరి కాక, ఈ కృషిలో ప్రాక్ పశ్చిమాలు పాటిపడి గెలుపు సహాయంచేసే అవకాశాలు పుష్కలంగా ఉన్నవనీ శ్రీ మాక్మిలన్ చెప్పారు. వ్యక్తులందరికీ ఇప్పటికంటే ఎక్కువ స్వేచ్ఛ, స్వారస్యత్వం కలుగుతుందనీ కలిగితే చిరకాలే స్వేచ్ఛా ప్రపంచమే నిలుస్తుందన్నారు.

పశ్చిమ యూరప్ మూడిగానే యుద్ధంలో రష్యా మాదా శాలా చెప్పితిన్నది. ఇటీవలే రష్యా సాధించిన అభ్యున్నతి ముఖ్యంగా, పైన్సు, సాంకేతిక రంగాలలో అభ్యున్నతి ప్రశంసనీయమని శ్రీ మాక్మిలన్ చెప్పారు. సోవియెట్ రష్యా మాటమీ దేశాలు సాధించిన ఈ గత్యంతరాలను అభివృద్ధి చెందవలసిన దేశాలకు ఇకముందు అందజేసి అక్కడి ప్రజల స్థితిగతులను బాగు చేస్తారని ఆశిస్తున్నామన్నారు. సహాయం అంటే ఆర్థిక సహాయం పేరులో రాజకీయ అభిప్రాయాలు కొనడానికి నిజంగా దేశంలో స్థితిగతులను బాగుచేయడానికే సహాయమని తన ఉద్దేశమని శ్రీ మాక్మిలన్ వివరించారు.

జంటనగరాలలో నేరాల తగ్గుదల

పోలీసు అధికారి ప్రకటన

హైదరాబాదు, జనవరి 22: హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలో నేరాల సంఖ్య తగ్గిందనీ, ఇందుకు పోలీసుశాఖ తీసుకున్న నిశ్శబ్ద కార్యక్రమే కారణమనీ నగర నేర పరిశోధన విభాగం పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీ ఎం. ఎస్. వేణుగోపాలరావు ఈ వేళ పత్రికా విలేకరులకు తెల్పారు.

శ్రీ వేణుగోపాలరావు జంటనగరాలలో జరిగిన నేరాలను పరిశీలిస్తూ దిగువ వివరాలు తెల్పారు: "1957 సంవత్సరంలో హత్య, తోపిడి, దొంగతనాలు మొదలైన నేరాల సంఖ్య 8141 కాగా 1958 సంవత్సరంలో ఈ సంఖ్య 27,18 కు తగ్గింది. పరిశోధనలో బయట పడిన నేరాల శాతం 19 నుంచి 25 కు పెరిగింది. దొంగిలింపబడిన ఆస్తి కూడా ఎక్కువగానే పట్టుబడింది. 1956 సంవత్సరాంతంలో ఏర్పడిన అధిరపరిస్థితులలో నేరాల సంఖ్య పెచ్చుమీరింది. ఆ సంఖ్య మరుసటి సంవత్సరంలో కూడా తగ్గకుండా అధికంగా నే ఉన్నది."

"సైకళ్ళ దొంగతనాలు మాత్రం ఇంకా హెచ్చుగా నేజరుగుతున్నాయి. ఈ నేరాలను బయటకు తేలటంలో సంతృప్తికర మైనఫలితాలు లభించలేదు. ఈ సమస్యను పరిశీలించేందుకు ఇటీవల ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చెయటం జరిగింది. 1958 సంవత్సరంలో జరగ పోలీసుశాఖ అధ్వర్యాన బాల నేరస్థుల విభాగం ఏర్పాటయింది. ఈ విభాగానికి చెందిన ఉద్యోగులు బాల నేరస్థుల ఆరక, మానసిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, వారు చేసిన తప్పిదాలను సవివరంగా పరిశీలించారు."

మాలిప్రాంత రాజ్యాల సమాఖ్యకోసం కృషి

సెనెగల్ రాజ్యాంగసభ తీర్మానం

డాకర్, జనవరి 22: 'సెనెగల్' దేశపు రాజ్యాంగసభ పశ్చిమ ఆఫ్రికాలోని 'మాలి' ప్రాంత రాజ్యాల సమాఖ్య (సెనెగల్, దహోమే, ఫ్రెంచి సుడాన్, ఎగువ వోల్టా రాజ్యాలు) ఏర్పాటుకు అనుకూలంగా తీర్మానించింది. గతరాత్రి సుడాన్ పార్లమెంటు కూడా ఇలాగే తీర్మానించింది. ఈ సమాఖ్యకు పదు పార్లమెంటరీ పద్ధతిలో ప్రఖ్యాతి నొందిన 'మాలి' రాజ్యం అని పేరుపెడ్తారు. మిగతా రాజ్యాలు ఈ ప్రతిపాదనను ఆమోదించవలసి ఉన్నది.

షేక్ అబ్దుల్లా

విజ్ఞప్తి నిరాకరణ

జమ్మూ, జనవరి 22: కాశ్మీర్ పట్టణములో ప్రధాని బక్షీ మహమ్మద్ అబ్దుల్లా తన పిలుపుయోగం గురించిన విచారణను స్పెషల్ మాజిస్ట్రేట్ శ్రీ ఎస్. కె. పాల్ న్యాయస్థానంనుంచి మరొక న్యాయస్థానానికి మార్పుచేయమని కోరుతూ పెట్టుకొన్న దరఖాస్తును జమ్మూ కాశ్మీర్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ మూర్తిజా అలీ నేడు తోసివుచ్చారు.

స్పెషల్ మాజిస్ట్రేట్ న్యాయస్థానంలో తనకు న్యాయం జరుగదని ఆందోళన చెందడానికి దరఖాస్తుదారు (షేక్ అబులా) తగు కారణాలు చూపలేకపోయారని న్యాయమూర్తి అన్నారు.

పాలూరూర్ లోని శ్రీనివాసస్వామి

ఆలయంలో 27 వ తేదీ సాయంత్రం గం 6-15 లకు తిరువిళిందూర్ వాస్తవ్యుడు శ్రీ కె. ఎ. గణేశపిళ్ళై సంగీత కచేరీ చేస్తారు. కార్యక్రమంలో అష్టావధానం నిర్వహిస్తారు. కార్యక్రమానికి శ్రీ ముడికొండన్ వెంకటాచార్యులు అధ్యక్షత వహిస్తారు.

ఉభయపక్షాలలోనూ సంధేహాలను నివారించే కృషి ఇంకా బాగా జరగాలన్నారు. ఆ కృషి జరిగి ఒకరినియా పై ఇంకొకరికి అపనమ్మకంపై దాలగేదాకా జీవకణ కార్యకలాపాలను పడలించరాదన్నారు. పశ్చిమ యూరప్ మాత్రమే కాక ప్రపంచం అంతటినీ దృష్టిలో పెట్టుకొని పరస్పర సహకారంతో ప్రపంచ వాణిజ్యం పెంపొందించాలన్నారు.

ఆసియా ఆఫ్రికాలలో అభివృద్ధి చెందవలసిన దేశాలు పెద్దసవాలాలా తయారయినవనీ ఈ సమస్యను పరిష్కరించడంలో తన పాత్రను నిర్వహించాలని బ్రిటన్ సంకల్పమంటూ బ్రిటిషువారు పెట్టుబడి కావాలని కోరేదేశం అట్లా కోరడానికి గల హక్కులూ తాని వినియోగం సంగతికి ఆలోచించడం అవసరమన్నారు.

ప్రపంచంలోని విదేశీ కార్యాలయాలన్నింటిలోనూ అనవసర ద్వేష ప్రచారం మమ్మరంగా జరుగుతోందంటూ, ఈ ప్రపంచమంటే సమ్మతం లేకుండాపోయే భయమున్న తప్పకు ఉన్నదని శ్రీ మాక్మిలన్ అన్నారు. విశ్వశాంతి అంతిమ విజయం సత్యానిదేనని సమ్మతిస్తున్నామని చెప్పారు.

పశ్చిమాసియా సంగతిని ప్రస్తావించి పరస్పర గౌరవం, ఉభయులూ ఆర్థిక ప్రయోజనాలు కలిగేపద్ధతిలో ఆదరణ పాత్రమైన సంబంధాలను పెంపొందించడానికి యత్నిస్తున్నామని శ్రీ మాక్మిలన్ వివరించారు.

గ్రామాల అభ్యున్నతికి ఉన్నతవిద్య ఉపయోగపడాలి

ఆచార్య రాల్ఫ్‌బర్డీ

సమాజం బాగుపడాలని అంటున్నారు. ఏమి బాగుపడాలని అడిగితే అరికరంగా బాగుపడాలంటారు. రాజకీయంగా బాగుపడాలంటారు. ఇది రెండూ అవసరమని అంగీకరించితే జాంఘికంగానూ, సాంస్కృతికంగానూ అదే విజ్ఞానికంగా సమాజం బాగుపడడం కూడా అవసరమేనని తేలుతుంది. మరి సమాజంలో అధికభాగం వ్యవసాయదారులు అయినా, చిన్న చిన్న సమాజాలలో, గ్రామాలలో జీవితం బాగుపడాలంటే గ్రామాలలోకూడా వాణిజ్యం, వృత్తులూ, పరిశ్రమలు వంటివి కూడా పెంపొందాలి. వీటన్నింటికంటే కళలూ, విద్యాభివృద్ధి ముఖ్యం. గ్రామాలలోని ప్రజల కోరికలన్నీ నెరవేరే అవకాశాలను గ్రామాలలో చూపించాలి. గ్రామాలలోని ప్రజలకు ప్రాథమిక అవసరాలు- అత్యవసరాలు, జీవితావసరాలు సమకూరే అవకాశాలు రూపొందించాలి. లేకపోతే గ్రామాలలోని ప్రజల జీవితం నిష్ప్రయోజకంగా తయారవుతుంది.

తమ తమ గ్రామాలకు దూరదూరంగా ఉన్న కళాశాలల్లో యువకులు ఉన్నతవిద్య నేర్చుకుని శిక్షణపొందుతారు వారిని పోషించి పెద్దవారినిచేసి, జీవితంలోకి పంపించిన గ్రామాలకు ఆయా యువకులు తమకు అలవడిన విజ్ఞానాన్ని, "ఉద్దీపనాన్ని" తీసుకు వెళ్ళేట్టు చెయ్యాలి. ప్రస్తుతం జరుగుతున్నట్టు వారు పొందిన ప్రత్యేక శిక్షణనూ, నేర్చుకున్న విజ్ఞానాన్నీ పెద్ద పెద్ద నగరాలలో వృత్తులు-ఉద్యోగాలు చేయడం ద్వారా తమస్వార్థాలనూ, ఆర్థిక ప్రయోజనాలనూ సాధించడానికి యువకులు వినియోగించకుండా, గ్రామాలలోని ప్రజల నిత్యగతులను బాగుచెయ్యడానికి వినియోగించేట్టు చెయ్యాలి.

ప్రాంతీయతకు ప్రాముఖ్యం

ప్రపంచమంతటి దృష్టితోచూచినప్పుడు ఒక దేశంకాక-ఒక జాతికాక ఒక ప్రాంతం ప్రాతిపదిక అవుతుంది. సాంస్కృతిక జాతీయతను, రాజకీయ జాతీయతిగా చేయడం భ్రమిసున్నారు. ఈనాడు జాతి-ప్రభుత్వం అనేవి ఆయా దేశాలలోని ప్రాంతీయసంస్కృతులు కృత్రిమ సమ్మేళన రూపాలుగా ఉంటున్నవి. ఆ యా ప్రాంతాలలో రూపొందిన రూపొందుతున్న కవిత, సంగీతం, నృత్యం, ఆయాప్రాంతాలలోని పండుగలూ, ఉత్సవాలూ, దేవభాషలూ, ఆలంకరణలూ, శిల్పమూ, మేధాకవంటి వాటన్నింటినీ సమగ్రంగా వికసింపచెయ్యాలి. సాంస్కృతిక ప్రమాణాలూ-సంస్కృతిని ప్రమాణీకరించే పద్ధతి-జాతి అంతటికీ ఒకేఒక సంస్కృతిని రూపొందించే కృషివల్ల ప్రాంతీయతకలేలూ,సంస్కృతీ వాడిపోతున్నవి.

ప్రపంచ మానవత

మానవాళి అంటే ప్రపంచంలోని మానవులందరూ కదా! ఆయాప్రాంతాలలోని సమాజ వ్యవస్థలలో ఆయా వ్యక్తులు ఉంటున్నారు. ఏదో ఒక దేశంలో-ఒక జాతిలో మాత్రమే పెరుగుదల అనేపద్ధతి పూర్తిగాపోయి, జాతి-ప్రభుత్వం అనే వాటికంటే మానవాళి ప్రధానమని ప్రజలందరూ గ్రహించగలిగితే తప్ప నిజమైన సాంఘిక పురోగతి సాధ్యమనేది ఎన్నటికీ జరుగనే జరుగదు.

వ్యక్తి దేశభక్తికి తన ప్రాంతంకంటే జాతి-ప్రభుత్వం ముఖ్యం అని భావించటం లక్షణంకాదు—మానవజాతి అంతా ప్రధానమని భావించడం భక్తి అవుతుంది. ప్రభుత్వానికీ-జాతికీ కాక ప్రపంచ శ్రేయస్సుకూ, తన ప్రాంతంలోని ప్రజల శ్రేయస్సుకూ, తన కుటుంబం శ్రేయస్సుకూ వ్యక్తి అధిక ప్రాముఖ్యం ఇవ్వాలి.

ఒక ప్రత్యేక ప్రాంతానికి మరికా ప్రపంచానికీ ముఖ్య ఆధారోధాలుగా ఉంటున్న సాంఘిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థలూ, సంస్థలూ కృత్రిమమైనవే. ఒక దేశపు ఆయా ప్రాంతాలూ, ఇంకొక దేశపు ప్రపంచమూ ఇంకా స్వేచ్ఛగా, సమగ్రంగా వికసించి పరిపుష్టి పొందడానికి మాత్రమే ఈ వ్యవస్థలూ, సంస్థలూ వినియోగపడాలి అట్లాకాక మాయాలు పద్ధతులో ప్రపంచం సమగ్రంగా అభివృద్ధి చెందడానికి ఇవి అవరోధాలుగా తయారయితే, ఆ మేరకు వాటిని తొలగించి వేయవలసినదే.

రాజకీయ స్వాతంత్ర్యం

ప్రపంచంలో మానవత సమగ్రంగా వికసించేవరకు కృషిలో వివిధ దేశాధ్యక్షులు కృషి, విద్యాసంస్థల పురోగతి వ్యక్తీకరణ, ముఖ్యమే. అయితే



తాడేపల్లిగూడెం తాలూకా పిప్పర గ్రామంలో పంచాయతీ యేర్పాటుచేసిన "సింహాద్రి పశువుల మార్కెట్టుకు ఇటీవల ప్రారంభోత్సవం జరిగినది. చిత్రంలో కాపవస్థ్యులు జవ్వాది లక్ష్మయ్యబాయుడు, తుమ్మలపల్లి సోదరులు—తాడేపల్లిగూడెం పురపాలక సంఘ ప్రెసిడెంట్ ఆఫీసరు శ్రీ సి. వాసుదేవరావు ప్రభృతులు వున్నారు.



మూసీ పేరుకు మూడు మైళ్ళదూరానవున్న పండితి విల్లూరు గ్రామ ప్రజలు కేరించిన ధనంతో ఏర్పరచబడ్డ సురక్షిత నీటి పరిధులు పథకానికి జిల్లా కలెక్టరు శ్రీ కె. యస్. ప్రకాశం వు ఇటీవల శంకుస్థాపన చేశారు. యిందులో పంచాయతీ అధ్యక్షులు శ్రీ యిందుమూరి సత్యనారాయణరాజు, శ్రీ చిలుకూరి వరకీంహమూర్తి; శ్రీ పెక్కంటి సత్యనారాయణ ఉన్నారు.

పశ్చిమ గోదావరిజిల్లా ఎయిడెడ్ పాఠశాలలు ప్రభుత్వాధీనం

ఏలూరులో విద్యామంత్రి ప్రకటన

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, జనవరి 21: రాబోయే మార్చినుంచీ, పశ్చిమ గోదావరి జిల్లాలోని ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలన్నింటినీ ప్రభుత్వమే, స్వాధీనం చేసికొని, నిర్వహించనున్నదని, విద్యాశాఖ మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు ఈ రోజున శ్రీ పాండురంగ ప్రాథమిక పాఠశాలలో జరిగిన సభలో ప్రకటించారు.

సభకు శ్రీ మువ్వపూడి హరిశ్చంద్ర ప్రసాద్ (కాపవస్థ్యుడు) అధ్యక్షత వహించారు. ప్రముఖులు అబ్బూరి భాషా సేదు, వీరమాదనేని వేంకటనారాయణ, రామరాజు వెంకట్రావు మున్నగువారు సభకు విజ్ఞప్తి చేశారు.

ప్రారంభంలో పాఠశాల నిర్వహక సమితివారు మంత్రికి స్వాగతం చెప్పారు. మూల్పూరు రంగయ్య చిత్రపటాన్ని ఆవిష్కరించబడినది. మద్రాసు రాష్ట్రంలోని సుందరం మోటార్సు కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ టి. ఎస్. సంతానం అధ్యక్షత వహించారు. సిండికేట్ తరుపున శ్రీ కోళ్ళ సీతారామయ్య స్వాగతం చెబుతూ ఆంధ్ర ప్రభుత్వ కోడు రవాణాను జాతీయం చేయబూనటాన్ని తీవ్రంగా విమర్శించారు.

శ్రీ పళ్లంరాజు మోటారు ట్రాన్సు పోర్టుయజమానులకు రవాణాని స్థగిస్తున్న పరిశ్రమ అనీ, ఈ పరిశ్రమదారులు సమర్థనుగా, ప్రజోపయోగకరంగా దీనిని నిర్వహించాలనీ అన్నారు. ఆంధ్రలో ఈ పరిశ్రమ లాభదాయకంగా లేదనీ లాభదాయకం కావాలంటే ఈ పరిశ్రమలోనివారు కాపాలంటే ఈ పరిశ్రమలోనివారు హైదరాబాదులోనో, విజయవాడలోనో ఒక మోటారు ఫ్యాక్టరీని పాపించుకోవాలనీ కూడా అన్నారు అన్నారు.

ఈ పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ దంటు భాస్కరరావు, శ్రీ టి. వి. కె. రావు, శ్రీ దాసు పంతులు మొదలైనవారు సిండికేటువారి వ్యాపార దక్షతను ప్రశంసించారు. విశాఖజిల్లా బస్సు యజమానులు సిండికేటుకు ఒక రజతపాత్రను బహూకరించారు.

అధ్యక్షుడు మోటారు రవాణా నిర్వాహకులు ప్రజలనుంచి ఆర్జించే సొమ్మానికి ప్రతిఫలంగా ప్రజలను దక్కటి ప్రయాణ సౌకర్యాలతో సుఖపెటాలన్నారు.

పరిశ్రమలపై ప్రభుత్వ అధ్యయనం

శ్రీ పళ్లంరాజు విమర్శ

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, జనవరి 23: ప్రభుత్వ యాజమాన్యంలోని పరిశ్రమలు, సమర్థులైన నిర్వాహకులు లేక, ఆర్థిక స్థితిలో వున్నాయనీ, కనుక వ్యక్తులు నిర్వహించే పరిశ్రమలను జాతీయం చేసి వాటికి హానిచేయటం మంచిది కాదనీ తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడూ, కాపవస్థ్యుడూ అయిన శ్రీ మల్లిపూడి పళ్లంరాజు అన్నారు.

ఈజిలాలో బస్సులు నడిపే శ్రీ పట్టాభిరాము కమర్షియల్ సిండికేట్ పదవ వార్షికోత్సవం పోనుపారంలో జరిగింది. మద్రాసు రాష్ట్రంలోని సుందరం మోటార్సు కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ టి. ఎస్. సంతానం అధ్యక్షత వహించారు. సిండికేట్ తరుపున శ్రీ కోళ్ళ సీతారామయ్య స్వాగతం చెబుతూ ఆంధ్ర ప్రభుత్వ కోడు రవాణాను జాతీయం చేయబూనటాన్ని తీవ్రంగా విమర్శించారు.

రాజస్థాన్ జాగీర్దార్లకు ఎక్కువ పరిహారం

నెహ్రూ సిఫార్సులు అమలుకు సవరణ బిల్లు

జయపూర్, జనవరి 22: భూస్వాముల సంఘానికీ, రాజస్థాన్ ప్రభుత్వానికీ జరిగిన తగాదా పరిష్కారానికి ప్రధాని శ్రీ నెహ్రూ చేసిన సిఫార్సులను అమలు జరపడానికి వీలుగా రాజస్థాన్ భూమి సంస్కరణల-జాగీర్ల రద్దుకు సవరణబిల్లును బడ్జెట్ సమావేశంలో రాష్ట్ర శాసన సభలో ప్రతిపాదిస్తారని తెలిసింది. ఈ సిఫార్సుల ఫలితంగా భూస్వాములకు అంటే చిన్న జాగీర్దారుకు రు 528 లక్షల జరాతా లభిస్తుంది. మొత్తం 759 వేలమంది జాగీర్దారులో 1 11వ నుండికి తప్ప మిగతావారికి ఈ సిఫార్సులవల్ల ప్రయోజనం జరుగుతుంది.

ఈ వివాదం పరిష్కారానికి ప్రణాళికల నిర్వాహక సంఘం ఉద్యోగులలో ఇద్దరిని పంపించాలి. వారు చేసిన సిఫార్సులను ప్రధాని శ్రీ నెహ్రూ ఆమోదించారని తెలిసింది.

ఆ సిఫార్సులలో కొలుకు రు 250 ఆదాయంవచ్చే చిన్న జాగీరుదార్లకు కొలుకు రెట్టింపుల పరిహారమూ, రు 251 నుంచి రు 2 000 ఆదాయంవచ్చే చిన్న జాగీర్దార్లకు నికరాదాయానికి మూడు రెట పరిహారమూ, రు 2,000 నుంచి రు 5,000 కొలుకు ఆదాయం వచ్చే వారికి రెండురెట మొత్తమూ పరిహారమూ ఇవ్వాలని సూచించారు.

ఇప్పటి వాయిదా మొత్తాన్ని చెల్లించగానే ఈ అదనపు పరిహారాన్ని చెల్లించాలి.

ప్రత్యేక సందర్భాలలో, భూమి నిరాకరించిన వారికి పరిహారంగా ఇచ్చేందుకు రు 4 లక్షలు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకించాలి.

ఆంధ్రాబ్యాంకు ఉద్యోగి హత్యానేరం:

సూర్యనారాయణ భార్య శ్రీమతి శారద సాక్ష్యం

మద్రాసు, జనవరి 22: ఇవాళ మధ్యాహ్నం రెండవ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు శ్రీ తాజుల్ హుసేన్, సూర్యనారాయణ భార్య శ్రీమతి శారద చెప్పిన సాక్ష్యాన్ని స్వీకరించారు.

శ్రీమతి శారద తెలుగులో ఇలా చెప్పింది: మాకు ఒక కూతురు, ముగురు కుమారులు ఉన్నారు. త్యాగరాయనగరంలోని రంగయ్యర్ వీధిలో పోంతి ఇంటిలో పైభాగంలో ఉంటున్నాము. కింది భాగంలో ఆంధ్రాబ్యాంకులో పనిచేస్తున్న శ్రీ విశ్వనాథరావు, శ్రీ మల్లికార్జునరావు అద్దెకుంటున్నారు. నా పెళ్లి అయి 18 ఏళ్లయింది. పెళ్లి అయినప్పుడు సూర్యనారాయణ పద్నాలుగేళ్లలో బి. ఎ. ఆనర్స్ చదువుతున్నాడు. చదువుకు తోడు జీతాల్లో సూర్యనారాయణ బాటకాలో పేమంపేస్తూ ఉండేవాడు. రత్నమాల అనే చిత్రంలోకూడా నటించాడు. ఇంతలో ఏడు ఆనర్స్ చదవవలసినంత ఉండగా, చదువు మాని, ఒక పంచదార్సరంకాలం ఉద్యోగంలోకి వెళ్లిపోయాడు. ప్రస్తుతం ఉంటున్న ఇల్లుకు సూర్యనారాయణ అక్కడికి ఇచ్చింది. ఇంటి కట్టి రెండేళ్లయింది. ఇంటికోసం ఆంధ్రాబ్యాంకులో అప్పులీసుకున్నారు. కాలాదాల ప్రకారం బ్యాంకులో అప్పు తెలిసుకున్నారు. బ్యాంకులో పనిచేస్తూ ఫీలిములో నటిస్తున్నారు. ఫీలిములద్వారా ఎంతో కాలమే వస్తున్నదో నాకు తెలియదు. కోడంబాక్కంలోని కృష్ణాపురంలో సూర్యనారాయణ మేనమామ శ్రీ సుబ్రహ్మణ్యం నివసిస్తున్నారు.

ఆగస్టు 10 నాడు మా తాతయ్య చనిపోయారని వార్తరాగా బందరు వెళ్లాను. రెండు నెలలు మా వూరిలో నే ఉండిపోయాను. నేను తిరిగి వచ్చిన తర్వాత, సూర్యనారాయణ ఇంట్లో కొందరు స్నేహితులతో పేకాట ఆడుతూ ఉండేవారని, ఇంట్లో కొంతి భాగాలలో ఉన్న వారు నాకు చెప్పారు. ఇంటికుందుసుంచుకుని సూర్యనారాయణను పిలుస్తూండగా ఆ వ్యక్తిని (నారాయణస్వామిని) చూశాను. సూర్యనారాయణ కిందకువెళ్లి మాట్లాడుతూ ఉండేవాడు. నేను మా వూరునుంచి తిరిగివచ్చిన తర్వాత ఆ స్నేహితుడు ఎవ్వరూ ఇంట్లోకి రాలేదు. కిందే ఉండి మాట్లాడిపోయేవారు. ఈ వ్యక్తి (నారాయణస్వామి) చాలా పొట్టి అలవచ్చాడు; నలటికాయలో వచ్చేవాడు.

ఈ వ్యక్తి (నారాయణస్వామి) నవంబరు 14 నాడు ఉదయ మే వచ్చి సూర్యనారాయణను పిల్చాడు. కొద్దిలోపే వస్తానని నేను చూడలేదు. అప్పుడు సూర్యనారాయణ స్నానం చేస్తున్నాడు. తర్వాత సూర్యనారాయణ గేటుదగ్గరకు వెళి ఆ తిడితో మాట్లాడి, ఏదున్నరకు ఇంటినుంచి వెళ్ళిపోయాడు...వెళ్ళేముందు, ఆ మనిషి ఎవరని నేనడగగా, సూర్యనారాయణ ఆతిడిపేరు నారాయణస్వామి అనీ ఆతిడికి బ్యాంకులో ఖాతా ఉన్నదనీ చెప్పాడు.

మామూలుగా సూర్యనారాయణ 11-30 కు తిరిగివచ్చేవాడు. నవంబరు 14 న అట్లా కాలేదు.

విశ్వనాథరావు గారుమీ (శ్రీ జానకిరామారావు) దగ్గరకు వెళ్లి అడిగాను. ఆయన ఇంకా రాలేదు మని అడిగాను. ఆయన దబ్బు తీసుకుని రావడానికి బ్యాంకుకువెళ్ళారని విశ్వనాథరావుగారు చెప్పారు. అడుగులవల్ల ఆలస్యం అయిందనుకున్నాను.

మామూలుగా మధ్యాహ్నం రెండున్నరకు సూర్యనారాయణ మళ్లీ బ్యాంకుకు వెళ్లాడు—సాయంత్రం ఆరున్నరకు వచ్చేవాడు. కానీ నవంబరు 14 నాడు ఆరున్నరకు మాత్రం రాలేదు. ఆ రుద్రాతో గడుపుతున్నాను. అప్పుడు ఎవరో కిందనుంచి మాట దుర్యోధనా, సూర్యనారాయణ కనబడడం లేదనీ, దగర పదయాడు వేలు కూడా ఉన్నాయనీ చెప్పగా వినడంవిన్నాను. (అప్పుడు కోర్టులో (పద్యాలు చదువుతులు వగైరాలను చూపుతూ) ఈ జాబ్జా చెప్పలు వేసుకుని ఆ వాడు సూర్యనారాయణ బయటకు వెళ్లాడు—కలం, చేతి గడియారం, ఉంగరంకూడా ఇచ్చి. సూర్యనారాయణ హత్య జరిగినట్లు నవంబరు 16 నాడు నాకు తెలిసింది. నవంబరు 15 న మా నాన్న (శ్రీ పురుషోత్తం, బందరు) కు, మా ఆయన కనపడడంలేదని టెలిగ్రాం ఇచ్చాను. నాన్న మర్నాడు వచ్చాడు. హత్య సమాచారం తెలిసి మా నాన్న కెంగల్పట్టు వెళ్ళారు.

ఫీలిములలోకి తీసుకోవడం వగైరా విషయాలను గురించి మాటాడడానికి మా యింటికి ఎవ్వరూ వచ్చేవారు కారు. నవంబరు 14 కు ఇరవై రోజుల క్రితం నేను బందరు నుంచి వచ్చాను. ఆతర్వాత నారాయణస్వామి రావడం పదిసారులైనా చూశాను. నేను వచ్చిన తర్వాత సూర్యనారాయణ స్నేహితులెవ్వరూ ఇంట్లో రాలేదు. ఇన్నిసార్లు నారాయణస్వామి ఎందుకు వస్తున్నాడని నేను సూర్యనారాయణను అడగలేదు. నవంబరు 14 నాడు మాత్రం ఈనునిషి ఫలానా అని సూర్యనారాయణ చెప్పాడు."

సూర్యనారాయణ మామగారి సాక్ష్యం

సూర్యనారాయణ మామగారు శ్రీ వీరు ఈ దీక్షను ప్రారంభిస్తారు.

డి. పుణ్యకోటి తమ సాక్ష్యంలో ఇలా చెప్పారు: నేను పదవి విరమించిన బడిపంతులను. సూర్యనారాయణకు 1945 లో మా అమ్మాయినిచ్చి పెళ్ళిచేశాను. సూర్యనారాయణకు ఇంటర్మీడియెట్ నుంచీ చదువు చెప్పించాను. 1949 జూలైలో సూర్యనారాయణకు ఆంధ్రాబ్యాంకులో పని దొరికింది. ఎనిమిది వేలరూపాయలు ఆంధ్రాబ్యాంకులో అప్పుతీసుకుని, భార్య నగలుకొన్ని, అమ్మి సూర్యనారాయణ ఇలు కట్టాడు. నవంబరు 15 మధ్యాహ్నం ఒంటిగంటన్నరకు మా అమ్మాయి యిచ్చిన టెలిగ్రాం అందింది (కోరులో టెలిగ్రాం చూపారు) మర్నాడు రాగా విద్యాంపు వారూ పోలీసులూ కలసి నన్ను చెంగల్పట్టు తీసుకెళ్ళారు. అక్కడ సూర్యనారాయణ శవాన్ని గుర్తుపట్టమన్నారు. శవాన్ని నాకు ప్రాధేయించేశారు. నేను ఆ శవాన్ని శ్రీ సుబ్రహ్మణ్యంకు అప్పగించి వచ్చేశాను. దహనం నవంబరు 16 మధ్యాహ్నం 11 గంటలకు అయింది.

శ్రీ విశ్వనాథరావు సాక్ష్యం

శ్రీ విశ్వనాథరావు ఇలా సాక్ష్యమిచ్చారు: నవంబరు 14 ఉదయం సూర్యనారాయణ, బంట్రోతు శేషన్‌ను తీసుకుని పొన్నేరి బ్రదర్సు వారి బ్యాంకులో పదిమందుకు వేల చెక్కుకు రొక్కం తీసుకోవడానికీ, మెయిల్ ఆఫీసునుంచి నలభై వేలు తీసుకుని రావడానికీ వెళ్లాడు. మధ్యాహ్నం నేను ఇంటికి వచ్చేసరికి సూర్యనారాయణభార్య ఆయన ఇంకా రాలేదని అడిగింది. జార్జిటౌన్‌కు వెళ్లాడని చెప్పాను. మళ్ళీ రెండున్నరకు బ్యాంకుకు వెళ్ళాడు. అప్పటికి సూర్యనారాయణరాలేదు. ఆతడు రాలేదని పోటీదారుడు అంగీకరించడమైనది. సాయంత్రం కాలుగున్నరకు పొన్నేరి వారి బ్రదర్సు కోటయ్యబట్టి, సూర్యనారాయణ నలభై వేల్ కాయలో వెళ్లినట్లు చెప్పడం నేను విన్నాను. ఆ కాయ నారాయణస్వామిదే. నారాయణస్వామి ఇంటికి వెళ్లి విచారిస్తే సంగతి తేలుతుందని నేను పట్ట ఏజెంటుకు చెప్పాను. శ్రీ ఆర్. యస్. మూర్తి, మురికొండరు, నారాయణస్వామికంటికి వెళ్లారు. కానీ నారాయణస్వామి కాలేదు. తర్వాత బ్యాంకువారు నిర్ణయచేయనిర్ణయించారు. నేను ఇంటికి రాత్రి తొమ్మిదింటికి వెళ్లాను. నవంబరు 14 నాటి రాత్రి ఒకటిన్నరకు పోలీసులు నా వాంగ్మూలం తీసుకున్నారు. అప్పుడు నేను కోటయ్య చెప్పగా విన్న సంగతులు చెప్పలేదు.

ఓవర్ సీస్ బ్యాంకు ఏజెంటు సాక్ష్యం

ఇండియన్ ఓవర్ సీస్ బ్యాంకు (మౌంట్ రోడు) ఏజెంటు శ్రీ టి. ఆర్. భాష్యం ఇలా చెప్పారు: నవంబరు 14 ఉదయం ప్రతిమ్మరకు ఆంధ్రాబ్యాంకు త్యాగరాయనగరం శాఖనుంచి ఆని పెటిఫోర్లో ఒకరు మాట్లాడారు. పొన్నేరి బ్రదర్సు ఇచ్చిన పదయాడు వేల చెక్కుకు రొక్కం లభిస్తుందా అనీ అడిగారు. తిప్పికరపైన సంతకం ఉంటే అభ్యంతరం లేదన్నాను. పదకొండు గంటలకు యాక్సింగ్ ఏజెంటు నని చెప్పి సూర్యనారాయణ అనే ఒకాయన చెక్కు తెచ్చి చూపాడు. దానిపైన ఆంధ్రాబ్యాంకుముద్ర, పబ్ ఏజెంటూ సూర్యనారాయణసంతకం, త్యాగరాయనగరం ఓవర్ సీస్ బ్యాంకు బ్రాంచి అటెస్టేషన్ ఉన్నాయి. నా సూచనపై సూర్యనారాయణ నా వద్దకు వెళ్లి పంతికం చేశాడు. పందరూపాయల నోట్లలో డబ్బు ఇచ్చాను. చెక్కు వివరాలు ఆ సంగతి వ్రాశాను. సూర్యనారాయణ ఆ డబ్బును తీసుకుని వెళ్ళిపోయాడు.

అంతటితో కోర్టు నేటికి వాయిదా పడింది.

రాజభవనం వార్తలు

హైదరాబాదు, జనవరి 23: రాష్ట్ర రహదారులమంత్రి శ్రీ ఎం. నరసింగరావు, సహకారశాఖామంత్రి శ్రీ మెహదీనవాజ్, ఉస్మానియా వైద్యకళాశాల ఆచార్యుడు డా॥ సి ఎల్. అటవాలియా రాజభవనంలో గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ ను కలుసుకున్నారు.

సెయింట్ జాన్ అంబులెన్స్ సంఘ ఆంధ్రప్రదేశ్ విభాగం గౌరవ కార్యదర్శి శ్రీమతి సచార్ ను రాజభవనంలో సందర్శించారు.

దక్షిణ స్లావాకియా కౌన్సిల్ జనరల్ శ్రీ పచెక్, శ్రీమతి పచెకోవ్ నిన్న గవర్నరు దంపతులను సందర్శించారు.

నిన్న రాజభవనంలో చిన్న విందు జరిగింది.

హైదరాబాదు, జనవరి 23: దేశ స్వాతంత్ర్యోద్యమ ప్రాణార్పించిన వీరులను సంస్మరించేందుకు 30 వ తేదీ ఉదయం 11 గంటలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోని ఉద్యోగులు రెండు నిమిషాలసేపు మౌనంపాటిస్తారు పనిచాలయంనుంచీ సిగ్నల్ విరామగానే వీరు ఈ దీక్షను ప్రారంభిస్తారు.

భారత తృతీయ ప్రణాళికకు అధికంగా అమెరికా సహాయం

షెర్మన్‌కూపర్ విజ్ఞప్తి: పరిస్థితులు చాలా అనుకూలంగా ఉన్నవని వివరణ

న్యూయార్కు, జనవరి 21: భారతదేశ మూడవ పంచవర్ష ప్రణాళిక విజయవంతంగా అమలు జరగడానికి అమెరికా విశేషంగా పెట్టుబడి సహాయం చెయ్యాలని భారతదేశంలో అమెరికా రాయబారిగా పని చేసి వచ్చిన శ్రీ జాన్ షెర్మన్ కూపర్ నిన్నరాత్రి అన్నారు. విదేశీద్రవ్యం భారతదేశానికి కొనలసినంత పరిమాణంలోనూ అనువుగా అమెరికా తిరిగిరాదేశాలు చేసిన యేర్పాట్లు ఫలితంగా రెండవ పంచవర్ష ప్రణాళికను సక్రమంగా అమలు జరపడానికి పరిపాలేడబ్బు భారతదేశానికి సమకూరుతుందని ఆశిస్తున్నానని శ్రీ కూపర్ అన్నారు.

కొలంబియా విశ్వవిద్యాలయంలో భారతదేశం - అమెరికా మధ్య ఉభయ ప్రయోజనాలు అనే అంశంపై ప్రసంగిస్తూ శ్రీ జాన్ షెర్మన్ కూపర్ పైవిధంగా చెప్పారు. ప్రస్తుతం అమలు జరుగుతున్న రెండవ పంచవర్ష ప్రణాళికను చాలా విదేశీద్రవ్యం భారతదేశానికి అవసరమున్నారు.

భారతదేశంలో అమలు జరగనున్న మూడవ పంచవర్ష ప్రణాళిక తయారవుతోంది. ఆ ప్రణాళిక విజయవంతం కావాలంటే భారతదేశానికి అమెరికా చాలా పెటుబడి సహాయం చెయ్యడం అవసరమున్నారు. మరీ అభివృద్ధిచెందుతున్న ఇతరదేశాల అవసరాలకంటే భారతదేశం అవసరాలకు అధికప్రాముఖ్యం ఇస్తున్నారా అనే ప్రశ్నను ప్రస్తావించి, భారతదేశాన్ని నిర్లక్ష్యం చేయడంలేదని తన అభిప్రాయంగా శ్రీ షెర్మన్‌కూపర్ చెప్పారు. అమెరికా ఇచ్చే సహాయాన్ని ఇంకా బాగా వినియోగించడానికి అవకాశాలు పరిస్థితులు అన్నీ భారతదేశంలో ఉన్నమాట నిజమన్నారు. ఆ పరిస్థితులు ఇవి అని వివరించారు.

భారతదేశంలో ప్రజాస్వామిక పద్ధతులే ప్రాబల్యంలో ఉన్నవి. అర్థికాభివృద్ధి అనేది ప్రజాస్వామిక విధానాలద్వారా సాధ్యమని ఆ పద్ధతుల సమర్థకం. ఈ అనుకూల పరిస్థితి ఆసియాలోని ఇతర దేశాలలో లేదు. పైగా మనదేశాలు భారతదేశంలో కూడా ఈ సమస్యకం అంతరించిపోతే ఆ తరువాత ఎన్నో వేల జాలను పెచ్చించినా ప్రయోజనం ఉండదు. ప్రజాస్వామ్యం అంతరిస్తుంది.

ఆసియాలోని ఇతర దేశాలలో లేని కొన్ని పరిస్థితులు, ఆ దేశంలోని ప్రజలకంగల ఈ సమస్యలకు ఆధారాలు ప్రధాని శ్రీ నెహ్రూ నాయకత్వం, పటిష్టమైన పౌరపరిపాలనా నిర్వహణ ఉద్యోగుల వ్యవస్థ, పారిశ్రామికాభివృద్ధిలో అనుభవంగల వ్యాపారస్థులు-భారతదేశ ప్రజలకు ప్రజాస్వామ్య విధానాలలోగల నమ్మకానికి తోడలాలవన్నారు.

అభివృద్ధి చెందుతున్న ఇతరదేశాలలో మారిశాస్త్ర రాజకీయ సమస్యలలో చాలావాటినిభారతదేశం పరిష్కరించుకున్నది. పటిష్టంగా నెలకొన్న సంస్థలు ఉన్నవి. కనుక ఇక ఆర్థిక అభివృద్ధికి భారతదేశం అధిక ప్రాముఖ్యమిచ్చి కృషిచేసే విలువలదని శ్రీ కూపర్ వివరించారు. జాతీయ దాయంలో సూటికి రు 11--12 లకు అభివృద్ధి కార్యక్రమాలకు భారతదేశం వినియోగిస్తున్నది. మరి ఏ ప్రజాస్వామిక దేశంలోనూ ఇంతఖర్చు అభివృద్ధి పనులకు జరగడంలేదు. ఇంతే డబ్బుఖర్చుపెటి సాధించే ఫలితాలు "అద్భుతమంతులేవ కొంతమంది!" కాగ ప్రజలకే అందుతున్న వనికూడా శ్రీ కూపర్ అన్నారు. అమెరికా ఆర్థిక సహాయాన్ని అవసరంఉన్న దేశాలకు అందచేయడంలోగల చిక్కులను వివరించి, జపాన్, జర్మనీ తమ ఖర్చులకు తాపే భరించగల స్థితిలోకి వెళ్ళుతున్నవి. మరి ఏ ప్రజాస్వామిక దేశంలోనూ ఇంతఖర్చు అభివృద్ధి పనులకు జరగడంలేదు. ఇంతే డబ్బుఖర్చుపెటి సాధించే ఫలితాలు "అద్భుతమంతులేవ కొంతమంది!" కాగ ప్రజలకే అందుతున్న వనికూడా శ్రీ కూపర్ అన్నారు. అమెరికా ఆర్థిక సహాయాన్ని అవసరంఉన్న దేశాలకు అందచేయడంలోగల చిక్కులను వివరించి, జపాన్, జర్మనీ తమ ఖర్చులకు తాపే భరించగల స్థితిలోకి వెళ్ళుతున్నవి. ఇతరదేశాల అవసరాలకంటే భారతదేశం అవసరాలకు అధికప్రాముఖ్యం ఇస్తున్నారా అనే ప్రశ్నను ప్రస్తావించి, భారతదేశాన్ని నిర్లక్ష్యం చేయడంలేదని తన అభిప్రాయంగా శ్రీ షెర్మన్‌కూపర్ చెప్పారు. అమెరికా ఇచ్చే సహాయాన్ని ఇంకా బాగా వినియోగించడానికి అనువైన పరిస్థితులు కొన్ని భారతదేశంలో ఉన్నమాట నిజమన్నారు. ఆ పరిస్థితులు ఇవి అని వివరించారు.

భారతదేశంలో ప్రజాస్వామిక పద్ధతులే ప్రాబల్యంలో ఉన్నవి. అర్థికాభివృద్ధి అనేది ప్రజాస్వామిక విధానాలద్వారా సాధ్యమని ఆ పద్ధతుల సమర్థకం. ఈ అనుకూల పరిస్థితి ఆసియాలోని ఇతర దేశాలలో లేదు. పైపాలో మనదేశం భారతదేశంలో కూడా ఈ సమస్యకం అంతరించిపోతే ఆ తరువాత ఎన్నో వేల జాలను పెచ్చించినా ప్రయోజనం ఉండదు. ప్రజాస్వామ్యం అంతరిస్తుంది.

ఆసియాలోని ఇతర దేశాలలో లేని కొన్ని పరిస్థితులు, ఆ దేశంలోని ప్రజలకంగల ఈ సమస్యలకు ఆధారాలు ప్రధాని శ్రీ నెహ్రూ నాయకత్వం, పటిష్టమైన పౌరపరిపాలనా నిర్వహణ ఉద్యోగుల వ్యవస్థ, పారిశ్రామికాభివృద్ధిలో అనుభవంగల వ్యాపారస్థులు-భారతదేశ ప్రజలకు ప్రజాస్వామ్య విధానాలలోగల నమ్మకానికి తోడలాలవన్నారు.

అభివృద్ధి చెందుతున్న ఇతరదేశాలలో మారిశాస్త్ర రాజకీయ సమస్యలలో చాలావాటినిభారతదేశం పరిష్కరించుకున్నది. పటిష్టంగా నెలకొన్న సంస్థలు ఉన్నవి. కనుక ఇక ఆర్థిక అభివృద్ధికి భారతదేశం అధిక ప్రాముఖ్యమిచ్చి కృషిచేసే విలువలదని శ్రీ కూపర్ వివరించారు. జాతీయ దాయంలో సూటికి రు 11--12 లకు అభివృద్ధి కార్యక్రమాలకు భారతదేశం వినియోగిస్తున్నది. మరి ఏ ప్రజాస్వామిక దేశంలోనూ ఇంతఖర్చు అభివృద్ధి పనులకు జరగడంలేదు. ఇంతే డబ్బుఖర్చుపెటి సాధించే ఫలితాలు "అద్భుతమంతులేవ కొంతమంది!" కాగ ప్రజలకే అందుతున్న వనికూడా శ్రీ కూపర్ అన్నారు. అమెరికా ఆర్థిక సహాయాన్ని అవసరంఉన్న దేశాలకు అందచేయడంలోగల చిక్కులను వివరించి, జపాన్, జర్మనీ తమ ఖర్చులకు తాపే భరించగల స్థితిలోకి వెళ్ళుతున్నవి. ఇతరదేశాల అవసరాలకంటే భారతదేశం అవసరాలకు అధికప్రాముఖ్యం ఇస్తున్నారా అనే ప్రశ్నను ప్రస్తావించి, భారతదేశాన్ని నిర్లక్ష్యం చేయడంలేదని తన అభిప్రాయంగా శ్రీ షెర్మన్‌కూపర్ చెప్పారు. అమెరికా ఇచ్చే సహాయాన్ని ఇంకా బాగా వినియోగించడానికి అనువైన పరిస్థితులు కొన్ని భారతదేశంలో ఉన్నమాట నిజమన్నారు. ఆ పరిస్థితులు ఇవి అని వివరించారు.

శాంతిరక్షణకు సహకారం

డుల్లెస్‌కు విక్రోయాన్ సందేశం

వాషింగ్టన్, జనవరి 22: రష్యా, అమెరికాల సామాజిక వ్యవస్థలకు భేదాలు ఉన్నప్పటికీ ప్రపంచ శాంతి రక్షణకు తాత్కాలిక ఉభయ దేశాలు సహకరించి కృషిచేయడానికి అవి అడుగు తూడదని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డుల్లెస్‌కు పంపిన సందేశంలో సోవియెట్ ఉపప్రధాని శ్రీ అనాస్తాస్ మికోయాన్ తెలియపరిచారు.

అమెరికాలో 17 రోజులపాటు పర్యటించిన తరువాత మాస్కోకు తిరిగి వస్తూ శ్రీ మికోయాన్ నిన్న న్యూఫౌండ్‌లాండ్ నుంచి శ్రీ డుల్లెస్‌కు తంతిద్వారా ఈ సందేశం పంపారు. దానిని ఇక్కడి రాయబార కార్యాలయం నేడు ప్రకటించినది.

శ్రీ మికోయాన్ న్యూయార్కునుంచి బయలుదేరే సమయంలో శ్రీ డుల్లెస్ ఆయనకు ఒక సందేశం పంపారు.

దానికి సమాధానంగా శ్రీ మికోయాన్ ఇంకా ఇలా తెలియపరిచారు:- సోవియెట్ యూనియన్‌తో శాంతియుతమైన సంబంధాలు కలిగివుండాలని అమెరికా ప్రజలు, ప్రభుత్వము కోరుతున్నట్లు మాకు బాగా తెలుసు. ఈ లక్ష్యంతోనే సోవియెట్ యూనియన్ ఎప్పుడూ కృషిచేస్తున్నది. అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ తోను, ఇతరులతోను మాటాడిన సందర్భంలో ప్రచారయుద్ధం అంతంకావాలని రష్యా కోరుతున్నదని వారికి ఎరుక పరిచాను."

డెన్మార్క్ ప్రధానితో చర్చ

కోపెన్‌హేగన్, జనవరి 22: సోవియెట్ ఉపప్రధాని శ్రీ మికోయాన్ అమెరికానుంచి రష్యాకు తిరిగి వస్తూ నేడు ఇక్కడికి వచ్చారు. ఆయన డెన్మార్క్ ప్రధాని శ్రీ హెచ్. సి. హాన్సెన్‌ను, విదేశాంగమంత్రిని కలుసుకొని, తన అమెరికా పర్యటనా అనుభవాలను గురించి వారితో ముచ్చటించారు. శ్రీ మికోయాన్ రేపు ఇక్కడినుంచి మాస్కోకు వెళ్ళుతారు.

బ్రిటన్ దర్శించే అవకాశం

లండన్, జనవరి 23: సోవియెట్ ఉపప్రధాని శ్రీ మికోయాన్ బ్రిటన్ దర్శించే అవకాశం లేకపోలేదని బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ నేడు చెప్పారు.

అయితే సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ మహాసభ జరుగనున్న కారణంచేత శ్రీ మికోయాన్‌కు ఇప్పుడు బ్రిటన్ దర్శించడానికి తీరికలేదని తెలుస్తున్న సభలో ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ మాక్మిలన్ చెప్పారు.

సోపలిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం

హైదరాబాదు, జనవరి 23: సోషలిస్టుపార్టీ కేంద్ర కార్యనిర్వాహకవర్గం వచ్చేనెల 6 వ తేదీనుంచి 8 వ తేదీ వరకు ముంబాయిలో సమావేశ మవుతుందని పార్టీ కార్యాలయం ఈరోజు ప్రకటించింది.

ఈ సమావేశంలో పార్టీ వార్షికమహాసభను ఎప్పుడు ఎక్కడ జరపాలో నిర్ణయిస్తుందనీ, కాపాస్, సమ్యక్ ప్రజేశ్ పంజాబ్ రాష్ట్రాలలో పార్టీ సాగిస్తున్న ఆందోళనను సమీక్షిస్తుందనీ వైప్రకటనలో ఉంది.

వివాహాలు

నుదలాడు, జనవరి 22: శ్రీ వి. వి. డి. రామస్వామి కుమారుడు శ్రీ వి. వెంకటరత్నంకు సౌభాగ్యవతి పరిమళాదేవి (శ్రీ యస్. వేణుగోపాలనాయుడు కుమార్తె) కి నిన్న వివాహం జరిగింది.

శ్రీ జి. శాస్త్రిరావు నాయుడు తమ కుమార్తెలు సౌభాగ్యవతి మాలతికి శ్రీ యస్. పి. ఆనందరావుతోనూ, సౌభాగ్యవతి సుశీలకు శ్రీ యస్. పి. లక్ష్మణమూర్తితోనూ నిన్న వివాహాలు చేశారు.

రీజనల్ రిసర్చి లేబరేటరీ
(సెంట్రల్ & ఇండస్ట

జర్మనీ సమస్య

పరిశీలనకు పాశ్చాత్య రాజ్యాల సంఘం

వాషింగ్టన్, జనవరి 23: జర్మనీ సమస్యనుగూర్చి ఆలోచించడానికి ఈ విషయాన్నిగూర్చి విశేషాధికారాన్నిగల రాజ్యసమాఖ్యం అవసరంవున్న చోటా తేల్చడానికి బ్రిటన్, అమెరికా పక్షాన జర్మనీ, ఫ్రాన్సులు ఒక పరిశీలక సంఘాన్ని నియమించబోతున్నాయి.

ఇంతో రెండు వారాలలో ఈ సంఘం ఏర్పడి, వాషింగ్టన్‌లో కలుసుకుంటుంది.

జర్మనీ సమస్యను తేల్చడానికి, శాంతిసంధిని కుదుర్చుకోడానికి 29 దేశాలతో ఒక సభను జరిపించాలని, రష్యా ఈ సమస్య ప్రతిపాదించింది పాశ్చాత్యరాజ్యాలు ఈ ప్రతిపాదనను తిరస్కరించాయి. ముందు జర్మనీని ఏకీకరణం చెందించాలని ఆ తర్వాతనే శాంతిసంధిని గురించిన ఆలోచన జరగాలని పాశ్చాత్యరాజ్యాలు అంటున్నాయి. అదికాక రష్యా సూచించిన శాంతి సంధికి ఒప్పుకుంటే రెండు జర్మనీల వాదాన్ని అంగీకరించి పడవుతుందనికూడా ఈ రాజ్యాలు భయపడుతున్నాయి.

ఇప్పుడు ఈ సంఘం ఈ అన్ని విషయాలను గురించి ఆలోచించవలసి వుంటుంది

నాలుగు అగ్రరాజ్యాల సమావేశం

పశ్చిమజర్మనీ విదేశాంగ మంత్రి ఊహ

బాన్, జనవరి 20: నాలుగు అగ్రరాజ్యాల సమావేశానికి బాగుంది ఒక సమావేశం "జరగబోతుందని" పశ్చిమ జర్మనీ విదేశాంగమంత్రి డాక్టర్ హాన్ రిచర్డ్ వాన్ క్రెటంటో ఊహిస్తున్నట్టు క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీ పార్లమెంటు పక్షనాయకులతో శాంతిమండికి అయన చెప్పారని ఆ పార్టీ ప్రతినిధులలో ఒకరు అన్నారు. పశ్చిమ జర్మనీలో క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీయే ఇప్పుడు అధికారంలో ఉన్నది. ఈ సమావేశం ఏ స్థాయిలో జరిగేది విదేశాంగమంత్రి మాట్లాడ లేదుకాని, పశ్చిమజర్మనీ అంగీకరించిన కార్యవిధానానికి విరుద్ధంగా అమెరికా వ్యవహరించబోవడం లేదని స్పష్టమైనదని మాత్రం అన్నారు.

శ్రీ కృష్ణమేనన్‌తో ఫిన్లాండ్ అధ్యక్షుని సమాలోచన

హెల్సింకీ, జనవరి 22. లెనిన్‌గ్రాడ్‌లో శ్రీ వికిత కృష్ణమేనన్ ఫిన్లాండ్ అధ్యక్షుడు శ్రీ ఉయికోక్కొనెన్ నేడు సమాలోచనలు జరిపారని ఫిన్లాండ్ విదేశాంగశాఖ ప్రకటించింది

లెనిన్‌గ్రాడ్ జనరల్‌కాన్సులేట్ అధ్యక్షుని ఆహ్వానంపై అనధికారంగా లెనిన్‌గ్రాడ్‌కు శ్రీ కొక్కొనెన్ వెళ్ళారు.

లెనిన్‌గ్రాడ్‌లోని సాంస్కృతిక కార్యకలాపాలను తెలుసుకోవడంకు అక్కడికి రావలసినదిగా కిందటేడాది కొక్కొనెన్ దంపతులను అధికారికంగా సోవియట్ రష్యాలో పర్యటించి నప్పుడు ఆహ్వానించారు. మరి శ్రీ కొక్కొనెన్ ఆకస్మాత్తుగా ఇప్పుడు లెనిన్‌గ్రాడ్‌కు వెళ్లడం హెల్సింకీలో కొంత ఆశ్చర్యం కలిగించింది.

జాతీయ కళాశాల భూముల అమ్మకం

కార్యదర్శి వివరణ

బందరు, జనవరి 22: ఆంధ్ర జాతీయ కళాశాలకు చెందిన భూములను విక్రయించి, అవినీతిగా వచ్చిన డబ్బాన్ని రాష్ట్రప్రభుత్వ అడ్వకేట్ జనరల్ ఇచ్చిన సలహాప్రకారం ప్రభుత్వ సెక్యూరిటీల కొనుగోలుకు వినియోగించాలని కళాశాల పాలకవర్గం ఇటీవల జరిగిన సమావేశంలో నిర్ణయించిందని కార్యదర్శి శ్రీ ఎస్. టి. జి వరదాచారి ప్రకటించారు.

సమావేశంలో, భూముల అమ్మకానికి సంబంధించిన విషయాన్ని పరిశీలించకుండా వాయిదా వేయాలని శ్రీ కట్టా రంగారావు ప్రతిపాదించిన తీర్మానం వీగిపోయిందనీ, ఈ తీర్మానానికి అనుకూలంగా ఏడుగురు, వ్యతిరేకంగా 11 ఓటు వచ్చాయనీ, ఇద్దరు సభ్యులు ఎటూ ఓట్లు చెయ్యలేదనీ శ్రీ వరదాచారి తెల్పారు. తీర్మానాన్ని బలపరిచిన ఏడుగురు సభ్యులలో ఆరుగురుమాత్రమే సమావేశ మందిరంనుంచి నిష్క్రమించారనీ మిగతా 14 మంది సమావేశం పూర్తి అయ్యేవరకు ఉన్నారనీ అయన వివరించారు

భూముల అమ్మకంపనిని చూచేందుకు పాలకవర్గం కొన్ని నిబంధనలు రూపొందించి, ఒక సంఘాన్ని నియమించిందనికూడా కార్యదర్శి తెలిపారు.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press: 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhuprasada.

బ్రిటన్‌తో అరబ్ రిపబ్లిక్ సంబంధాలు

నాసర్‌తో నోయల్ బేకర్ చర్చ

కైరో, జనవరి 22. ఈజిప్టు - బ్రిటన్‌ల ద్రవ్యపు తగాదాకు, సంయుక్త అరబ్ రిపబ్లిక్ బ్రిటన్‌ల మధ్య రాయబారి సంబంధాలకు ఏమీ సంబంధం లేదని, ఈ రెండింటిని కలపడం తమకు ఎంతమాత్రం గిట్టదని అధ్యక్షుడు శ్రీ నాసర్ నేడు బ్రిటిష్ కార్మికపక్షం నాయకులలో ఒకరైన శ్రీ ఫ్రాన్సిస్ నోయల్ బేకర్‌కు తెలియజేశారు.

శ్రీ నోయల్ బేకర్ నేడు అధ్యక్షుడు శ్రీ నాసర్‌ను కలుసుకొని 2 గంటలసేపు మాట్లాడారు. ఆ తర్వాత పత్రికా విలేఖరులతో మాట్లాడుతు, శ్రీ నాసర్ తమకు ఈ సంగతిని తెలిపారని, ఇప్పుడు ఈ రాయబారి సంబంధాల సంగతిని బ్రిటన్ లేవదీయడం తమకు చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నదని, ఈ రెండు సంగతులకు ముడిపెట్టడం కూడా సహించం అని చెప్పారని శ్రీ నోయల్ బేకర్ పత్రికా విలేఖరులకు తెలియజేశారు

"అయితే సంయుక్త అరబ్ రిపబ్లిక్ బ్రిటన్‌తో రాయబారి సంబంధాలను పెటుకోవడం, విషయమై ఆలోచిస్తోంది. అటువంటి సంబంధాన్ని ఏర్పాటు చేసుకుంటే ఎంతవరకు మంచిదో, ఎంతవరకు కాదో, ఆలోచిస్తున్నది" అని కూడా శ్రీ నోయల్ బేకర్ అన్నారు.

సత్వర న్యాయ నిర్వహణ అవసరం

ప్రధానమంత్రి సందేశం

ఢిల్లీ, జనవరి 22 "భారతదేశంలోని మనందరికీ న్యాయశాస్త్ర నిబంధనలలో గట్టి విశ్వాసమున్నది. అయితే మన దేశంలోని కొన్ని హైకోర్టులలో అనేక అపీళ్ళు పదిసంవత్సరాలు అంతకుపైగా నిలవ వుండిపోతున్నాయని తెలుసుకుని చాల విచారించాను. ఈ విషయంలో అందరూ ముఖ్యంగా న్యాయవాదులు అత్యవసరమైన శ్రద్ధ వహించాలి." అని భారత ప్రధాన మంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ కలకత్తాలోని ఇన్‌కార్పొరేటెడ్ లా సొసైటీ స్వర్ణోత్సవాల సందర్భంలో పంపిన సందేశంలో పేర్కొన్నారు.

ప్రధానమంత్రి సందేశపు పాఠం. "కలకత్తాలోని ఇన్‌కార్పొరేటెడ్ లా సొసైటీ స్వర్ణోత్సవాలను జరుపుకుంటున్నందుకు చాల సంతోషం. ఈ సందర్భంలో నా శుభాకాంక్షలు అందచేస్తున్నాను. మనందరికీ న్యాయశాస్త్ర నిబంధనలపట్ల గట్టి విశ్వాసం వున్నది ఇక ముందు కూడ వుంటుందనే ఆశిస్తున్నాను కొన్ని హైకోర్టులలో అపీళ్లు పదిసంవత్సరాలు అంతకుపైగా నిలవ వుండిపోతున్నట్లు యిటీవల తెలిసి చాల బాధపడ్డాను. మనమందరమూ ముఖ్యంగా న్యాయవాదులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి ఎప్పుడైనా పరిపాలనా న్యాయం జరగడం ఆలస్యమైతే కొన్ని సందర్భాలలో న్యాయ సౌకర్యాల నిరాకరణతో సమానమౌతుంది. ఈ ఆధునిక ప్రపంచంలో పరిస్థితులు వడివడిగా మారిపోతున్నప్పుడు, యిటీ విలంబన దుస్సహమైనదైంది."

విద్యార్థి కాంగ్రెసు రద్దయినది

అఖిలభారత కాంగ్రెసు కార్యాలయం వివరణ

న్యూఢిల్లీ, జనవరి 22: అఖిలభారత విద్యార్థి కాంగ్రెసు అనే పేరుతో కొంతమంది వ్యక్తులు మంత్రులవద్దకూ కాంగ్రెసు నాయకులవద్దకూ, ప్రభుత్వ శాఖల అధికారుల వద్దకూ, పదేపదే రాయబారులవద్దకూ వచ్చి విద్యార్థి కాంగ్రెసుకు అఖిలభారత కాంగ్రెసుతో సంబంధం ఉన్నదనీ అభిప్రాయం కలిగిస్తున్న సంగతి అఖిలభారత కాంగ్రెసు దృష్టిలోకి వచ్చింది. అఖిలభారత విద్యార్థి కాంగ్రెసు 1948 లో రద్దయినది. అప్పటినుంచీ ఆ పేరుతో అసలు సంఘమేమీ లేదని వివరించుతూ అఖిలభారత కాంగ్రెసు కార్యాలయం ఒక ప్రకటన వెలువరించింది. ప్రకటనపై అఖిలభారత కాంగ్రెసు యువజన కార్యదర్శి సంతకం చేశారు

సిగ్నల్ పరికరాల నిర్మాణం

పైసంస్థతో ఒప్పందం

న్యూఢిల్లీ, జనవరి 22: పదాతి బలానికి అవసరమైన సిగ్నల్ పరికరాలను బెంగుళూరులోని భారత్ ఎలెక్ట్రానిక్స్ సంస్థలో నిర్మించే నిమిత్తం భారత ప్రభుత్వ రక్షణశాఖ బ్రిటిష్‌సంస్థ పై టెలికమ్యూనికేషన్‌తో ఒప్పందం జరుపుకొన్నది.

కనీసం పది బాణిజ్యశాఖలు కొనడానికి అవసరమైన విదేశ ద్రవ్యాన్ని భారత ప్రభుత్వం మంజూరు చేయనున్నదని తెలుస్తున్నది

సాకల కొనుగోలుకు లక్షరూపాయలు సాగుతున్నవి.

మద్రాసు విద్యార్థి సైనికదళ నౌకా దళ విభాగం జనవరి 21 నాడు భారత నౌకాదళాధ్యక్షుడు వైస్ అడ్మిరల్ రామదాను కళాశాల ఆవరణలో అభివర్ణించిన విన్యాసం జరిపినప్పుడు—

కోయంబటూరులో కొత్తగా కట్టిన కేంద్ర ఎక్సైజుశాఖ భవనానికి మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి జనవరి 19 నాడు ప్రవేశోత్సవం జరిపారు.

కాశీ విశ్వవిద్యాలయంలో విద్యామంత్రిసభ అల్లరితో ముగింపు

విద్యార్థుల్ని పెడత్రోవ పట్టించే అధ్యాపకులపై తీవ్రచర్య తప్పదని శ్రీ మాలి హెచ్చరిక

వారణాసి, జనవరి 22: కాశీ హిందూ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో ఈ ఉదయం కేంద్ర విద్యామంత్రి శ్రీ మాలి ప్రసంగిస్తున్న ఒక సభ, విద్యార్థుల అల్లరిమూలంగా, మధ్యలో చాలించవలసి వచ్చింది. "శ్రీ మాలి వెళ్లిపో," అని విద్యార్థులు నినాదాలు చేశారు.

ఇదివరు విద్యార్థులు వేదిక పైకి వచ్చి మంత్రికి విద్యార్థుల ఇబ్బందులు విన్నవించాలని ప్రయత్నించగా మళ్లీ విద్యార్థి వారిని వెనక్కి వంపాలని విన్నవించుకున్నారు. దీనితో గొడవ ప్రారంభమైంది. అంతకుముందు శ్రీ వి. యస్ రూపు మంత్రికి స్వాగతి మిస్తూ ప్రసంగిస్తున్నపుడు విద్యార్థులు అల్లరిచేశారు. మంత్రి పూర్తిగా ప్రసంగించకుండా వెళ్లిపోయారు.

విద్యార్థుల్ని పెడదారిన పట్టించే వారిపై ప్రభుత్వం తీవ్రచర్యలు తీసుకోగలదని కేంద్ర విద్యామంత్రి శ్రీ కె యల్. శ్రీ మాలి హెచ్చరించారు కాశీ హిందూ విశ్వవిద్యాలయ అధ్యాపకులు సమావేశంలో ఒక హెచ్చరిక చేశారు కాశీ హిందూ విశ్వవిద్యాలయ అధ్యాపకులలోనే కొన్ని ముఠాలు కలవన్న సంగతి అందరికూ తెలిసినదేనని, వారే విద్యార్థులలో క్రమశిక్షణ లోపానికి కారకులని చెప్పారు.

అర్ట్సు కళాశాలలో నేటి ఉదయం జరుగుతున్నదని జరిగిన అల్లరిని శ్రీ మాలి ప్రస్తావించుతూ కొందరు అధ్యాపకులకు ఇది సంతృప్తి కలిగించవచ్చునేగాని, వారి ఆటలు ఇక సాగనివ్వమని తేలుసుకోవలసిందిగా కోరారు ప్రపంచ విఖ్యాత విశ్వవిద్యాలయాలలో ఒక చెప్పు ఈ విశ్వవిద్యాలయంలో గత కొంత సంవత్సరాలుగా చిక్కు పరిస్థితుల నేర్పడటం విచారకరమన్నారు. ఈ విశ్వవిద్యాలయంలో ఏ ఉపాధ్యాయునికూడా నిలవ నియ్యడం లేదనీ, చివరికిది "ఉపాధ్యాయుల శుద్ధభూమి"గా మారిపోతోన్నదనీ అన్నారు. వ్యవహారాలు చక్కదిద్దడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. భవిష్యత్ తరాలవారిని సక్రమరీతివరూపొందించాల్సిన అధ్యాపకులు సమాజశ్రేయస్సుకై జరిగే కృషిలో ప్రముఖపాత్ర వహించాల్సి వున్నదనీ నిజాయితీ పరులే వృత్తి గౌరవం నిలబెట్టగలవారనీ సూచించారు.

కొద్ది వారాల విలేఖరులతో మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో మామూలు పరిస్థితులు నెలకొల్పేందుకు ప్రజలు, పత్రికలు సహకరించాల్సి వున్నదన్నారు. విశ్వవిద్యాలయ సిబ్బంది నడవడి పరీక్షించడానికి ఒక సంఘం నియమించామనీ, అసంతృప్తికరంగా ఎవరి నడవడి అయినా కనిపిస్తే వారిపై తీవ్రచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఒరిస్సా ప్రణాళిక పెట్టుబడి

59-60 సంవత్సరానికి రు. 1932 లక్షలు

న్యూఢిల్లీ, జనవరి 22: ఒరిస్సా రాష్ట్ర పంచవర్ష ప్రణాళికకు 1959-60 వ సంవత్సరానికి రు. 1 932 లక్షల పెట్టుబడి కేటాయించారు; వర్తమాన సంవత్సరానికి రు. 1681 లక్షలు కేటాయించారు 1959 60 వ సంవత్సరానికి యా. 1,932 లక్షలు కేటాయించడానికి ఒరిస్సా ప్రభుత్వ ప్రతినిధులూ, కేంద్ర మంత్రులూ, ప్రణాళికల నిర్వాహక సంఘ సభ్యుల మధ్య ఇటీవల జరిగిన సంప్రదింపులలో అంగీకారం కుదిరింది

1959-60 వ సంవత్సరంలో ఒరిస్సా పంచవర్ష ప్రణాళికకు కేటాయించిన పెట్టుబడిలో రు. 820 లక్షల నీటి పారుదల పథకాలూ, విద్యుచ్ఛక్తి కుదుకు కేటాయించారు. హీరాకుడ్ మొదటి రెండు దశలకూ, ఖేలా ఇరిగేషన్ ప్రాజెక్టుకూ, సాలంది ప్రాజెక్టుకూ, హాల్కా ప్రాజెక్టుకూ, మచ్ఖండ్ జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టుకూ తుడుమా విద్యుచ్ఛక్తి పంపిణీ పథకానికీ, హీరాకుడ్ విద్యుచ్ఛక్తి పంపిణీ పథకానికీ, పట్టణాలకూ, గ్రామాలకూ విద్యుచ్ఛక్తి సరఫరా చేసే పథకాలకూ డబ్బు కేటాయించారు.

శ్రీ చందావార్కర్ మృతి

బొంబాయి జనవరి 22: ప్రముఖ విద్యావేత్త, బొంబాయి విశ్వవిద్యాలయం మాజీ ఉపాధ్యక్షులు శ్రీ విఠల్ చందావార్కర్, కలకత్తానుంచి వస్తూ రైలులో ఇవాళ ఉదయం చనిపోయారు కలకత్తా విశ్వవిద్యాలయంలో పట్టభద్రోపన్యాసమిచ్చి శ్రీ చందావార్కర్ తిరిగి వస్తున్నారు.

ప్రజలు ఉత్సాహంగా పనిచేయాలి

కేరళ గవర్నరు విజ్ఞప్తి

కాలికట్, జనవరి 22: స్వయం కృషిలో ఎవరిమీదా ఆధారపడకుండా పని చేసుకొంటున్నందుకు మలబారులోని "మాపా" కలం వారిని కేరళ గవర్నరు డాక్టరు బూర్గుల రామకృష్ణరావు నేడు ప్రశంసించారు. ఇంకా ఇట్లా అన్నారు: "ఆర్థికాభ్యున్నతికి గరిష్ఠం సుభిక్షంగా తయారయ్యేంగుకూ అనువుగా బ్రహ్మాండమైన ప్రణాళికలు అమలు జరుగుతున్న ఈ రోజులలో దేశంలోని ప్రజలందరూ కష్టపడి పని చేయడం అవసరం సమృద్ధికుత్సాహంతో ప్రజలందరూ అనిశి కృషి చేసినట్లయితే మన లక్ష్యాలను సాధించ కలుగుతాము.

ఇక్కడికి 25 మైళ్ళ దూరంలో తిరురాంగాడీలో ముస్లిమ్‌ల అనాథ శరణాలయానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ గవర్నరు పైవిధంగా అన్నారు. ఆ అనాథ శరణాలయం 1948 లో యేర్పాటైనది 80 మంది బాలురులతో సహా మొత్తం 400 మంది పిలలు ఆ అనాథ శరణాలయంలో ఉన్నారు. నెలకు రు 8 వేల దాకా ఖర్చు ఉంటుంది విరాళాల ద్వారానే డబ్బంతా సమకూర్చుకొంటున్నారు.

ఆక్కడి "మాప్లా"లలో ఎక్కువ మంది వ్యవసాయదారులు ఇంకా ఎక్కువగా పనిచేసి ఇంకా ఎక్కువ సంటలను పండించ వలసినదిగా వారికి గవర్నరు రామకృష్ణరావువిజ్ఞప్తిచేశారు. అభివృద్ధి చెందవలసిన ప్రాంతాలలో ఆరక పిరి కాసుపజేయడానికు ప్రభుత్వం చేస్తున్న యేర్పాటును వివరించారు.

జాతీయ భాషగా హిందియే తగును

వాదోపవాదాలకు తావు లేదని పటాస్కరి భావం

భోపాల్, జనవరి 22. హిందీకి జాతీయభాష హోదా ఇస్తామని రాజ్యాంగంలో హామీ ఇచ్చినతర్వాత కూడా యీ సమస్యగురించి ఉత్తర దక్షిణభారతీయుల మధ్య వాదోపవాదాలు జరుగుతున్నందుకు మధ్య ప్రదేశ్ గవర్నరు శ్రీ హెచ్. వి. పటాస్కర్ విచారం ప్రకటించారు. హమీదియా హోస్టుగ్రాడ్యుయేట్ కళాశాల హిందీ సాహిత్యపరిషత్తుకు ప్రారంభోత్సవం చేస్తూ జాతీయభాష హోదాను ఇవ్వగల భాష హిందీమాత్రమే నవటంలో సందేహమేమీ లేదని శ్రీ పటాస్కర్ చెప్పారు. ఇంకా ఇట్లా అన్నారు

"కొందరు అంటున్నట్టు ప్రాంతీయ భాష కాదు హిందీ దేశంలోని ప్రజలలో అధికసంఖ్యాకులు మాట్లాడుతున్న భాష హిందీ; అధికసంఖ్యాకులు అర్థం చేసుకోగల భాష హిందీ. బ్రిటిష్ పాలనలో ప్రభుత్వ నిర్వహణలో సామాన్య ప్రజలకు సంబంధమూ లేదు-వారి అభిప్రాయాలకు విలువగానీ లేదు అందువల్ల భాషవంటి ప్రశ్నకు రాలేదు—అంతే ప్రాముఖ్యతా లేదు కానీ, స్వరాజ్యం వచ్చిన తరువాతి రోజుల్లో దేశజనాభాలో నూటికి అయిదుగురికిమాత్రమే అర్థమయ్యే విదేశభాషలో పరిపాలనను నిర్వహించడం అసంబద్ధంగా ఉంటుంది"

ధనికవర్గాన్ని నిందించతగదు

శ్రీ మహావీర్ త్యాగి విజ్ఞప్తి

త్రివేండ్రం, జనవరి 22: వారసత్వంగా సంక్రమించిన ఆస్తికలిగిన కారణంచేత కాని, పెటుబడి పెట్టి మనుషులను నియమించి ధనం ఆర్జించినకారణం చేత నేనూ ఒక వర్గాన్ని నిందించడం తగదని ప్రత్యేక సంస్థానాల అమలు పరిశీలక సంఘం అధ్యక్షులు శ్రీ మహావీర్ త్యాగి నేడు ఇక్కడ చెప్పారు.

"ఏక కుటుంబంలో డబ్బు సంపాదించే బాగుగా వారిపట్ల భక్తి శ్రద్ధలు చూపి మన్నించవలసి ఉన్న"దనిఆయన అన్నారు.

త్రివేండ్రమ్ వాణిజ్య మండలి చేసిన విందులో శ్రీ త్యాగి ఇంకా ఇలా చెప్పారు:

"ఈలాంటి మన్నన కు భక్తి శ్రద్ధలకు పాత్రులు కావడానికి వ్యాపారస్తులు పరిశ్రమలు తమ్రిందు పనిచేసే వారిని తమ సోదరులుగా పరిగణిస్తూ, ధర్మకర్తలవలె వ్యవహరించడం అవసరం. తమకు ఉన్న సంపదను పంచడానికి పంచిపెట్టడానికి అదు చెప్పరాదు."

"పన్నులు చెల్లించేవారిలో కొందరు తప్పులెక్కలు తయారు చేస్తున్నారు. ఇది ధర్మకర్తలు చేయవలసిన పనికాదు. నేరస్థులు చేసే పని చట్టంక్రింద అలాంటివారిని నేరస్థులుగానే పరిగణించక తప్పదు."

సహకార సంఘాల ద్వారానే సేద్యం

బొంబాయి ప్రభుత్వ నిర్ణయం

బొంబాయి, జనవరి 23: ఇకముందే భూములో రాష్ట్రమంతటా సహకార సేద్యాన్ని ప్రవేశపెట్టి, వ్యవసాయం యూతిస్తూ సహకారసంఘాలద్వారానే జరిపించాలని బొంబాయి ప్రభుత్వం నిశ్చయించింది.

ముఖ్యమంత్రి శ్రీ చవన్ ఇవాళ ఈ సంగతి వెల్లడిచేశారు.

మంత్రివర్గ సమావేశానంతరం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, భూ సంస్కరణల విషయంలో జాగ్రూర్ కాంగ్రెసు మహాసభ ఖచ్చితమైన మార్గాన్ని నిర్దేశించిందని, ఆమహాసభ తీర్మానాలను శ్రద్ధతో అమలు జరపుతామని ఆయన చెప్పారు.

అయితే ముందుగా రాష్ట్రంలో సహకార ఉద్యమాన్ని బలీయం చేయవలసి వుంటుందన్నారు. కమతాలకు పరిమితి, విస్తీర్ణాన్నిబట్టి నిర్ణయిస్తారా లేక ఆదాయాన్నిబట్టి నిర్ణయిస్తారా అని అడిగా పాలుపద్ధతులు, భూసారం, పండించే పంటలు ఇవన్నీ గమనించి "పరిమితుల"ను గురించి ఆలోచించాల్సి ఉంటుందని జవాబు చెప్పారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ డిగ్రీలు

హైదరాబాదు, జనవరి 23. భౌతిక శాస్త్రంలో శ్రీయుతులు ఎం. రామకృష్ణరావు, ఎం. సూర్యనారాయణ, బన్సీగిర్ కె గోస్వామి, ఉర్దూలో కుమారి సైదాజాఫర్ పీహెచ్. డి డిగ్రీలకు అర్హతిపొందినట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రకటించారు.

కాళిదాసుకు స్మారక చిహ్నం

విరాళాలకోసం శ్రీ నెహ్రూ విజ్ఞప్తి

ఉజ్జయిని, జనవరి 22: మహాకవి కాళిదాసుకు సముచిత స్మారకచిహ్నం నిర్మించేందుకు విరివిగా విరాళాలు ఇవ్వవలసినదిగా విజ్ఞప్తిచేస్తూ వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకూ ప్రధాని శ్రీ నెహ్రూ ఒక జాబు పంపించారని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కైలాస్ నాథ్ కటూ నేడు ఇక్కడ చెప్పారు

శ్రీ కటూ నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు. శ్రీ నెహ్రూ విజ్ఞప్తి పట్టించుకుని తీ కృషిలో సహకరించడానికి సుదరాసు, బెంగాలు రాష్ట్రాలు ఇప్పటికే అంగీకరించినట్లని చెప్పారు.

ఇక్కడ నిర్మించాలని సంకల్పించిన కాళిదాసు స్మారక మందిరం వ్యవహారాలను గురించి ఇక్కడి ప్రముఖులతో శ్రీ కటూ మాట్లాడారు. తమ మందిరానికి కిందట సమయం 25 వ శ్రీ కటూ శంకుస్థాపన చేశారు.

2-వ వారం
సెలెక్ట్ - (మద్రాసు)
రోజూ 3 ఆటలు.
ఎం ఎం వారి "వదినె" (తెలుగు)
నాగేశ్వరరావు, సావిత్రి రేంగి, కన్నాంబ

-ఓడియన్- (మద్రాసు)
ప్రతి దినము మా॥ 5, రా॥ 9-15లకన్నూ
గురియు కేవు 25వ తేదీ ఆదివారం,
ఉ॥ 10 గంటలకన్నూ, 26 సోమవారం
ఉ॥ 10 గంటలకన్నూ
8వ విజయవంతమైన వారం
వలనచిత్ర చరిత్రలో ఉత్తమచిత్రం. ప్రపంచ రికార్డు అన్నింటిని దాటిపోయింది
సిసిరో ఎ డీమిల్లే చే తయారు చేయబడిన
ది టెన్ కమాండ్‌మెంట్స్
విస్టావిజన్ మరియు టెక్నికలర్‌లో
ఒక పారమౌంటు చిత్రం.
ప్రవేశరుసుములు: రు. 3-15, 2-62, 1 81, 1-07 మొదటి మూడు తరగతులకు ముందుగానే సీట్లు రిజర్వు చేసికొనవలసినదిగా అన్ని వర్గదర్శనములకు హెచ్చరిక. సీట్లు లభించును.
ఈ అవకాశం వదలుకొనవద్దు .. కుటుంబముతో తప్పక చూడండి!!

కుటుంబానికి ఇష్టమైనవి
చేతికి ఇమిడికగానుండే ప్యాకెట్టులోగల 10 రుచికరమైన చక్రాలు తింటోవుంటే అమితానందము కలుగును ఇవి వెర్వేరు రుచులలోగలవు.
ఒక ప్యాకెట్ 10
Parle's
FRUIT DRAINS
పార్లేవారి ఫ్రూట్ డ్రాయిన్స్
పిప్పర్‌మెంట్
రేపర్ మీద Parle మార్కు చూసి కొనండి
పార్లే ప్రోడక్ట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ ప్రైవేట్ లి., బొంబాయి-24

బ్రహ్మాండమైన ట్రిబుల్ ప్రోగ్రాం! రష్యన్ చిత్రోత్సవం!!
THE FIRST SOVIET EARTH SATELLITES
LAIKA IN SPUTNIK
రష్యన్ సర్కస్ (పంచరంగులు)
మాస్కో ఒలింపిక్ పోటీలు (పంచరంగులు)
'రష్యన్ స్పుట్నిక్ & లైకా'
స్పుట్నిక్ నిర్మాణం, అంతరిక్షంలోనికి పదలుట, ప్రపంచం చుట్టూ పర్యటన, స్పుట్నిక్‌లో లైకా (కుక్క) ప్రపంచం చుట్టూ తిరుగుట మొదలగునవి
నేటినుండి మ్యాటినీతో ప్రారంభం
విజయవాడ ... శ్రీ లీలామహల్ | గుంటూరు ... శ్రీ సరస్వతీ పిక్చర్ పాలెస్
నవయుగ

సౌందర్యమును వివరించినందుకు కృతజ్ఞతలు
మీ కేశ సౌందర్యమునకు ప్రతిరోజు వాడవలసిన తం మూసి
స్వస్తిక్ పరిశుద్ధ కాస్టర్ ఆయిల్ కు
స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి